సూర్య
17వ వసంతంలోకి...
www.suryaa.com



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
visit us @ http://epaper.suryaa.com
మంగళవారం | 5 డిసెంబర్ 2023 | హైదరాబాద్
సంపుటి 17 | సంచిక 44
| పేజీలు 10+8 | వెల: రూ. 6.50
Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi



విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...

APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్
నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్
కరెంట్ అఫైర్స్
నమూనా ప్రశ్నాపత్రాలు
విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్ఎడిషన్ www.suryaepaper.com చూడండి.


అనుగ్రహం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం దక్షిణాయనం - శరత్ ఋతువు, కార్తీక మాసం బహుళ అష్టమి రా.10.40, పుబ్బ రా.2.36 వర్జ్యం. ఉ.8.50 నుంచి 10.36 వరకు
రాహుకాలం మ.3.00 నుంచి 4.30 వరకు, దుర్ముహూర్తం ఉ.8.39 నుంచి 9.23 వరకు తిరిగి రా.10.38 నుంచి 11.30 వరకు

# నెగటివ్ ఆలోచనలు మానాలి

- పార్లమెంట్‌లో నిర్మాణాత్మక చర్చ జరగాలి
- ప్రతిపక్షాలకు ప్రధాని మోడీ హితవు
- మూడు రాష్ట్రాల్లో బీజేపీ గెలుపుపై తొలిసారి స్పందించిన ప్రధాని మోడీ
- బీజేపీ విజయం హర్షణీయం



6 లో





దేశ వ్యాప్తంగా నాలుగు రాష్ట్రాల్లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపై ప్రధాని నరేంద్ర మోడీ సోమవారం మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. మొత్తం నాలుగింట మూడు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ (బీజేపీ) గెలవడంపై ప్రధాని మోడీ హర్షం వ్యక్తం చేశారు. ప్రజలు బీజేపీ సుపరిపాలనకు వోటు వేశారని మోడీ అన్నారు. మూడు రాష్ట్రాల్లో విజయం సాధించడం బీజేపీ క్యాడర్‌లో కొత్త ఉత్సాహం కలిగించిందని ఆయన తెలిపారు. పార్లమెంట్ శీతాకాల సమావేశాలు ప్రారంభానికి ముందు మీడియాతో మాట్లాడిన సందర్భంలో ప్రధాని మోడీ ప్రతిపక్షానికి హితోక్తులు పలికారు. 'కొత్త పార్లమెంట్‌లో నిర్మాణాత్మక, అర్థవంతమైన చర్చ జరగాలి.

## ఎన్నికల ఫలితాలతో స్టాక్ మార్కెట్ జోరు



- 20,500 పైకి చేరిన నిఫ్టీ
- సెన్సెక్స్ 30 సూచీలోని షేర్లు అన్ని లాభాల్లో ట్రేడ్
- మూడు రాష్ట్రాల్లో బీజేపీ గెలువడంతో మార్కెట్లలో జోష్

5 లో

## మిజోరంలో బీజేపీ,కాంగ్రెస్ ఓటమి




- మిజోరాంలో మాజీ ఐపీఎస్ అధికారి పార్టీ జడ్‌పీఎం క్లీన్ స్వీప్
- సీఎం సహా మంత్రులు ఓటమి
- మిజోరాం ఎన్నికల్లో అధికార ఎంఎన్ఎఫ్‌కు పరాభవం

6 లో

# హస్తిన పిలుపు

## సిఎంగా రేవంత్‌రెడ్డికే హైకమాండ్ మొగ్గు

- సీఎం పదవిపై కొలిక్కి రాని కసరత్తు
- కాంగ్రెస్ నేతల ఢిల్లీ ప్రయాణం
- భట్టికి డిప్యూటీ సీఎంతో పాటు టిపీసీసీ అధ్యక్ష పదవి?
- సీనియర్ల వత్తిడితో మారిన సీన్
- ఖర్గే వద్ద తెలంగాణ పంచాయితీ
- నేడు ఢిల్లీలో కీలక భేటీలు
- సిఎల్‌పిలో ఏక వాక్య తీర్మానం

7 లో




తొలుత అంచనా వేసినట్టుగా తెలంగాణ కాంగ్రెస్ ముఖ్యమంత్రి పదవిపై సస్పెన్స్ కొనసాగుతున్నది. ముఖ్యమంత్రి ఎంపికలో హైడ్రామా కొనసాగుతోంది. టిపిసిసి అధ్యక్షుడిగా ఉన్న రేవంత్ రెడ్డి పేరు ఖరారైందనే ప్రచారం ముమ్మరంగా జరుగుతున్న వేళ అనూహ్య పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. డీకే శివకుమార్ తో సహా ముఖ్యనేతలను ఢిల్లీకి రావాలని పార్టీ నాయకత్వం సూచించింది. పార్టీ అధ్యక్షులు ఖర్గే సమక్షంలో కీలక భేటీ జరగనుంది. అందరితో సంప్రదింపుల తరువాతనే సీఎం అభ్యర్థిని ప్రకటించే అవకాశం ఉంది. దీంతో, తెలంగాణ సీఎంగా చివరికి ఎవరికి అవకాశం దక్కుతుందనేది ఉత్కంఠ పెంచుతోంది. ఇప్పటికే తెలంగాణ ముఖ్యమంత్రి ఎంపిక విషయంలో సీన్ మారుతోంది. రేవంత్ పేరు ఖరారైనట్లు తొలుత రాష్ట్రంలోని పార్టీ నేతలకు సమాచారం అందింది.

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

# తెలంగాణపై రాజీ పడొద్దు



## అసెంబ్లీ వేదికగా ఎడతెగని పోరు

- ప్రజా తీర్పును గౌరవిద్దాం అంటూ వ్యాఖ్య
- గెలిచిన ఎమ్మెల్యేలకు శుభాకాంక్షలు తెలిపిన కేసీఆర్
- తెలంగాణ భవన్‌లో కేటీఆర్‌తో ఎమ్మెల్యేల భేటీ
- అక్కడి నుంచి నేరుగా ఎర్రవల్లి ఫామ్ హౌస్‌కు ఎమ్మెల్యేల రాక
- పార్టీ ఎమ్మెల్యేలకు కేసీఆర్ దిశా నిర్దేశం



7 లో

అసెంబ్లీ ఎన్నికల్లో భారత రాష్ట్ర సమితి పార్టీ పోరాడి ఓడిందని మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు పేర్కొన్నారు. పోరాడి సాధించుకున్న ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ప్రయోజనాల విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని స్పష్టం చేసినట్టు తెలిసింది.తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఆ పార్టీ అధినేత చంద్రశేఖరరావును సోమవారం మర్యాదపూర్వకంగా ఎర్రవల్లి ఫామ్ హౌస్ లో కలిశారు. ఈ సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ సమస్యలను ప్రతిబింపజేయాలని దిశా నిర్దేశం చేశారని సమాచారం. ప్రజల తీర్పును గౌరవిస్తున్నామని అన్నారు.







7 లో

# ప్రతిపక్ష నేత ఎవరు?

## కేసీఆరా..? కేటీఆరా..? లేక హరీశ్‌రావా...?

- విపక్ష నేతగా హరీష్ రావు లేదా కడియం శ్రీహరి
- కసరత్తు చేస్తున్న కేసీఆర్
- అపోజిషన్ లీడర్‌గా ఉండేందుకు కేటీఆర్ విముఖత?
- విపక్ష నేతగా కేసీఆర్ ఉండాలంటున్న ఎమ్మెల్యేలు

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేయనుంది. అయితే ప్రధాన ప్రతి పక్షం ఎవరో కూడా తేలిపోయింది. అయితే విపక్ష నేతగా ఎవరు ఉంటారనేదే ప్రశ్నగా మారింది. బీఆర్ఎస్ అదినేత కేసీఆర్ అసెంబ్లీ వచ్చి ప్రతిపక్ష నేత గా వ్యవహరించే పరిస్థితి కనిపించడం లేదు. కేసీఆర్ కాకుండా మిగిలింది హరీశ్ రావు, కేటీఆర్. కేటీఆర్ ముఖ్యమంత్రిగా గతంలో ప్రొజెక్ట్ కావడం వల్ల, ఇప్పుడు ఆయన ప్రధాన ప్రతిపక్షనేతగా వ్యవహరించే అవకాశం ఉంది. అయితే కేసీఆర్ మాత్రం అసెంబ్లీలో ప్రతిపక్ష నేతగా అదికార పక్ష సవాళ్లను దీటుగా ఎదుర్కొనేందుకు హరీష్ రావును ఎంపిక చేయాలనే ఆలోచనలో ఉన్నట్టు తెలిసింది.

## అంతా ఇంతే!




ఉత్తరాదిన సరే దక్షిణాదిన పార్టీ పరిస్థితే సార్

# తెలంగాణ అసెంబ్లీ రద్దు

- ఉత్తర్వులు జారీచేసిన గవర్నర్
- కొత్త అసెంబ్లీ ఏర్పాటుకు మార్గం సుగమం
- మరో రెండు రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు
- గెజిట్ నోటిఫికేషన్ జారీ

ఎన్నికలు ముగిసిన నేపథ్యంలో రాజకీయ, పరిపాలన పరంగా సరికొత్త పరిణామాలు చోటు ఈ క్రమంలోనే కొత్త ప్రభుత్వానికి మార్గం సుగమం చేసేందుకు తెలంగాణ అసెంబ్లీ రద్దు అయింది. ఈ మేరకు మంత్రివర్గ సిఫార్సు మేరకు ప్రస్తుత అసెంబ్లీని గవర్నర్ తమిళిసై రద్దు చేశారు. దీనికి సంబంధించి సోమవారం సాయంత్రం సర్క్యూలర్ జారీ చేశారు. కొత్త అసెంబ్లీ (ప్రత్యేక తెలంగాణలో మూడో శాసనసభ) ఏర్పాటుకు ఎలక్షన్ కమిషన్ గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసింది.

3 లో





# కేసీఆర్‌కు చంద్రబాబు రిటర్న్ గిఫ్ట్ ఇచ్చాడని తృప్తి పొందుతున్నారు

● కాంగ్రెస్‌కు టీడీపీ శ్రేణులు సపోర్ట్ చేశాయని వార్తలు ● తెలంగాణలో పోటీ చేయని చంద్రబాబు ఎన్నికలను ప్రభావితం చేశారా అని ఎద్దేవా ● అక్కడి ప్రజలకు చంద్రబాబు ఒక మరచిపోయిన జ్ఞాపకం అని వ్యాఖ్య

అమరావతి, సూర్య ప్రధాన ప్రతినిధి : తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ క్లియర్ మెజార్టీ సాధించింది. ఈ సాయంత్రం కాంగ్రెస్ సీఎం, ఇద్దరు డిప్యూటీ సీఎంలు రాజ్ భవన్ లో ప్రమాణస్వీకారం చేస్తున్నారు. మరోవైపు ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి టీడీపీ శ్రేణులు మద్దతుగా నిలిచాయనే వార్తలు వినిపించాయి. గాంధీభవన్ వద్ద కూడా టీడీపీ జెండాలు ఎగిరాయి. ఈ నేపథ్యంలో, విజయసాయిరెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ కు చంద్రబాబు రిటర్న్ గిఫ్ట్ ఇచ్చారని ఎల్లో మీడియా 'స్వీయ సంతృప్తి' పొందుతోందని ఆయన ఎద్దేవా చేశారు. తెలంగాణలో పోటీ చేయకుండా ముఖం చాటేసిన చంద్రబాబు తెలంగాణ ఎన్నికలను ప్రభావితం చేశారా? అని ప్రశ్నించారు. తెలంగాణ ప్రజలకు ఈయన ఒక మర్చిపోయిన జ్ఞాపకం అని అన్నారు. కాంగ్రెస్ గెలుపుకు ఈయన కారణమవుతారా? అని ప్రశ్నించారు. నిజంగా తన పాత్ర ఉంటే అదెలాగో ఎల్లో మీడియా స్పష్టం చేయాలని సవాల్ విసిరారు.

# అధికారులు అప్రమత్తంగా ఉండాలి

● జిల్లాల కలెక్టర్లకు నిధులు విడుదల ● అత్యవసర ఖర్చులకు ప్రతి జిల్లాకు రూ.2 కోట్ల చొప్పున నిధులు ● ప్రతి జిల్లాకు ప్రత్యేక అధికారుల నియామకం ● ఎనిమిది మంది జిల్లా కలెక్టర్లతో ఏపీ సీఎం వైఎస్ జగన్ వీడియో కాన్ఫరెన్స్



గుంటూరు, సూర్య ప్రధాన ప్రతినిధి : మిచాంగ్ తుపాను దృష్ట్యా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎనిమిది మంది జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సోమవారం తుపాను ప్రభావం ఉండే పలు జిల్లాల కలెక్టర్లతో తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయం నుంచి సీఎం జగన్ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పలు శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం జగన్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ తుపాను సందర్భంగా ప్రభుత్వ యంత్రాంగం అంతా అప్రమత్తంగా ఉండాలన్నారు. హుద్‌హుద్ లాంటి పెద్ద పెద్ద తుపాన్లను చూసిన అనుభవం మనకు ఉందని, తుపాన్లను ఎదుర్కోవడంలో మన యంత్రాంగానికి మంచి అనుభవం ఉందని చెప్పారు. తుపాన్ పట్ల అప్రమత్తంగా ఉంటూ యంత్రాంగం సీరియస్‌గా ఉండాల్సిన అవసరం ఉందిని, బాపట్ల సమీపంలో తీరందాటే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు చెప్తున్నారన్నారు. గంటకు 110 కి.మీ. వేగంతో గాలులు వచ్చే అవకాశం ఉందని, ఇప్పటికే జిల్లాల కలెక్టర్లకు నిధులు విడుదల చేశామని వెల్లడించారు. అత్యవసర ఖర్చులకు ప్రతి జిల్లాకు రూ.2 కోట్ల చొప్పున నిధులు ఇవ్వాలని ఇప్పటికే ఆదేశాలు ఇచ్చామని చెప్పారు.

**ప్రతి జిల్లాకుప్రత్యేక అధికారుల నియామకం :** ప్రతి జిల్లాకు సీనియర్ అధికారులను ప్రత్యేక అధికారులుగా నియమిస్తున్నాం. వీరంతాకూడా జిల్లాల యంత్రాంగంతో కలిసి సహాయక చర్యలను పర్యవేక్షిస్తారు. ఎలాంటి ప్రాణనష్టం లేకుండా చూడాల్సిన బాధ్యత కలెక్టర్లపై ఉంది. పశువులకూ ఎలాంటి ప్రాణనష్టం రాకూడదు. ఆ మేరకు వెంటనే చర్యలు తీసుకోవాలి. కోతకు వచ్చిన ఖరీఫ్ పంటను కాపాడుకోవడం అన్నది చాలా ముఖ్యమైనది. నిన్న ఒక్కరోజే 97 వేల టన్నులు ధాన్యాన్ని సేకరించాం. 6.5 లక్షల టన్నుల ధాన్యాన్ని సురక్షిత ప్రాంతాలకు తరలించాం. పంటకోయని ప్రాంతాల్లో వీలైనంత మేర కోయకుండా వాయిదా వేసుకుంటే మంచిదని అధికారులు చెప్తున్నారని, దీనిపై రైతులకు అవగాహన కల్పించాలన్నారు. కోసిన ధాన్యాన్ని వెంటనే సేకరించడంపై అధికారులు దృష్టిపెట్టాలని, యుద్ధ ప్రాతిపదికన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని సూచించారు. తేమ, రంగు లాంటి అంశాలను పట్టించుకోకుండా రైతులకు అండగా నిలవాలని, తుపాను దృష్ట్యా రైతులకు తోడుగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు.



**సురక్షిత ప్రాంతాలకు తరలించాలి :** తుపాను ప్రభావం ఉన్న ప్రాంతాల నుంచి వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలని, 308 శిబిరాల ఏర్పాటుకు గుర్తించామని, అప్పటివరకూ 181 తెరిచామని చెప్తున్నారని, అవసరమైన చోట వెంటనే శిబిరాలను తెరిచి ప్రజలను అక్కడకు తరలించాలని కోరారు. ఇప్పటికే ఎన్డీఆర్ఎఫ్ టీమ్స్ 5, ఎస్డీఆర్ఎఫ్ టీమ్స్ 5 కూడా ఉన్నాయని, గ్రామ సచివాలయాలు, వాలంటీర్ల వ్యవస్థ, విలేజ్ క్లినిక్స్, ఆర్బీకేలు కూడా మనకు ఉన్నాయని, ఇది మనకు ఉన్న పటిష్టమైన బలమన్నారు. ఇతర రాష్ట్రాలకు ఇలాంటి వ్యవస్థ లేదని, ఈ యంత్రాంగాన్ని బాగా వినియోగించుకోవాలని, ఈ వ్యవస్థను అత్యంత సమర్థవంతంగా వినియోగించుకోవాలని సూచించారు. ప్రజల ప్రాణాలను రక్షించడంలో, తపాను వల్ల, భారీవర్షాల వల్ల దెబ్బతినే అవకాశాలున్న ప్రాంతాల్లో వీరి సేవలను వినియోగించుకోవాలని, సహాయక శిబిరాల్లో వచ్చే ప్రజలకు మంచి సౌకర్యాలను ఏర్పాటు చేయాలన్నారు. మనం ఉంటే ఎలాంటి సదుపాయాలు కోరుకుంటామో, అలాంటి సదుపాయాలు ఉండాలని, మందులు, తాగునీరు, మంచి ఆహారం అందించాలని, కాస్త డబ్బు ఖర్చైనా పర్వాలేదు, సదుపాయాలు విషయంలో ఎలాంటి లోటూ రాకూడదన్నారు.

**పరిహారాన్ని సకాలంలో అందించాలి :** క్యాంపునుంచి ఇంటికి వెళ్లేటప్పుడు చిరునవ్వుతో వారు ఇంటికి వెళ్లాలి. ప్రతి ఒక్కరికీ రూ.1000 లేదా కుటుంబానికి గతంలో మాదిరిగా కాకుండా రూ.500 పెంచి రూ. 2500 ఇవ్వాలి. క్యాంపులకు రాకుండా, ఇళ్లలోకి నీళ్లు చేరిన వారికి 25 కేజీల బియ్యం, కందిపప్పు, పామాయిల్, ఉల్లిపాయలు, బంగాళా దుంపలు కిలోచొప్పున అందించాలి. ఈ రేషన్‌ను వారికి సకాలంలో సక్రమంగా అందించాలి. గాలులు వల్ల, వర్షాల వల్ల గుడిసెల్లాంటివి దెబ్బతింటే వారికి రూ.10వేలు అందించాలని, బాధితుల పట్ల దయతో, సానుభూతితో పరిహారాన్ని సకాలంలో అందించాలని, తుపాను తగ్గుముఖం పట్టిన 24 గంటల్లో వీటిని అందించాలని కోరారు. గ్రామ సచివాలయాలు, వాలంటీర్ల వ్యవస్థను వినియోగించుకుని బాధితులను గుర్తించి వెంటనే వారికి ఇవ్వాల్సినవి ఇవ్వాలన్నారు.

**వ్యాధులు ప్రబలకుండా ఆరోగ్య శిబిరాలు :** ఎమర్జెన్సీ సర్వీసుల నిర్వహణపై దృష్టిపెట్టాలన్నారు. జనరేటర్లను అందుబాటులో ఉంచుకోవాలని, గర్భిణీలను ఆస్పత్రులకు తరలించాలని, తుపాను వల్ల వచ్చే వర్షాలు తగ్గుముఖం పట్టిన తర్వాత వ్యాధులు ప్రబలకుండా ఆరోగ్య శిబిరాలు నిర్వహించాలని సూచించారు. పారిశుద్ధ్య కార్యక్రమాలు యుద్ధ ప్రాతిపదికిన నిర్వహించాలని, విద్యుత్, రవాణా సౌకర్యాలకు అంతరాయం ఏర్పడితే వెంటనే యుద్ధ ప్రాతిపదికన వాటిని సరిచేయాలన్నారు. సాధారణ పరిస్థితులను తీసుకురావడంపై ప్రత్యేకాధికారులు దృష్టిపెట్టాలని, తుపాను, వర్షాలు తగ్గాక పంటలకు జరిగిన నష్టంపై వెంటనే ఎన్యుమరేషన్ పూర్తిచేయాలన్నారు. నేను కూడా ప్రజల దగ్గరకు వెళ్లి కలెక్టర్లు బాగా చేశారా? లేదా? అడుగుతాను. బాగానే చేశారని ప్రజలు సంతోషంగా నాకు చెప్పాలి. తుపాను బాధిత ప్రాంతాల్లో తిరుగుతాను, ప్రభుత్వం యంత్రాంగం పనితీరుపై అడిగి తెలుసుకుంటాను. సహాయం అందలేదని, బాగా చూసుకోలేదన్న మాట బాధితులనుంచి వినిపించకూడదు. సంతృప్తకర స్థాయిలో బాధితులందరికీ సహాయం అందాలన్నారు. ఈ సాయంత్రం నుంచి ప్రత్యేకాధికారులు జిల్లాల్లో పర్యవేక్షణ ప్రారంభిస్తారని, డబ్బులు ఇంకా అవసరమైతే వెంటనే పంపించడానికి అన్నిరకాలుగా ఏర్పాట్లు చేసినట్లు వివరించారు.

# తీవ్ర తుపానుగా మిచాంగ్

● తిరుపతి, నెల్లూరు జిల్లాల్లో అతి భారీ వర్షపాతం ● భారీ వర్షాలు, గాలులతో తుపాను విరుచుకుపడే అవకాశం ● శ్రీవారి మెట్టు మార్గంలో భక్తుల రాకపోకలు నిలిపివేత ● తెలంగాణలో భారీ నుంచి అతి భారీ వర్షాలు



అమరావతి, సూర్య ప్రత్యేక ప్రతినిధి : పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో మిచాంగ్ తుపాను తీవ్ర తుపానుగా బలపడింది. ప్రస్తుతం కోస్తాంధ్ర తీరానికి ఆనుకొని ఇది కదులుతోంది. మంగళవారం ఉదయం మచిలీపట్నం-బాపట్ల మధ్య నిజాంపట్నానికి సమీపంలో మిచాంగ్ తీరం దాటనుంది. తీరాన్ని దాటే సమయంలో 110 కి.మీ. వేగంతో భారీ ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని వాతావరణ శాఖ (ఐఎండీ) పేర్కొంది. తీరం దాటేంత వరకూ కోస్తాంధ్ర తీరప్రాంతానికి సమాంతరంగా సముద్రంలో మిచాంగ్ కదలనుంది. ప్రస్తుతం గంటకు 10 కి.మీ. వేగంతో తుపాను కదులుతోంది.

**తీరాన్ని దాటిన తర్వాత :** ప్రస్తుతం చెన్నైకి 90 కి.మీ, నెల్లూరుకు 120 కి.మీ, మచిలీపట్నం, బాపట్ల తీరాలకు 300 కి.మీ. దూరంలో మిచాంగ్ కేంద్రీకృతమైంది. నిజాంపట్నం వద్ద తీరాన్ని దాటిన తర్వాత తీవ్రతుపాను నుంచి తుపానుగా బలహీనపడే అవకాశం ఉంది. తీరాన్ని దాటిన అనంతరం తెనాలి, విజయవాడ మీదుగా కదలనుంది. మంగళవారం అర్ధరాత్రికి మరింత బలహీనపడి వాయుగుండంగా మారే సూచనలు ఉన్నాయి. తీవ్ర తుపాను కోస్తాంధ్ర తీరానికి అత్యంత చేరువగా రావటంతో రాయలసీమ, కోస్తాంధ్ర జిల్లాల్లో తీవ్ర ప్రభావం ఉండే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. భారీ వర్షాలు, గాలులతో తుపాను విరుచుకుపడే అవకాశం ఉందని తెలిపింది.

**భారీ నుంచి అతి భారీ వర్షాలు :** ఇప్పటికే తిరుపతి, నెల్లూరు తీరప్రాంతాల్లో తీవ్రస్థాయిలో అలజడి నెలకొని భారీ నుంచి అతి భారీ వర్షాలు పడుతున్నాయి. నెల్లూరు, ప్రకాశం, గుంటూరు, కృష్ణా జిల్లాల్లోని సూళ్లూరుపేట, ఒంగోలు, కొవ్వూరు, చీరాల, మచిలీపట్నం, అవనిగడ్డ, రేపల్లె మండలాల్లోని లోతట్టు ప్రాంతాలకు సముద్రపు నీరు చొచ్చుకువచ్చే అవకాశం ఉంది. తీవ్ర తుపాను ప్రభావంతో తిరుపతి, నెల్లూరు, ప్రకాశం, గుంటూరు, బాపట్ల, కృష్ణా, ఎన్టీఆర్, ఏలూరు, పశ్చిమ గోదావరి జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కొనసాగే అవకాశం ఉందని ఐఎండీ హెచ్చరించింది. ఉత్తర కోస్తాంధ్రలో మోస్తరు నుంచి విస్తారంగా వర్షాలు పడనున్నట్లు పేర్కొంది.

**తిరుపతి, నెల్లూరు జిల్లాల్లో అతి భారీ వర్షపాతం :** తీవ్ర తుపాను మిగ్‌జాం ప్రబావంతో గడచిన 24 గంటల్లో తిరుపతి, నెల్లూరు జిల్లాల్లో అతి భారీ వర్షపాతం నమోదైంది. తిరుపతి పూలతోట వద్ద 30 సెం.మీ, తిరుపతి జిల్లా అల్లంపాడు వద్ద 26 సెం.మీ, నెల్లూరులో 25.4 సెం.మీ వర్షపాతం, నాయుడు పేటలో 24 సెం.మీ, నెల్లూరు గాంధీనగర్‌లో 22 సెం.మీ, కట్టువపల్లెలో 21 సెం.మీ, వెంకటాచలంలో 19.7 సెం.మీ, చిట్టేడులో 19 సెం.మీ. వర్షపాతం నమోదైంది.



**శ్రీవారి మెట్టు మార్గంలో భక్తుల రాకపోకలు నిలిపివేత :** మిగ్‌జాం తుపాను కారణంగా తిరుమలలోని పర్యాటక ప్రదేశాల సందర్శనను టీటీడీ అధికారులు తాత్కాలికంగా రద్దు చేశారు. దీంతో పాటు శ్రీవారి మెట్టు మార్గం లోనూ భక్తుల రాకపోకలను నిలిపివేశారు. తుపాను ప్రభావంతో ఇప్పటికే తిరుపతి, తిరుమల పరిసర ప్రాంతాల్లో భారీ వర్షం కురుస్తోంది. దీంతో పాపవినాశన రోడ్డులోని జాపాలి ఆలయం, ఆకాశగంగ తదితర ప్రదేశాల సందర్శనకు వెళ్లే భక్తులను నిలిపివేశారు. ఈ మార్గంలో రాకపోకలను పూర్తిగా మూసివేశారు. భారీగా చెట్లు పడటం, ఎడతెరిపిలేని వర్షం కారణంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు టీటీడీ అధికారులు తెలిపారు.

**తెలంగాణలో భారీ నుంచి అతిభారీ వర్షాలు :** నైరుతి బంగాళాఖాతం మీదుగా ఏర్పడిన మిచాంగ్ తుపాను ప్రభావంతో తెలంగాణ రాష్ట్రంలలో వచ్చే రెండు రోజులు భారీ నుంచి అతిభారీ వర్షాలు, అక్కడక్కడా తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ వెల్లడించింది. బంగాళాఖాతం వద్ద కేంద్రీకృతమైన తుపాను గంటకు 8 కి.మీ వేగంతో వాయువ్య దిశగా కదిలి క్రమంగా బలపడి తీవ్ర తుపానుగా మారిందని తెలిపింది. మంగళవారం ఉదయం బాపట్ల దగ్గర తీరం దాటే అవకాశం ఉందని అధికారులు పేర్కొన్నారు. తుపాను ప్రభావంతో తెలంగాణలోని భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, సూర్యాపేట, నల్గొండ, నాగర్ కర్నూల్ జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షాలు పడేందుకు అవకాశం ఉందని తెలిపింది. మంగళవారం ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురుస్తాయని పేర్కొంది. జయశంకర్ భూపాలపల్లి, కరీంనగర్, పెద్దపల్లి, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, నల్గొండ జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు పడనున్నట్లు తెలిపింది. గంటకు 30-40 కి.మీ వేగంతో ఈదురు గాలులు వీస్తాయని వెల్లడించింది. మరికొన్ని జిల్లాల్లో అక్కడక్కడ తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ పేర్కొంది.

# ఆసరాగా నిలవండి

● ఏపీలో తుపాను ప్రభావం ● లోకేశ్ యువగళం పాదయాత్రకు మూడు రోజుల బ్రేక్ ● రాష్ట్రంపై 'మిగ్జామ్' తుపాను ప్రభావం ● రేపు తీవ్ర తుపానుగా బలపడి తీరం దాటే అవకాశం ● ప్రస్తుతం కాకినాడ జిల్లా పొన్నాడ శీలంవారిపాకల వద్ద పాదయాత్ర ● 7న మళ్లీ ఆగిన చోటునుంచే ప్రారంభం

విజయవాడ, సూర్య ప్రధాన ప్రతినిధి : ఏపీకి మిచాంగ్ తుఫాన్ ముప్పు పొంచి ఉందని విపత్తుల సంస్థ హెచ్చరించిన నేపథ్యంలో ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని, సహాయకచర్యల్లో టిడిపి నేతలు-కార్యకర్తలు పాల్గొనాలని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పిలుపునిచ్చారు. ఈ మేరకు సోమవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. మిచౌంగ్ తుఫాన్ తీవ్రత దృష్ట్యా యువగళం పాదయాత్రకి విరామం ప్రకటించానని తెలిపారు. విపత్తుల సంస్థ జారీ చేసే హెచ్చరికలు ప్రజలు ఎప్పటికప్పుడు గమనిస్తూ జాగ్రత్తగా, అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సురక్షిత ప్రదేశాలలో ఉండాలని, ఎట్టి పరిస్థితుల్లో బయటకు రావొద్దని కోరారు. అత్యవసర పరిస్థితులలో ఉపయోగపడేలా మొబైల్ ఫోన్లు చార్జింగ్ ఉంచుకోవాలని, శిథిల భవనాలలో అస్సలు ఉండొద్దని హెచ్చరించారు. టిడిపి కేడర్ స్వచ్ఛందంగా తుఫాన్ సహాయక చర్యలు చేపట్టాలని, ప్రజలకు అండగా నిలవాలని పిలువునిచ్చారు. నైరుతి బంగాళాఖాతం మీదుగా ఏర్పడిన 'మిగ్జామ్' తుపాను రేవు తీవ్ర తుపానుగా బలపడనుంది. ఈ రోజు మధ్యాహ్నంలోగా నెల్లూరు-మచిలీపట్నం మధ్య కృష్ణా జిల్లా దివిసీమ సమీపంలో తీరం దాటే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో ఏపీలో రెడ్ అలెర్ట్ ప్రకటించారు. తీరం దాటే సమయంలో పలు ప్రాంతాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణశాఖ హెచ్చరించింది. ఈ నేపథ్యంలో టీడీపీ యువనేత నారా లోకేశ్ కీలక నిర్ణయం తీసుకున్నారు.

యువగళం పాదయాత్రకు మూడు రోజులపాటు విరామం ప్రకటించాలని నిర్ణయించారు. ప్రస్తుతం



కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గంలోని ఉప్పాడ కొత్తపల్లి తీరంలో పొన్నాడ శీలంవారిపాకల వద్దకు పాదయాత్ర చేరుకుంది. ఎడతెరిపిలేకుండా కురుస్తున్న వర్షాలకు తోడు ఈదురుగాలులు బలంగా వీస్తున్నాయి. తుపాను ప్రభావం తగ్గిన తర్వాత ఈ నెల 7న మళ్లీ పాదయాత్ర ఆగిన చోటు నుంచే అంటే శీలంవారిపాకల నుంచే ప్రారంభం కానుంది.

## తుఫాను సహాయక చర్యలపై
# ప్రభుత్వం దృష్టి పెట్టాలి



అమరావతి, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్రంపై మిచాంగ్ తుఫాను ప్రభావం తీవ్రంగా ఉంటుందనే సమాచారం ఆందోళన కలిగిస్తోందని, ప్రభుత్వం వెంటనే సహాయక చర్యలు చేపట్టాలని తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు సూచించారు. తుఫాను కారణంగా రైతులు తీవ్రంగా నష్టపోయే అవకాశం ఉందని, ఈ నేపథ్యంలో పక్కా ప్రణాళిక ద్వారా అన్నదాతలకు నష్టం జరగకుండా చూడాలని చంద్రబాబు ప్రభుత్వాన్ని కోరారు. గతంలో అకాల వర్షాల కారణంగా ధాన్యం రైతులు తీవ్రంగా నష్టపోయినా ప్రభుత్వం తగు రీతిలో స్పందించ లేదని అన్నారు. ధాన్యం కొనుగోలులో రకరకాల ఆంక్షలతో ఇప్పటికే రైతులు ఇబ్బంది పడుతున్నారని, సమస్య వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. పంట చేతికి వచ్చే సమయంలో తుఫాను అన్నదాతలను తీవ్ర ఆందోళనకు గురిచేస్తోందని, ధాన్యం కొనుగోలులో ఆంక్షలు తొలగించాలని అన్నారు. తుఫాను బాధిత ప్రజల కోసం షెల్టర్లు, అవసరమైన ఆహారం అందించేందుకు తక్షణమే చర్యలు తీసుకోవాలని చంద్రబాబు కోరారు.

***సాయం చేయండి : పార్టీ కార్యకర్తలకు చంద్రబాబు పిలువు***

తెలుగు దేశం పార్టీ కార్యకర్తలు, నేతలు తుఫాను బాధితులకు అండగా నిలవాలని చంద్రబాబు నాయుడు పిలువు నిచ్చారు. పలు జిల్లాలపై తుఫాను ప్రభావం తీవ్రంగా ఉండే అవకాశం ఉందని, బాధిత వర్గాలకు అండగా ఉండాలని, చేతనైన సాయం చేయాలని చంద్రబాబు నాయుడు పార్టీ నేతలు, కార్యకర్తలను కోరారు.

# తీవ్ర తుపాను ముంచుకొస్తోంది



అమరావతి, సూర్య ప్రధాన ప్రతినిధి :ఏపీపై మిగ్జామ్ తుపాను తీవ్ర ప్రభావం చూపించబోతోందని వాతావరణ శాఖ హెచ్చరికలు కూడా జారీ చేసిందని, ప్రభుత్వ యంత్రాంగం సహాయక చర్యలపై ప్రత్యేక దృష్టి సారించాలని జనసేనాని పవన్ కల్యాణ్ కోరారు. తీవ్ర తుపాను ముంచుకొస్తోందని, అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఇది తీవ్ర తుపాను అని రెడ్ అలర్ట్ కూడా ఇచ్చారని, అందువల్ల తీర ప్రాంత వాసులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. తుపాను ప్రభావం ఉండే ప్రాంతాల్లోని ప్రజలకు అవసరమైన సహాయక చర్యల్లో జనసేన నాయకులు, కార్యకర్తలు పాలుపంచుకోవాలని... ఆహారం, ఔషధాలు వంటి అత్యవసర వస్తువులు అందించాలని పవన్ కల్యాణ్ పిలుపునిచ్చారు. క్షేత్రస్థాయిలో తుపాను నష్టాన్ని అంచనా వేయాలని కూడా పార్టీ నేతలకు సూచిస్తున్నట్టు తెలిపారు. ఇది పంటలు చేతికి వచ్చే సమయం అని, పంటలు నష్టపోయే అవకాశాలు ఉన్నాయని విచారం వ్యక్తం చేశారు. ప్రకృతి విపత్తులు మిగిల్చే నష్టాలతో రైతాంగం కుదేలైపోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. పంట నష్ట పరిహారం లెక్కించడంలో మానవతా దృక్పథంతో అధికారులు వ్యవహరించాలని పవన్ కల్యాణ్ విజ్ఞప్తి చేశారు.

# కాంగ్రెస్ గెలిస్తే టీడీపీ శ్రేణులు సెలబ్రేట్ చేసుకున్నాయి



అమరావతి, సూర్య ప్రధాన ప్రతినిధి :తెలుగుదేశం, జనసేన పార్టీలు అనైతిక పొత్తులు పెట్టుకున్నాయని ఏపీ మంత్రి అంబటి రాంబాబు విమర్శించారు. తెలంగాణ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ దూరంగా ఉన్నప్పటికీ... కాంగ్రెస్ కు పరోక్షంగా మద్దతును ప్రకటించిందని అన్నారు. జనసేన పార్టీ బీజేపీతో కలిసి పోటీ చేసిందని చెప్పారు. మరోవైపు ఏపీలో టీడీపీ, జనసేనలు పొత్తు పెట్టుకున్నాయని విమర్శించారు. ఈ అనైతిక పొత్తులు ఏమిటని ప్రశ్నించారు. తెలంగాణలో కాంగ్రెస్ విజయాన్ని టీడీపీ శ్రేణులు సెలెబ్రేట్ చేసుకున్నాయని దుయ్యబట్టారు. గాంధీభవన్ వద్ద టీడీపీ జెండాలతో కోలాహలం సృష్టించారని విమర్శించారు. ఏపీలో టీడీపీ కార్యాలయానికి జనసేన జెండాలు కట్టారని చెప్పారు. ఈ పార్టీల వాళ్లకు సిగ్గూ శరం లేవని అన్నారు.

## తిరుమల ఘాట్ రోడ్లలో
# ద్విచక్రవాహనదారులకు ఆంక్షలు

బంగాళాఖాతంలో కొనసాగుతున్న తీవ్ర తుపాను 'మిగ్జామ్' నెల్లూరు, తిరుపతి జిల్లాలపై అత్యధిక ప్రభావం చూపిస్తోంది. ఈ రెండు జిల్లాల్లో ఈ ఉదయం నుంచి ఎడతెరిపిలేని వర్షాలు కురుస్తున్నాయి. ప్రముఖ ఆధ్యాత్మిక క్షేత్రం తిరుమలలోనూ భారీ వర్షాలు కురిశాయి. ఈ నేపథ్యంలో టీటీడీ అప్రమత్తమైంది. తిరుమల ఘాట్ రోడ్లలో ద్విచక్రవాహనదారులకు ఆంక్షలు విధించింది. రేపు (డిసెంబరు 6) ఉదయం 6 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకే ఘాట్ రోడ్లపై ప్రయాణించేందుకు అనుమతి ఉంటుందని స్పష్టం చేసింది. కొండచరియలు విరిగిపడడం, పొగమంచు వల్ల రహదారి కనిపించకపోవడం వంటి కారణాల వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుందని టీటీడీ ఆందోళన చెందుతోంది. తిరుపతి జిల్లాలో విస్తారంగా వర్షాలు కురుస్తుండడంతో శ్రీకాళహస్తి నియోజకవర్గంలో 9 పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేశారు.

# ఇక్కడి పోలీసు అధికారులపై చర్యలు ఎప్పుడు?



మంగళగిరి, సూర్య బ్యూరో ప్రతినిధి : తెలంగాణ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియ నిన్న ప్రారంభమైన కాసేపటికే డీజీపీ అంజనీ కుమార్ టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ఇంటికి వెళ్లి ఆయనకు శుభాకాంక్షలు తెలిపిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఎన్నికల కోడ్ ను ఉల్లంఘించారంటూ డీజీపీని ఎన్నికల కమిషన్ సస్పెండ్ చేసింది. దీనిపై టీడీపీ సీనియర్ నేత వర్ల రామయ్య స్పందిస్తూ అత్యుత్సాహంతో రేవంత్ ను కలిసిన తెలంగాణ డీజీపీని సస్పెండ్ చేశారని చెప్పారు. తమ రాష్ట్రంలో చాలా మంది పోలీసు అధికారులు బరి దాటి ముఖ్యమంత్రి దగ్గర 'నీ బాంచెన్ దొరా' అన్నట్టుగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. చట్టాలను ఉల్లంఘిస్తున్నారని, అమాయకులను హింసిస్తున్నారని మండిపడ్డారు. వీరిపై చర్యలను ఎప్పుడు తీసుకుంటారని ప్రశ్నించారు.

# మిచాంగ్ తుపాను కారణంగా పలు రైళ్లు రద్దు

విజయవాడ, సూర్య ప్రధాన ప్రతినిధి : మిచాంగ్ తుపాను కారణంగా పలు రైళ్లు రద్దు అయ్యాయి. దీంతో ప్రయాణికులు ఇబ్బందులకి గురవుతున్నారు.తుపాను కారణంగా సుమారుగా 150 రైళ్లు రద్దు అయినట్లు తెలుస్తోంది. రైళ్లు రద్దు అవడంతో రైల్వే స్టేషన్లో ఏర్పాటు చేసిన హెల్ప్‌డెస్క్ ఏర్పాటు చేశారు. రైల్వే స్టేషన్లలోని 6 గేట్ల వద్ద ఏర్పాటు చేసిన హెల్ప్‌డెస్క్ ఒక్కొక్క పాయింట్‌లో ముగ్గురు టీసీలను రైల్వే యంత్రాంగం ఏర్పాటు చేసింది.హెల్ప్‌డెస్క్ ద్వారా ప్రయాణికులకు రైల్వే అధికారులు సమాచారం అందిస్తున్నారు. చెన్నై , తిరుపతి, విశాఖపట్నం, బాపట్ల , చీరాల మీదుగా వెళ్లే రైళ్లను రద్దు చేశారు. రైళ్లు టికెట్స్ క్యాన్సిలేషన్ చేసుకుంటే ఫుల్ అమౌంట్ రిఫండ్ చేస్తామని రైల్వే యంత్రాంగం తెలిపింది.



# ప్రభుత్వంలో కీలక పరిణామం... పదవుల నుంచి తప్పుకుంటున్న నేతలు, అధికారులు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: అసెంబ్లీ ఎన్నికల్లో భారత్ రాష్ట్ర సమితి ఓడిపోయిన అనంతరం తెలంగాణలో కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. కేసీఆర్ ప్రభుత్వంలో కీలకంగా పని చేసిన మాజీ అధికారులు ఒక్కొక్కరుగా తమ పదవులకు రాజీనామాలు చేస్తున్నారు. స్వచ్ఛందంగా తప్పుకొంటున్నారు.ఈ ఎన్నికల్లో అధికార భారత రాష్ట్ర సమితి పార్టీ ఓడిపోయింది. పోటీ చేసిన 119 నియోజకవర్గాల్లో బీఆర్ఎస్ అభ్యర్థులు 38 స్థానాల్లో మాత్రమే విజయం సాధించగలిగారు. వరుసగా మూడోసారి అధికారంలోకి రావడానికి ఆ పార్టీ చేసిన ప్రయత్నాలేవీ ఫలించలేదు. ఈ సారి ప్రభుత్వాన్ని నెలకొల్పే అవకాశాన్ని ప్రజలు కాంగ్రెస్ పార్టీకి ఇచ్చారు. మొత్తంగా 66 స్థానాలతో కాంగ్రెస్ పార్టీ విజయ దుందుభి మోగించింది. ప్రభుత్వాన్ని ఏర్పాటు నెలకొల్పడానికి కాంగ్రెస్ కసరత్తు పూర్తి చేస్తోంది. ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రిగా మల్లు భట్టి విక్రమార్క ప్రమాణ స్వీకారం చేయనున్నారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అభ్యర్థిత్వానికి కాంగ్రెస్ అధిష్ఠానం ఆమోదం తెలిపినట్లు తెలిపింది. ఈ పరిణామాల మధ్య కేసీఆర్ ప్రభుత్వ హయాంలో వివిధ శాఖల్లో ముఖ్య సలహాదారులు, ఆఫీసర్- ఆన్- స్పెషల్ డ్యూటీ, ఇతర విభాగాధిపతులుగా పని చేసిన వార తమ పదవులకు రాజీనామాలు సమర్పించడం జరిగింది. ఇదివరకే జెన్కో ఎండీ ప్రభాకర్ రావు, రిటైర్డ్ ఐఎఎస్ అధికారి రమణాచారి తన సలహాదారు పదవికి రాజీనామాలు చేశారు.తాజాగా తెలంగాణ పోలీస్ యాంటీ నక్సల్స్ ఇంటెలిజెన్స్ విభాగం ఓఎస్డీగా పని చేస్తోన్న రిటైర్డ్ ఐపీఎస్ అధికారి టీ. ప్రభాకర్ రావు తన పదవికి రాజీనామా చేశారు.

## తెలుగు రాష్ట్రాల చరిత్రలో
# మరో అంకం



- తెలంగాణలో కొలువుదీరనున్న కాంగ్రెస్ ప్రభుత్వం
- షర్మిలను అడ్డుకోవడమే రేవంత్ మొదటి విజయం
- ఉమ్మడి రాష్ట్ర సీఎంగా వైఎస్ రాజశేఖర్ రెడ్డిది చెరగని ముద్ర
- వైఎస్‌పై అభిమానం వేరు.. తెలంగాణ వాదం వేరు

తెలంగాణ బ్యూరోప్రతినిధి: షర్మిలను అడ్డుకోవడమే రేవంత్ మొదటి విజయం. తెలుగు రాష్ట్రాల చరిత్రలో మరో అంకం మొదలైంది.. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరనుంది. ప్రత్యేక రాష్ట్రం ఇచ్చి మరీ పదేళ్లు అధికారానికి దూరంగా ఉన్న ఆ పార్టీ.. ఎనుముల రేవంత్ రెడ్డి సారథ్యంలో ప్రభుత్వ ఏర్పాటుకు దాదాపు సిద్ధమైంది. వాస్తవానికి ఈ ఎన్నికల్లో కేసీఆర్ ప్రభుత్వంపై వచ్చిన వ్యతిరేకత తక్కువే. ఆ మాత్రం దానిని కూడా ఆయన అధిగమించగలవారే. అయితే, ఇక్కడే కాంగ్రెస్ చాన్సివ్వలేదు. మరీ ముఖ్యంగా రేవంత్ వ్యూహమే హస్తం పార్టీ గెలుపునకు కారణమైందని చెప్పొచ్చు. చంద్రబాబు హవాలో పనైపోయిందనుకున్న కాంగ్రెస్ ను ఒంటిచేత్తో గెలిపించిన చరిత్ర ఆయనది. అలాంటి చరిష్మాకాంగ్రెస్ లో మరే నాయకుడికీ సాధ్యం కాదు. ఆ చరిష్మాలోనే వైఎస్ కూతురు షర్మిల రాష్ట్ర విభజన తర్వాత కూడా సొంతంగా తెలంగాణలో పార్టీని ఏర్పాటు చేశారు. వాస్తవానికి అన్న జగన్ ఏపీలో సీఎంగా ఉండగా.. షర్మిల తెలంగాణను ఎంచుకోవడమే తప్పు. అయినప్పటికీ ఏదో వ్యూహం ఉందనుకున్నా.. వైఎస్ మరణం అనంతరం తెలంగాణ ఉద్యమం ఉవ్వెత్తున ఎగసింది. దీంతో వైఎస్ పై అభిమానం పక్కకుపోయింది. ప్రత్యేక రాష్ట్ర ఏర్పడ్డాక మరింతగా మన రాష్ట్రం అనే భావన తెలంగాణ ప్రజల్లో పెరిగింది. అలాంటి సమయంలో షర్మిల సొంత పార్టీ అంటూ తెలంగాణకు వచ్చి హడావుడి చేయడం గమనార్హం. ఉచిత విద్యుత్తు, ఆరోగ్య శ్రీ వంటి సంక్షేమ కార్యక్రమాల రూపశిల్పిగా వైఎస్ పై ఇప్పటికీ తెలంగాణలో పేరుంది. కానీ, అభిమానం వేరు. రాజకీయ ప్రాధామ్యం వేరు. ఇలాంటి సమయంలో ఆయన పేరిట వైఎస్సార్టీపీ అంటూ పార్టీని ఏర్పాటు చేసి రెండేళ్ల పాటు హంగామా రేపారు వైఎస్ షర్మిల. వైఎస్ కూతురుగా జనం చూసేందుకు వచ్చారు. కేసీఆర్ ప్రభుత్వంపై కీలక అంశాలతో విమర్శలకు దిగడంతో ప్రజల్లోనూ చర్చనీయాంశం అయ్యారు. ఆ తర్వాత ఉద్యమాలు అంటూ దీక్షలు అంటూ ఆందోళనలు చేశారు. మొత్తానికి ఎన్నికల్లో పోటీ చేయడం ఖాయం అనే సంకేతాలు ఇచ్చారు. కానీ, తీరా తెలంగాణ ఎన్నికల ముందు కాంగ్రెస్‌లో విలీనం అంటూ సిద్ధపడ్డారు. అయితే.. ఇది సాధ్యపడలేదు. షర్మిల ఈ ఎన్నికల్లో తెలంగాణలో పోటీకి దూరంగా ఉన్నారు. దీనికిముందే కాంగ్రెస్‌లో విలీనం ప్రక్రియ కూడా జరగలేదు. ఒకవేళ కాంగ్రెస్ లో షర్మిల పార్టీ విలీనమై.. ఆమెను తెలంగాణలో ప్రచారానికి తిప్పి ఉంటే.. ఈ అవకాశాన్ని బీఆర్ఎస్ చక్కగా ఉపయోగించుకునేది. తెలంగాణను వ్యతిరేకించిన వైఎస్ కూతురు వస్తోంది అంటూ ప్రచారం చేసేవారు. కేసీఆర్ వంటి వారు ఇలాంటి అవకాశం కోసమే కాచు కుకూర్చుని ఉన్నారు. షర్మిల సొంతంగా పోటీ చేసినా ఇదే ప్రచారం చేసేవారే. అయితే, దీనికి అవకాశం ఇవ్వకుండా చేశారు రేవంత్. టీపీసీసీ చీఫ్ గా ఆయన షర్మిల పార్టీ విలీనాన్ని వ్యతిరేకిం చారని చెబుతారు. ఒకవేళ ఏదైనా ఉంటే ఎన్నికల తర్వాత చూసుకుం దాం అని అధిష్ఠానానికి చెప్పి ఉంటారు. ఒకవేళ రేవంత్ గనుక అడ్డుపడక పోయి ఉంటే కాంగ్రెస్ లో షర్మిల పార్టీ విలీనం అయ్యేది. కాంగ్రెస్ అభ్యర్థుల తరఫున షర్మిల ప్రచారం చేసి ఉండేవారు. ఇది బీఆర్ఎస్ కు ఆయుధంగా మారేది. అప్పుడు తెలంగాణ ఎన్నికల ముఖచి త్రమే మారిపోయేది. బీఆర్ఎస్ కు ఎడ్జ్ ఉండేది అని విశ్లేషకులు పేర్కొంటున్నారు. ఇలా జరగకుండా.. షర్మిలకు మొదట్లోనే చెక్ పెట్టి నాయకుడిగా విజయవంతమయ్యారు రేవంత్ రెడ్డి.తెలంగాణలో కాంగ్రెస్- బీఆర్ఎస్ మధ్యన సీట్ల తేడా 15. మాత్రమే. అందులోనూ సీఎంగా కేసీఆర్ కు 32 శాతంమంది ఓటేసినట్లు ఓ ఎగ్జిట్ పోల్ తెలిపింది. ఇలాంటి పరిస్థితుల్లో షర్మిల గనుక వచ్చి ఉంటే ఫలితంపై తీవ్ర ప్రభావం పడేది అనడంలో సందేహం లేదు.

# ప్రతిపక్ష నేతగా కేటీఆర్?

- ఫలితాలపై స్పందించని కేసీఆర్
- అసెంబ్లీకి వెళ్లే విషయంలో వెల్లడించనున్న కీలక నిర్ణయం



తెలంగాణ బ్యూరోప్రతినిధి : ఎన్నికల ప్రచార సభలతోపాటు ఎన్నికల్లో ఓటు వేసే సమయంలోనే కేసీఆర్ కనిపించారు. మీడి యాతో కూడా పెద్దగా మాట్లాడలేదు. వర్షం కారణంగా సికింద్రాబాద్ బహిరంగసభను రద్దు చేసుకుంటే.. ఆరోజు మీడియా సమావేశం పెడతారనుకున్నారుకానీ అది జరగలేదు. ఎన్నికల ఫలితాలు వచ్చిన తర్వాత కార్యని ర్వాహక అధ్యక్షుడిగా ఉన్న కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. కేసీఆర్ మాత్రం ఫలితాలపై స్పందించలేదు. గవర్నర్‌కు తన రాజీనామాను కూడా పీఏతో పంపించారు. ప్రతిపక్ష పార్టీగా బీఆర్ఎస్ పై ప్రజలు పెద్ద భారం పెట్టారు. పదేళ్లు అధికారం ఇచ్చిన తర్వాత ఐదేళ్లు ప్రతిపక్ష పాత్ర పోషించాలని తీర్పు ఇచ్చారు. ప్రతిపక్ష నేత హోదాలో కేసీఆర్ శాసనసభలో అడుగుపెట్టాల్సి ఉంటుంది. కేసీఆర్ ఆ పని చేయగలరా? లేదా? అనే సందేహం అందరినీ వెంటాడుతోంది. వాస్తవానికి ఆయనకు ఎవరైనా ఇష్టం లేకపోతే వారిని చూడటానికి కూడా ఇష్టపడరని కేసీఆర్ సన్నిహితులు చెబుతున్నారు. రేవంత్ రెడ్డి .. సభా నాయకుడిగా, ముఖ్యమంత్రిగా ఉంటే.. ప్రతిపక్ష నేతగా కేసీఆర్ సిద్ధపడకపోవచ్చని ఆ పార్టీవర్గాలు చెబుతున్నాయి. గతంలో బీఆర్ఎస్ రాజకీయాల వల్ల వేధింపులకు గురైంది రేవంత్ రెడ్డి ఒక్కరే. అయితే ప్రతీకారంతో కూడిన రాజకీయాలను రేవంత్ రెడ్డి చేయరని ఆయన సన్నిహితులు చెబుతున్నారు. రాజకీయంగా కేసీఆర్ పై పైచేయి సాధించడానికి ప్రయత్నిస్తారేకానీ వేధింపులకు గురిచేసే రాజకీయం చేయరని చెబుతున్నారు. ఇచ్చిపుచ్చుకునే ధోరణి ఉండాలని, ఇప్పుడు ప్రతీకార రాజకీయాలు చేస్తే తిరిగి అలా చేయరనే గ్యారంటీ ఉండదు కాబట్టి వాటికి దూరంగానే ఉంటారని చెబుతున్నారు. 119 స్థానాలున్న తెలంగాణ శాసనసభ ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్ పార్టీ 64, సీపీఐ1, బీఆర్ఎస్ 39, బీజేపీ8, ఎంఐఎం 7 స్థానాలు సాధించాయి

# లోపాలను సరిదిద్దుకుంటాం

- మేము అనుకున్న ఫలితాలు రాలేదు
- త్వరలో జరుగబోయే లోకసభ ఎన్నికలకు సిద్ధమవుతాం
- బీజేపీ ఓట్‌షేర్‌పై కిషన్‌రెడ్డి కీలక వ్యాఖ్యలు!



తెలంగాణ బ్యూరోప్రతినిధి: తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో తాము అనుకున్న ఫలితాలు రాలేదని బీజేపీ స్టేట్ చీఫ్ కిషన్‌రెడ్డి అన్నారు. సోమవారం ఆయన పార్టీ స్టేట్ ఆఫీసులో మీడియాతో మాట్లాడారు. ఈ ఎన్నికల్లో పొర పాటు ఎక్కడ జరిగిందనేదానిపై జాతీయ నాయ కత్వంతో సమీక్షించి లోపాలు సరిదిద్దు కుంటాం. సమీక్షించుకున్న తర్వాత రాబోయే లోక్‌సభ ఎన్నికలకు సిద్ధమవుతాం. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల కంటే ఈ ఎన్నికల్లో బీజేపీకి ఓటింగ్ శాతం బాగా పెరిగింది అని కిషన్‌రెడ్డి తెలిపారు. తెలంగాణలో కాంగ్రెస్ బొటా బొటీలో గెలిచింది. కాంగ్రెస్‌లో ఎవరు సీఎం అవుతారో తెలీదు అదో విచిత్రమైన పరిస్థితి. కామారెడ్డిలో కేసీఆర్, రేవంత్‌రెడ్డిని ఓడించి మా అభ్యర్థి గెలిచారు. దేశ రాజకీయాల్లో ఇదో చరిత్ర. వెంకటరమణారెడ్డికి నా అభినందనలు. రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్‌లో బీజేపీ ఘన విజయంతో ప్రధాని మోదీకి దేశ ప్రజల్లో ఎంత విశ్వాసం ఉందో తెలుస్తోంది. కేంద్రంలో మోదీ నాయకత్వంలో మరోసారి అధికారంలోకి వస్తాం అని కిషన్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. మా మీద ఏడ్చి తప్పుడు ప్రచారం చేసిన వాళ్ళు ఈరోజు ఫామ్ హౌస్‌కి వెళ్లాల్సిన పరిస్థితి వచ్చింది. తెలంగాణ ప్రజల తీర్పును గౌరవిస్తాం. ప్రజల పక్షాన ఐదేళ్లు అనేక పోరాటాలు చేశాం. మా పోరాటం వల్ల కాంగ్రెస్‌కు లాభం జరిగింది. రానున్న రోజుల్లో మరింత కసిగా పనిచేస్తాం. ఢిల్లీ వెళ్లి ఇక్కడున్న పరిస్థితులు ఎన్నికల ఫలితాలపై అధిష్టానానికి వివరిస్తా అని కిషన్‌రెడ్డి తెలిపారు.

## ప్రణాళికా సంఘం ఉపాధ్యక్ష పదవికి
# వినోద్ కుమార్ రాజీనామా

- రాష్ట్ర డెయిలీ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ చైర్మన్ పదవికి సోమా భరత్ రాజీనామా
- పర్యాటకాభివృద్ధి సంస్థ చైర్మన్ పదవికి గెల్లు శ్రీనివాస్ రాజీనామా



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో కేసీఆర్ ప్రభుత్వంలో పని చేసిన పలువురు కార్పోరేషన్ చైర్మన్లు రాజీనామాలు చేస్తున్నారు. ప్రణాళికా సంఘం ఉపాధ్యక్ష పదవికి బోయినపల్లి వినోద్ కుమార్ రాజీనామా చేశారు. తన రాజీనామా లేఖను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారికి పంపించారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాలకు అనుగుణంగా రానున్న రోజుల్లో పనిచేస్తామని ప్రకటించారు. వినోద్ కుమార్ తో పాటు పలువురు కార్పోరేషన్ చైర్మన్లు రాజీనామా చేశారు. రాష్ట్ర డెయిరీ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్గా ఉన్న సోమా భరత్, తెలంగాణ సాహిత్య అకాడమీ చైర్మన్గా ఉన్న జూలూరి గౌరీశంకర్, గొర్రెలు, మాంసాభివృద్ధి సంస్థ చైర్మన్గా ఉన్న దూదిమెట్ల బాలరాజు, సివిల్ సప్లైస్ కార్పొరేషన్ చైర్మన్గా ఉన్న రవీందర్ సింగ్, వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్గా ఉన్న కే వాసుదేవరెడ్డి, టీఎస్ఎండీసీ చైర్మన్గా ఉన్న మన్నె క్రిశాంక్, పర్యాటకాభివృద్ధి సంస్థ చైర్మన్గా ఉన్న గెల్లు శ్రీనివాస్, గీతవృత్తిదారుల సహకార సంస్థ చైర్మన్గా ఉన్న పల్లె రవికుమార్, టెక్నాలజీ సర్వీసెస్ చైర్మన్గా ఉన్న పాటిమీద జగన్మోహన్రావు, ఫిలిం డెవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్గా ఉన్న అనిల్ కూర్మాచలం, బేవరేజెస్ కార్పొరేషన్ చైర్మన్గా ఉన్న గజ్జెల నగేశ్, టీఎస్ఫుడ్స్ చైర్మన్గా ఉన్న మేడే రాజీవ్సాగర్, శాక్స్ చైర్మన్గా ఉన్న ఆంజనేయగౌడ్, రెడ్కో చైర్మన్గా ఉన్న వై సతీశ్రెడ్డి, ట్రైకార్ చైర్మన్గా ఉన్న రామచంద్రనాయక్, టెక్స్టైల్ కార్పొరేషన్ చైర్మన్గా ఉన్న గూడూరు ప్రవీణ్, జీసీసీ చైర్మన్గా ఉన్న వాల్యానాయక్, రాష్ట్ర వైద్య మౌలిక సదుపాయాల కల్పనా సంస్థ చైర్మన్ డాక్టర్ ఎర్రోళ్ల శ్రీనివాస్ తదితరులు రాజీనామాలను సమర్పించారు.

# శిష్యులిద్దరూ సీఎంలే

## కేసీఆర్, రేవంత్ రెడ్డి ఇద్దరికి రాజకీయ గురువు చంద్రబాబే



తెలంగాణ బ్యూరోప్రతినిధి : ఎంతోమంది అమరుల త్యాగాల ఫలితంగా, కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో పాలన గత పదేళ్ల కాలంగా కెసిఆర్ చేతిలో ఉంటే, ఇప్పుడు ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ భారీ విజయం సాధించిన నేపథ్యంలో, కాంగ్రెస్ పార్టీ గెలుపుకు కారణమైన రేవంత్ రెడ్డి చేతిలోకి మారింది. ఇక ఈ సమయంలో ఏపీ, తెలంగాణ రాష్ట్రాల రాజకీయాలపై ఆసక్తికర చర్చ జరుగుతుంది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రాష్ట్రంలో బీఆర్ఎస్ మినహాయించి మిగతా పార్టీలు చాలా కాలం వరకు అస్తిత్వాన్ని కోల్పోయాయి. ఇక ఏపీ,




తెలంగాణ రాష్ట్రాలు విడిపోయిన తర్వాత ఏపీ ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు బాధ్యతలు స్వీకరిం చడంతో ఆయన తెలంగాణ రాష్ట్రం పైన పెద్దగా ఫోకస్ చేయలేదు. ఈ పరిణామాలతో టిడిపి తెలంగాణలో కుదేలైంది. తెలంగాణ రాష్ట్రంలో పార్టీ పూర్తిగా ప్రభావాన్ని కోల్పోయింది. ఒకప్పుడు తెలుగుదేశం పార్టీలోని వారు చాలామంది టిఆర్ఎస్ తీర్థం పుచ్చుకొని వెళ్లిపోయారు. రేవంత్ రెడ్డి, సీతక్క వంటి నేతలు కాంగ్రెస్ లో చేరారు. ఇక తెలంగాణ సీఎంగా బాధ్యతలు చేపట్టిన కేసీఆర్ తన మంత్రివర్గంలో తెలుగుదేశం పార్టీ నుండి వచ్చిన నేతలకు అవకాశం కల్పించారు. మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, కడియం శ్రీహరి, తుమ్మల నాగేశ్వరరావు, తలసాని శ్రీనివాస్ యాదవ్, పోచారం శ్రీనివాస్ రెడ్డి, సత్యవతి రాథోడ్ వంటి వారికి కెసిఆర్ తన మంత్రివర్గంలో స్థానం కల్పించారు. వీరంతా చంద్రబాబు తెలుగుదేశం పార్టీ నుంచి వచ్చిన వారే. వీరంతా బాబు శిష్యులే. అయితే వీరు మాత్రమే కాదు తెలంగాణ ముఖ్యమంత్రిగా బాధ్యత నిర్వర్తించిన కెసిఆర్ కూడా చంద్రబాబు శిష్యుడే. ఇక ఇదే విషయాన్ని చంద్రబాబు గతంలో అనేకమార్లు కూడా ప్రస్తావించారు .టిడిపి లేకపోతే కేసీఆర్ ఉండేవాడా అంటూ చంద్రబాబు ప్రశ్నించారు.



గురువుకి పంగనామాలు పెట్టిన ఘనుడు కెసిఆర్ అంటూ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఇక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తొలి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన కేసీఆర్ చంద్రబాబు శిష్యుడే. ఇప్పుడు అధికారం మారి కాంగ్రెస్ పార్టీ నుండి పాలనా పగ్గాలు చేపట్టబోతున్న రేవంత్ రెడ్డి కూడా చంద్రబాబు శిష్యుడు కావడం అందరిలో ఆసక్తిని రేకెత్తిస్తుంది. తెలంగాణ మొదటి సీఎం ఆయన శిష్యుడే, తెలంగాణ రెండవ సీఎం కూడా చంద్రబాబు శిష్యుడని పెద్ద ఎత్తున చర్చ జరుగుతుంది. ఓ శిష్యుడు గురువుకు పంగనామాలు పెడితే, మరో శిష్యుడు గురువుకు విధేయంగా పని చేస్తారని కూడా జనాలు చర్చిస్తున్నారు.

# తెలంగాణలో రెండు రోజులు అత్యంత భారీ వర్షాలు

## రెడ్ అలెర్ట్ జారీ చేసిన ఐఎండీ



తెలంగాణ బ్యూరోప్రతినిధి: రాష్ట్రంలో రాగల రెండు రోజుల్లో భారీ నుంచి అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. సోమవారం నుంచి మంగళవారం ఉదయం వరకు భద్రాద్రి కొత్త గూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, నాగర్ కర్నూల్, మహబూబాబాద్ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ఉరుములు, మెరువులతోపాటు గంటకు 40 నుంచి 50 కిలో మీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని చెప్పింది. భూపాలపల్లి, జయశంకర్, ములుగు, వరంగల్, హన్మకొండ జిల్లాల్లో ఉరుములు, మెరువులు, ఈదురుగాలులతో వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ఈ మేరకు ఆయా జిల్లాలకు రెడ్ అలెర్టును జారీ చేసింది. మంగళవారం ఉదయం నుంచి బుధవారం ఉదయం వరకు ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల్లో అక్కడక్కడ అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణశాఖ హెచ్చరించింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు రెడ్ అలెర్టును జారీ చేసింది. సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ జిల్లాల్లో అతి భారీ వర్షాలు కురుస్తాయని పేర్కొంటూ ఆరెంజ్ అలెర్ట్ ప్రకటించింది. కరీంనగర్, పెద్దపల్లి, నల్గొండ, జనగామ, యాదాద్రి భువనగిరి, జయశంకర్ భూపాలపల్లి, సిద్దిపేట, నాగర్ కర్నూల్ జిల్లాల్లో భారీ వర్షాలు కూరుస్తాయని చెప్పింది. వరంగల్, హన్మకొండ, కరీంనగర్, పెద్దపల్లి, నల్గొండ, జనగాం, యాదాద్రి భువనగిరి, జయశంకర్ భూపాలపల్లి, సిద్దిపేటతో పాటు పలు జిల్లాల్లో ఉరుములు, మెరువులతో వర్షాలు కురుస్తాయని గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని వెల్లడించింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్టును జారీ చేసింది

# తెలంగాణ అసెంబ్లీ రద్దు


- ఉత్తర్వులు జారీచేసిన గవర్నర్
- కొత్త అసెంబ్లీ ఏర్పాటుకు మార్గం సుగమం
- మరో రెండు రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు
- గెజిట్ నోటిఫికేషన్ జారీ



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : హైదరాబాద్: ఎన్నికలు ముగిసిన నేపథ్యంలో రాజకీయ, పరిపాలన పరంగా సరికొత్త పరిణామాలు చోటు ఈ క్రమంలోనే కొత్త ప్రభుత్వానికి మార్గం సుగమం చేసేందుకు తెలంగాణ అసెంబ్లీ రద్దు అయింది. ఈ మేరకు మంత్రివర్గ సిఫార్సు మేరకు ప్రస్తుత అసెంబ్లీని గవర్నర్ తమిళిసై రద్దు చేశారు. దీనికి సంబంధించి సోమవారం సాయంత్రం సర్క్యులర్ జారీ చేశారు. కొత్త అసెంబ్లీ (ప్రత్యేక తెలంగాణలో మూడో శాసనసభ) ఏర్పాటుకు ఎలక్షన్ కమిషన్ గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసింది. ఇదివరకే కేసీఆర్ సీఎం పదవికి రాజీనామా చేశారు. తన రాజీనామా లేఖను గవర్నర్‌కు పంపించగా, తమిళిసై ఆమోదించారు. మరోవైపు మరో రెండు , మూడు రోజుల్లో తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు కానుంది. సీఎం ఎవరన్నది కాంగ్రెస్ అధిష్టానం ప్రకటించనుంది. దాంతో సీఎం ఎవరనేదానిపై ఉత్కంఠ కొనసాగుతోంది. అంతకుముందు తెలంగాణ ఎన్నికల ప్రధానాధికారి వికాస్ రాజ్ రాజ్ భవన్ కు వెళ్లారు. గవర్నర్ తమిళిసైకి రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల నివేదికతో పాటు, గెలిచిన అభ్యర్థులు జాబితాను అందించారు. శాసనసభ రద్దు ప్రతులను గవర్నర్ కు అందించారు అసెంబ్లీ సెక్రెటరీ నరసింహ చారి. అనంతరం శాసనసభను రద్దు చేశారు గవర్నర్ తమిళిసై. గవర్నర్ ఆమోదంతో ఎలక్షన్ కమిషన్ కొత్త అసెంబ్లీకి గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. తెలంగాణలో మూడో శాసనసభ ఏర్పాటు చేస్తూ గెజిట్ నోటిఫికేషన్ విడుదలైంది. ఈ గెజిట్ ను సీఈవో వికాస్ రాజ్, ఈసీ ముఖ్య కార్యదర్శి అవినాష్ కుమార్ గవర్నర్ తమిళిసైకి అందించారు. దాంతో తెలంగాణలో రెండో అసెంబ్లీ రద్దు అయింది. ఈసీ అధికారులు గవర్నర్ ను కలవడంతో ఇక కాంగ్రెస్ నేతల బృందం సైతం తమిళిసైని కలవనుంది. కాంగ్రెస్ శాసన సభాపక్షనేతగా ఎన్నికైన వారి పేరును గవర్నర్ కు నివేదించనున్నారు. ప్రభుత్వ ఏర్పాటుకు తమను ఆహ్వానించాలని కాంగ్రెస్ నేతల టీమ్ గవర్నర్ ను కోరతారు. సీఎల్పీ నేతను సీఎంగా ప్రకటించి ప్రమాణ స్వీకారానికి తమిళిసై ఆహ్వానించనున్నారు. ఈ పరిస్థితుల్లో ఇలా ఉండగానే ముఖ్యమంత్రి అభ్యర్థి ఎంపిక విషయంలో అధికారపక్షమైన కాంగ్రెస్ లో ప్రతిష్టంబన కొనసాగుతున్నది. కాంగ్రెస్ పార్టీకి సంబంధించి శాసనసభ పక్ష ం సమావేశం జరిగినప్పటికీ, సి. ఎల్ .పి నేత ఎంపిక వ్యవహారం ఢిల్లీకి చేరింది. ఫలితంగానే సోమవారం సాయంత్రం జరుగుతుందనుకున్న ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారం మరో రెండు రోజులు వాయిదా పడినట్టేనని ఆ పార్టీ వర్గాలు పేర్కొన్నాయి.

# ప్రజా తీర్పును గౌరవిస్తున్నాం

## ఫలితాలపై బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ నేత డాక్టర్ కె.కేశవరావు



తెలంగాణ బ్యూరోప్రతినిధి: తెలంగాణలో ఎన్నికల ఫలితాలపై బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ నేత డాక్టర్ కె. కేశవరావు స్పందించారు. ప్రజా తీర్పును గౌరవిస్తున్నామన్నారు. ప్రపంచం మెచ్చేలా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను తెలంగాణలో అమలు చేసిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానిది అని చెప్పుకొచ్చారు. ప్రజలు కాంగ్రెస్‌ను ఆదరించడానికి కారణాలను లోతుగా అధ్యయనం చేయాల్సి ఉందన్నారు. తమ లోపాలను కచ్చితంగా సమీక్షించుకుంటా మన్నారు. కొత్తగా కొలువు తీరబోతున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి అభినందనలు తెలియజేశారు. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల అమలు దిశగా కొత్త ప్రభుత్వం పని చేయాలని కోరుకుం టున్నట్లు కేకే వెల్లడించారు. ఈ మేరకు సోమవారం పత్రికా ప్రకటన విడుదలైంది.

సూర్య
హైదరాబాద్
మంగళవారం
5 డిసెంబర్ 2023



# సంపాదకీయం

editpage@suryaa.com

## సెల్ ఫోన్ మత్తులో గమ్మత్తుగా చిత్తవుతున్న బాల్యం

టెక్నాలజీ పెరగడమనేది తప్పకుండా మన భవిష్యత్తు తరాలకు ఉపయోగకరమే. ఇంతకు మునుపు ఒక పనికి పదిరోజులు పట్టే సమయం నేడు పది సెకండ్లలో పూర్తవుతోంది. అది అంతే వేగంగా మనపిల్లల, మన వ్యక్తిగత జీవితాల్లోకి కూడా చొరబడి కాలాన్నీ, అరోగ్యాన్ని హరించివేస్తోంది. బలిష్ఠమ్మైన భావిభారతపౌరులుగా ఎదగాల్సిన మన పిల్లలు సెల్‌ఫోన్ కు ఎడిట్ అయి బలహీనులవుతున్నారు. ప్రపంచాన్నంతా అరచేతిలో రంగుల్లో వీక్షించడమే జీవితమని భావిస్తూ ఆ వస్తువేమిటో తెలియని బాల్యం నుండి దానికి చేయిచాస్తున్నారు. టెక్నాలజీతో ప్రపంచమే కుగ్రామమ్మైపోయిందనేకన్నా బాల్యథకు వెళ్ళిందంటే సరిపోతుందేమో. పెద్దవాళ్ళే ఫోన్‌ను చేతికందిస్తూ పిల్లలు తమపనులకు అడ్డురాకుండా చూసుకుంటున్నారు. కరోనా పుణ్యామా అని డిజిటల్ క్లాసుల చదువులతో పిల్లలు సెల్‌ఫోన్‌ను నిత్యావసరంగా వాడుకోవడానికి పెద్దల అంగీకారం సులభమ్మైంది. పిల్లల సంతోషమే ధ్యేయంగా వాళ్ళు అడిగిందల్లా ఆన్‌ల్మైన్‌లో కొనిపెడుతూ క్వాలిటీ చూడకుండా వాళ్ళ ఆరోగ్యాన్ని ఫణంగా పెడుతున్నారు. సెల్‌ఫోన్ కన్నార్పకుండా చూడడం వల్ల కంటి రెప్పపాటు తగ్గిపోయి కన్ను తేమను కోల్పోయి పిల్లల్లో కంటిచూపు మందగిస్తోంది. మొబ్మైల్‌లో ఎక్కువ సమయం గడిపే పిల్లలు సాధారణ జీవితంలో జరిగే సంఘటనలను అర్థం చేసుకోలేరు. ఫోన్‌లోని వెలుగుల రేడియేషన్ నిద్రపట్టనివ్వదు. మహారాష్ట్రలోని ఒక గ్రామంలో పెద్దలు 18 ఏళ్ళలోపు పిల్లలు ఫోన్ వాడకాన్ని నిషేధించింది. ఉపయోగించివారికి 200 రూ. జరిమానా కట్టాలని చెప్పి మంచి నిర్ణయం తీసుకున్నారు. సోషల్ మీడియా, వీడియోగేమ్స్‌కు బానిసల్మైపోయిన పిల్లలు ప్రక్కనున్న ప్రమాదాలను, మనుషుల కదలికలను, కూడా గమనించకుండా మానవ సంబంధాల ఉనికిని మర్చిపోతున్నారు. అర్థంకాని వయస్సులో ఫోర్న్‌వీడియోలకు అతి దగ్గరగా వెళ్తూ వింతగా ప్రవర్తిస్తున్నారు. తమకు నచ్చిన వాటినే ఎక్కువగా చూస్తూ సొంతగా క్రియేటివిటిని కోల్పోతున్నారు. ఒక రకంగా నెట్‌లోనే అన్నీ వెతుక్కునే పిల్లలు బయటి ప్రపంచంలో దేనిమీద ఆసక్తి చూపరు. ఇది వారి భవిష్యత్తు జీవితానికి ప్రమాదకరమ్మైన సంకేతం. పిల్లలు అన్నం తినడం దగ్గరునుండి ఆన్‌ల్మైన్‌లో అన్నీ ఆర్డర్లకు ఫోన్‌మీదనే అధారపడడం దురదృష్టం. పిల్లలు పాత తరాలను, బంధుత్వాలను పట్టించుకోకపోయినా ప్రస్తుతంలో అమ్మా, నాన్న మొదలు కుటుంబ సభ్యులంతా ఏదో నాటకంలో వచ్చిపోయే పాత్రధారుల్లా బంధాలను తేలిగ్గా భావిస్తున్నారు. 12 సంవత్సరాలు దాటిన పిల్లలు నలభ్మై శాతానికి పైగా రోజూ 5 గంటలకు పైగా ఈ ఫోన్లతోనే స్మార్ట్‌గా సమయాన్ని నాశనంచేస్తున్నారని అనేక నివేదికలు చెప్తున్నాయి. డెస్క్‌టాప్ కంప్యూటర్లు, ట్యాబ్‌లు, ల్యాప్‌టాప్‌లు లేకుంటే జీవితం శూన్యమనే స్థాయిలో ఆలోచిస్తున్నారు. సరదాగా చిన్నతనంలో నలుగురు కలిసి ఆడుకునే ఆట పాటలు మనోవికాసాన్ని, రకరకాల అటలు శరీర ధృఢత్వాన్ని, మంచి స్నేహాలను పెంచుతాయి. సెల్‌ఫోన్ ముందు గంటలకొద్దీ గడపడం వల్ల రేడియషన్ ప్రభావంతో కళ్ళు, మెడ, మెదడు ప్రభావితమ్మై మానసికంగాను, శారీరకంగాను బలహీనమ్మై హిస్టీరియా పేషంట్ల లాగా తయార్మై ఫోన్ వాడకం నిషేధించిన పెద్దలమీద దాడులకు దిగుతున్న సందర్భాలు కూడా ఉన్నాయి. "మొక్కై వంగనిది మాన్మై వంగునా" అన్నట్లు బాల్యం నుండి వాళ్ళను ఓ క్రమశిక్షణకు అలవాటు చేయకపోతే భవిష్యత్తులో భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుంది. టెక్నాలజీ పరంగా మారుతున్న సౌకర్యాలను ఏ విధంగా సద్వినియోగం చేసుకోవాలో అవగాహన కల్పించి విలువ్మైన సంప్రదాయ పద్ధతుల్లో వారిని పెంచవలసిన బాధ్యతను తల్లిదండ్రులు విస్మరిస్తే రేపటి తరంలో మానవత్వమున్న మనుషులే కనపడరు.



# కొత్త ప్రభుత్వంపై కోటి ఆశలు

■ సుదీర్ఘకాలంగా పెండింగులో పలు సమస్యలు ■ గత ప్రభుత్వ ఆరోగ్య కార్డుల హామీ అమలు జరిగేనా? ■ ఉద్యోగ, ఉపాధ్యాయ, నిరుద్యోగుల ఆశలు నెరవేరేదెన్నడు? ■ అవకతవకలు లేని పోటీ పరీక్షల నిర్వహణకోసం ఎదురు చూపులు ■ మ్యానిఫెస్టో అమలు తప్పని సరి కావాలని డిమాండ్

డాక్టర్. ఎస్. విజయ భాస్కర్.,
9290826988

తెలంగాణ రాష్ట్రంలోని కొత్త ప్రభుత్వంపై ఉద్యోగ, ఉపాధ్యాయ, నిరుద్యోగులు ఎంతో ఆశతో ఉన్నారు.దీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న సమస్యలకు పరిష్కారం లభిస్తుందని విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు.ఉద్యోగుల విషయానికి వస్తే మూడు డి.ఏ లు పెండింగ్ లో ఉన్నాయి.ఎలక్షన్ కమీషన్ కూడా ఒక డి.ఏ ను ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఇవ్వవచ్చని చెప్పింది.పి.ఆర్.సి గడువు ముగిసి వేతన సవరణ కోసం ఉద్యోగ, ఉపాధ్యాయ,పదవీ విరమణ చేసిన వారు, వారిపై ఆధారపడిన కుటుంబ సభ్యులు ఎదురు చూస్తున్నారు.

హెల్త్ కార్డు సమస్య అపరిష్కృతంగా ఉంది.రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రిని ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు కలిసినప్పుడు రేపే జీ.వో ఇస్తున్నామని ఆరోగ్య కార్డు ద్వారా ప్రభుత్వ, ప్రయివేటు, స్పెషాలిటీ, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులలో ఉచితంగా చికిత్సను తీసుకోవచ్చని అన్నారు.నెలలు, సంవత్సరాలు గడిచినా జీ.వో రాకపోవడంతో వేలకు వేలు, లక్షలకు, లక్షలు అప్పుచేసి,నగలు అమ్మి , ఆస్తులను అమ్మి మొత్తం డబ్బులు రోగాలకు తగ్గించుకోవడానికి పెట్టాల్సిన అవసరం వస్తుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఉద్యోగ, ఉపాధ్యాయులు తమ నెల జీతం నుండి ఒక శాతం హెల్త్ కార్డు కోసం ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల బాధ్యత తమ ఉద్యోగులకు మెరుగైన వైద్యం అందించాల్సిన అవసరం, ఆవశ్యకత ఎంతైనా ఉంది.తెలంగాణలో కొత్త ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయులకు నగదు రహిత ఆరోగ్య కార్డు ను ఇవ్వడానికి వెంటనే చర్యలు తీసుకోవాలి.

ఉపాధ్యాయుల సమస్యలలో ముఖ్యంగా పండిత,పి.ఇ.టి ల అప్గ్రేడ్ సమస్య. ఉన్నత పాఠశాలలలో పనిచేస్తూ ప్రాథమిక పాఠశాల వేతనాలు తీసుకుంటూ శ్రమదోపిడికి, వెట్టిచాకిరికి గురౌతున్నారు.గత 25,26 సంవత్సరాల నుండి పదోన్నతులు లేక ఉద్యోగ విరమణ చేయాల్సి వస్తుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఉన్నత బోధించే ఉపాధ్యాయులు స్కూల్ అసిస్టెంట్ హోదా కలిగి ఉండాలనే నియమ, నిబంధనలు అమలులో ఉన్నాయి.ఇంగ్లీషు, గణితం, సామాన్య భౌతిక శాస్త్రం, వృక్ష, జంతు శాస్త్రము, హిందీ, ఉర్దూ, తెలుగు మొదలైన సబ్జెక్టులు ఉంటాయి.తెలుగు, హిందీ, ఉర్దూ బోధించే ఉపాధ్యాయులు లాంగ్వేజ్ పండిట్లు అంటూ ఎస్జీటీ అర్హత కలిగిన వారికి ఉన్నత పాఠశాలల్లో పని చేపించుకుంటున్నారు.మన దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ప్రతి ఉద్యోగికి తమ సర్వీసు కాలంలో కనీసం, రెండు మూడు పదోన్నతులు ఇవ్వాలనే నియమ, నిబంధనలు అమలులో ఉన్నాయి.బాషాపండితులుగా ఉద్యోగం లో చేరి భాష పండితులుగా పదవీ విరమణ చేయాల్సి ఉంటుంది.మన దేశంలో ఏ ప్రభుత్వ శాఖలో ఇలాంటి పరిస్థితి లేదు.పొరుగు రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ లో భాషా పండితుల వ్యవస్థను రూపుమాపి అన్ని ఉన్నత పాఠశాలలలో అన్ని పోస్టులను స్కూల్ అసిస్టెంట్ పోస్టులుగా మార్చారు.తెలంగాణ లో ఏర్పాటు చేస్తున్నా నూతన ప్రభుత్వం భాషా పండిత వ్యవస్థను రూపుమాపి గత 25,26 సంవత్సరాలుగా కలలు కంటున్న స్కూల్ అసిస్టెంట్ భాష లుగా మార్చాలి

నిరుద్యోగులు వేలకు వేలు ఖర్చుపెట్టి ప్రత్యేకంగా శిక్షణ తీసుకొని కోచింగ్ సెంటర్లలో, స్టడీ రూం లలో ఉంటూ పోటీ పరీక్షలకు సిద్ధం అవుతున్నారు. పోటీ పరీక్షల లో ఎలాంటి అవకతవకలు లేకుండా ప్రతిభావంతులైన వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా ఎంపిక చేయాలి

తెలంగాణ రాష్ట్రంలోని నూతన ప్రభుత్వంలో ఉద్యోగులు ఉపాధ్యాయులు,రిటైర్డ్ ఉద్యోగులు, వారిపై ఆధారపడిన కుటుంబ సభ్యుల సమస్యలకు పరిష్కారం లభిస్తుందని ఆశతో ఉన్నారు.

2014 సెప్టెంబర్ 1 నుండి ఉద్యోగ, ఉపాధ్యాయులకు పెన్షన్ స్కీమ్ తీసి వేసి కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ అమలు చేస్తున్నారు.తెలంగాణ లో ఏర్పాటు చేస్తున్నా నూతన ప్రభుత్వం లో కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ తీసి వేసి పెన్షన్ స్కీమ్ అమలు చేయాలని ఉద్యోగ, ఉపాధ్యాయులు కోరుతున్నారు..

ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను, ఎన్నికల్లో విడుదల చేసిన మ్యానిఫెస్టోను అమలు చేయాలని ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల నాయకులు కోరుతున్నారు.

# సీఎం నిర్ణయంలో మీమాంస?

■ మెజార్టీ సాధించినా కాంగ్రెస్‌కు గడ్డు పరిస్థితి ■ రేవంత్ రెడ్డిని సీఎంగా వ్యతిరేకించే వారిని బీఆర్ఎస్ ఆకర్షిస్తుందా? ■ కాంగ్రెస్ అధికారం చేపట్టకుండా బీజేపీ సాయం చేసే చాన్స్ ఉందా? ■ సీఎం రేస్ లో రేవంత్, బట్టి, ఉత్తమ్, ■ హైకమాండ్ రేవంత్ వైపు మొగ్గితే సీనియర్లు ఏం చేస్తారు ■ సీఎం అభ్యర్థి పై బెట్టింగులు షురూ



విద్య వెంకట్, తెలంగాణ బ్యూరో
9391618181

తెలంగాణ రాష్ట్రంలో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మెజార్టీ సాధించినప్పటికీ కాంగ్రెస్ అధిష్టానం సీఎం నిర్ణయంలో మీమాంస కనిపిస్తుంది. టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో 64 సీట్లు గెలుపొంది పూర్తి మెజారిటీతో ఉంది. మిత్రపక్షమైన సిపిఐ ఒక సీటు సాధించి కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలిపేందుకు రెడీగా ఉంది. ముఖ్యమంత్రి పదవి చేపట్టడానికి 60 సీట్లు సరిపోతుండగా మిత్రపక్షంతోపాటు 65 సీట్లు ఉన్నప్పటికీ అధిష్టానం ఏమాత్రం ఇంతవరకు సీఎం అభ్యర్థిని నిర్ణయించలేదు. ఎఐసిసి దూత కర్ణాటక పిసిసి అధ్యక్షుడు డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ ఎమ్మెల్యేలతో విడివిడిగా మాట్లాడిన అనంతరం ఎమ్మెల్యేల అభిప్రాయాలను తీసుకొని ఢిల్లీకి పైనమయ్యారు. తెలంగాణ రాజకీయాలు ఊహించని మలుపులు తిరుగుతున్నాయి. పోలింగ్ పూర్తయింది. అధిక ఎగ్జిట్ పోల్స్ కాంగ్రెస్ పార్టీకి ఎక్కువ సీట్లు ఇస్తున్నాయి. కానీ కొన్ని హంగ్ ను అంచనా వేస్తున్నాయి. అందుకే ఫలితాలు ఎలా వస్తే ఎలా స్పందించాలన్న దానిపై ముందుగానే అన్ని రాజకీయ పార్టీలు ప్లాన్ బీ రెడీ చేసుకుంటాయి. అదీ తేడా కొడితే ఏం చేయాలన్నదానిపై ప్లాన్ సీ కూడా రెడీ చేసుకుంటాయి. బీఆర్ఎస్‌కు ఓ ప్లాన్ ఉంది. బీఆర్ఎస్ వెనుక కావాలనుకుంటే.. బీజేపీ, మజ్లిస్ ఉంటాయి. మరి కాంగ్రెస్ కు ప్లాన్ బీ ఉందా ? సింపుల్ మెజార్టీ వస్తే కాంగ్రెస్ లో ముఖ్యమంత్రి అభ్యర్థులు సైలెంట్ గా ఉంటారా?

కాంగ్రెస్ పార్టీకి మెరుగైన ఫలితాలు వస్తాయన్న నమ్మకం ఏర్పడింది. కానీ 61 సీట్లు వస్తే కాంగ్రెస్ గెలిచినట్లే కానీ ఓడిపోవడానికి ఎక్కువ అవకాశం ఉంది. ఎందుకంటే కాంగ్రెస్‌లో సీఎం అభ్యర్థులు ఎక్కువ మరి. తెలంగాణ ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ నుంచి సీఎం అభ్యర్థులం మేమే అనే ప్రకటనలు కనీసం అరడజన్ మంది నేతల నుంచి వచ్చాయి. రేవంత్ రెడ్డి సీఎం రేసులో ఫ్రంట్ రన్నర్ గా ఉంటారు. ఆ తర్వాత దళిత కోటాలో మల్లు భట్టి విక్రమార్క్ కూడా ఉన్నారు. ఆయన పాదయాత్ర కూడా చేశారు. ఇక కోమటిరెడ్డి వెంకటరెడ్డి కూడా సోనియా గాంధీ తననే సీఎంను చేస్తారని కాంగ్రెస్ లో తన కంటే సీనియర్లు ఎవరూ లేరన్నారు. మరికొంత మంది నేతలు కూడా ఉన్నారు . ముఖ్యంగా కోమటిరెడ్డి వెంకటరెడ్డి ముఖ్యమం త్రి పదవి కోసం తాను చేయాల్సినదంతా చేస్తారు. ఇప్పుడు కాకపోతే ఇంకెప్పుడూ చాన్స్ రాదని ఆయనకు తెలుసు. భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తమకు ప్లాన్ బీ ఉందని ఆయన పరోక్షంగా చెబుతున్నారు. కేసీఆర్ మూడో సారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపడతారని ఆయన గట్టిగా చెబుతున్నారు. ఈ నమ్మకం వెనుక ఉన్న కారణం గెలిచే ఎమ్మెల్యేలు కాంగ్రెస్ వైపు నుంచి తమ వద్దకు వస్తారన్న నమ్మకమే కావొచ్చని అంచనా వేస్తున్నారు. బీఆర్ఎస్ పార్టీకి అన్ని ఎగ్జిట్ పోల్స్ లో కనీసం 40 నుంచి యాభై సీట్లు ఇచ్చారు. అంటే ప్రభుత్వ ఏర్పాటుకు మహా అయితే ఓ పది, పదిహేను స్థానాల లోటు ఏర్పడవచ్చు. తెలంగాణ అసెంబ్లీలో మొత్తం 119 సీట్లు ఉన్నాయి. సాధారణ మెజార్టీ రావాలంటే 60 అసెంబ్లీ స్థానాలు సాధించాల్సి ఉంటుంది. ఈ విషయంలో భారత రాష్ట్ర సమితికి ప్రత్యేకమైన అడ్వాంటేజ్ ఉంది. ఆ పార్టీకి 60 సీట్ల అక్కర్లేదు. 53 సీట్లు సాధిస్తే.. ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయగలుగుతుంది. ఎందుకంటే మజ్లిస్ పార్టీ బీఆర్ఎస్‌కు ఏకపక్షంగా మద్దతు పలుకుతుంది. అంటే బయట నుంచి కొంత మంది మద్దతు పొందితే ప్లాన్ బీ అమలు చేయవచ్చు. కాంగ్రెస్ పార్టీని అధికారం చేపట్టనివ్వకూడదన్నది బీజేపీ లక్ష్యం. అందు కోసం బీఆర్ఎస్ పార్టీతో కలవడానికి లేదా ఆ పార్టీకి ఏ రకంగా అయినా సహకరించడానికి సిద్ధంగా ఉంటుంది. బీజేపీకి కొన్ని ఎగ్జిట్ పోల్స్ పది వరకూ ఇచ్చాయి. కొన్ని నాలుగైదు సీట్లు ఇచ్చాయి. మజ్లిస్ కన్నా ఎక్కువ సీట్లు వస్తే బీఆర్ఎస్ తో కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయగలిగితే.. ఆ రెండు పార్టీలు కలిసే చాన్స్ ఉంటుంది. బీజేపీ ప్లాన్ కూడా అదే అని ఇప్పటికే ఓ క్లారిటీ ఉంది. మజ్లిస్, బీజేపీతో కలిసినా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయలేని సందర్భంలో బీఆర్ఎస్ ముందున్న ఒకే ఒక్క దారి కాంగ్రెస్ పార్టీని చీల్చడం. ఇప్పటికే రెండు సార్లు సీఎం కేసీఆర్ .. కాంగ్రెస్ ఎల్పీని బీఆర్ఎస్ లో విలీనం చేసుకున్నారు. అయితే అప్పట్లో కాంగ్రెస్ బలం పరిమితంగా ఉంది కాబట్టి అది సాధ్యమయింది. ఇప్పుడు సాధ్యమవుతుందా అంటే.. కాంగ్రెస్ లో రేవంత్ రెడ్డి వ్యతిరేకుల్ని చేరదీయడం ద్వారా సాధ్యమవుతుందని అంచనా వేస్తున్నారు. మరోవైపు ఫలితాల అనంతరం తీసుకునే చర్యలపై పర్యవేక్షణకు అధిష్ఠానం చిదంబరం, సుశీల్‌కుమార్ శిందే, సూర్జేవాలాను నియమించింది. వీరు ఆదివారం ఉదయం హైదరాబాద్‌కు రానున్నారు. కాంగ్రెస్ శాసనసభాపక్షం కార్యకలాపాల పరిశీలకులుగా డీకే శివకుమార్, కె.జె. జార్జ్, అజయ్‌కుమార్, దీపాదాస్ మున్షీ, మురళీధరన్‌లను పార్టీ నియమించింది తెలంగాణ రాజకీయాలు ఊహించని మలుపులు తిరుగుతున్నాయి. పోలింగ్ పూర్తయింది. అధిక ఎగ్జిట్ పోల్స్ కాంగ్రెస్ పార్టీకి ఎక్కువ సీట్లు ఇస్తున్నాయి. కానీ కొన్ని హంగ్ ను అంచనా వేస్తున్నాయి. అందుకే ఫలితాలు ఎలా వస్తే ఎలా స్పందించాలన్న దానిపై ముందుగానే అన్ని రాజకీయ పార్టీలు ప్లాన్ బీ రెడీ చేసుకుంటాయి. అదీ తేడా కొడితే ఏం చేయాలన్నదానిపై ప్లాన్ సీ కూడా రెడీ చేసుకుంటాయి. బీఆర్ఎస్‌కు ఓ ప్లాన్ ఉంది. బీఆర్ఎస్ వెనుక కావాలనుకుంటే.. బీజేపీ, మజ్లిస్ ఉంటాయి. మరి కాంగ్రెస్ కు ప్లాన్ బీ ఉందా ? సింపుల్ మెజార్టీ వస్తే కాంగ్రెస్ లో ముఖ్యమంత్రి అభ్యర్థులు సైలెంట్ గా ఉంటారా?

కాంగ్రెస్ పార్టీకి మెరుగైన ఫలితాలు వస్తాయన్న నమ్మకం ఏర్పడింది. కానీ 61 సీట్లు వస్తే కాంగ్రెస్ గెలిచినట్లే కానీ ఓడిపోవడానికి ఎక్కువ అవకాశం ఉంది. ఎందుకంటే కాంగ్రెస్‌లో సీఎం అభ్యర్థులు ఎక్కువ మరి. తెలంగాణ ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ నుంచి సీఎం అభ్యర్థులం మేమే అనే ప్రకటనలు కనీసం అరడజన్ మంది నేతల నుంచి వచ్చాయి. రేవంత్ రెడ్డి సీఎం రేసులో ఫ్రంట్ రన్నర్ గా ఉంటారు. ఆ తర్వాత దళిత కోటాలో మల్లు భట్టి విక్రమార్క్ కూడా ఉన్నారు. ఆయన పాదయాత్ర కూడా చేశారు. ఇక కోమటిరెడ్డి వెంకటరెడ్డి కూడా సోనియా గాంధీ తననే సీఎంను చేస్తారని కాంగ్రెస్ లో తన కంటే సీనియర్లు ఎవరూ లేరన్నారు. మరికొంత మంది నేతలు కూడా ఉన్నారు . ముఖ్యంగా కోమటిరెడ్డి వెంకటరెడ్డి ముఖ్యమంత్రి పదవి కోసం తాను చేయాల్సినదంతా చేస్తారు. ఇప్పుడు కాకపోతే ఇంకెప్పుడూ చాన్స్ రాదని ఆయనకు తెలుసు.

రేవంత్ రెడ్డి తెలంగాణ కాంగ్రెస్ బలోపేతం కావడంలో కీలక నేత. ఇప్పుడు మెజార్టీ వస్తే హైకమాండ్ కూడా .. ఆయనకే సీఎం పదవి ఇస్తుంది. పార్లమెంట్ ఎన్నికల్లో విజయం వారికి కీలకం. అయితే రేవంత్ రెడ్డి కింద మేము పని చేయడం ఏమిటి అన్న భావనలో కాంగ్రెస్ పార్టీ సీనియర్లు ఉంటారు. ముఖ్యంగా కోమటిరెడ్డి అదే భావనను చాలా సార్లు వ్యక్తం చేశారు. తానే కాంగ్రెస్ పార్టీలో సీనియ ర్ నని.. తనను కాదని ఎవరికీ సీఎం పదవి ఇచ్చే అవకాశం లేదంటున్నారు. అలా కాదంటే.. తనతో ఉన్న ఆరేడుగురు ఎమ్మెల్యేతో ఆయన తన దారి తాను చూసుకోవచ్చు. ఇతర సీనియర్ల పరిస్థితి కూడా అదే కావొచ్చు. అందకే తెలంగాణ ఫలితాల్లో సాధారణ మెజార్టీ వచ్చినా అసలు పరీక్ష కాంగ్రెస్ పార్టీకే ఎదురవుతుంది. తెలంగాణ ప్రజలు ఇప్పటి వరకూ అస్పష్టమైన తీర్పు ఇవ్వలేదు. ఈ సారి కూడా అలాగే తీర్పు ఇచ్చినా కాంగ్రెస్ లో గెలిచే వారిపైనే సందేహాలు ఉన్నాయి. దీనికి గత చరిత్రే కారణం అని చెప్పవచ్చు.

**సీఎం అభ్యర్థిపై బెట్టింగులు షురూ**

తెలంగాణలో కౌన్ బనేగా సీఎం అంటూ జోరుగా బెట్టింగ్ లు కూడా జరుగుతున్నాయి. అందరి చూపు గెలుపు ఎవరన్నది.. అనే దానిపైనే ఉంది.. ఈ క్రమంలో మళ్లీ క్యాంప్ రాజకీయాలు తెరపైకి వస్తాయని రాజకీయ వర్గాల్లో టాక్ వినిపిస్తోంది.. బీఆర్ఎస్, కాంగ్రెస్ మధ్య టఫ్ ఫైట్ ఉందని ఎగ్జిట్ పోల్స్ చెబుతున్న నేపథ్యంలో.. ఎవరికి వారు మళ్లీ క్యాంప్ రాజకీయాలు చేసే అవకాశముందని పలువురు పేర్కొంటున్నారు. ఇప్పటికే.. విమానాలు, హోటళ్లు బుక్ అయ్యాయని.. అభ్యర్థులకు అలర్ట్ కూడా వెళ్లినట్లు సామాజిక మాధ్యమాల్లో వార్తలు వెల్లువెత్తుతున్నాయి. కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ ఈ క్యాంపు వ్యవహారాలను చూసుకుంటున్నట్లు ప్రచారం జరుగుతోంది.దక్షిణాది రాష్ట్రాలకు క్యాంప్ రాజకీయాలు కొత్తేం కాదు.. పక్కనే ఉన్న కర్నాటక రాష్ట్రంలో కొన్నేళ్లుగా సర్వ సాధారణంగా మారాయి. మొన్నటికి మొన్న బీజేపీ-కాంగ్రెస్ పార్టీల మధ్య జరిగిన ఉత్కంఠ పోరులో కాంగ్రెస్ విజయం సాధించింది. ఆ తర్వాత కాంగ్రెస్ ఎమ్మెల్యేలను క్యాంపులకు తరలించారు. ఈ క్యాంపు రాజకీయం సీఎం అభ్యర్థిని ప్రకటించేంత వరకు ఇదే ఉత్కంఠ కొనసాగింది. గతంలోనూ వైస్రాయ్ హోటల్ ఉమ్మడి తెలుగు రాష్ట్రంలో క్యాంప్ పాలిటిక్స్‌కి వేదికయ్యింది. ఎగ్జిట్ పోల్స్ సరళిని చూసిన తర్వాత ఇలాంటి తరహా రాజకీయమే తెలంగాణలో జరుగుతుందని పలువురు రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

# స్వచ్ఛంద కార్యకర్తల సేవలు వెలకట్టలేనివి..!

ప్రపంచవ్యాప్తంగా మిలియన్ల స్వచ్ఛంద సంస్థలు, స్వచ్ఛంద సేవకులు తమ ఉత్తమ నైపుణ్యాలను, అపార విజ్ఞానాన్ని, అపూర్వ అనుభవాలను, అమూల్య సమయాన్ని వెచ్చించి మానవ జీవన సరళికి, సమగ్ర సమాజాభివృద్ధికి ఎంతగానో తపన పడుతున్నారు. విశ్వవ్యాప్తంగా విస్తరించి ఉన్న స్వచ్ఛంద కార్యకర్తల నిస్వార్థ సేవలను గుర్తించిన ఐరాస 1985లో తీసుకున్న నిర్ణయం ప్రకారం ప్రతి ఏట 05 డిసెంబర్‌న "అంతర్జాతీయ స్వచ్ఛంద సేవకుల దినం" పాటించనట ఆనవాయితీగా మారింది.

**అంతర్జాతీయ వాలంటీర్ల దినం-2023 నినాదం:**

ప్రపంచాభివృద్ధి లక్ష్యాల సాధనకు వాలంటీర్ల పాత్రను గమనించి వారి కృషిని ప్రోత్సహించడం, శాంతి స్థాపనలో వారి చేయూతను అందుకోవడానికి, స్వచ్ఛంద కార్యకర్తలను కృతజ్ఞతా భావంతో సత్కరించుకోవడానికి ఈ వేదికను వినియోగిస్తారు. ప్రపంచ మానవాళి ఎదుర్కొంటున్న పలు విపత్తులు, సంక్షోభాలు, సవాళ్ల సమయంలో వాలంటీర్ల సేవలు అనన్యసామాన్యమే కాదు అభినందనీయం కూడా. కరోనా విపత్తు కల్లోల సమయాన వైద్య సిబ్బంది, ప్రభుత్వ యంత్రాంగం, పారిశుధ్య సిబ్బంది, పోలీస్ యంత్రాంగం ప్రాణాలకు తెగించి విశ్వ మానవాళికి సేవలు అందించారు. అంతర్జాతీయ వాలంటీర్ల దినం-2023 నినాదంగా "సమిష్టి చర్యలు మహా శక్తివంతం (ది పవర్ ఆఫ్ కలెక్టివ్ ఆక్షన్)" అనే అంశాన్ని తీసుకున్నారు.

**అంతర్జాతీయ స్థాయి స్వచ్ఛంద సేవా సంస్థలు:**

ప్రపంచవ్యాప్తంగా 109 మిలియన్ల వాలంటీర్లు అనునిత్యం సేవలు అందిస్తూనే ఉన్నారు. ఐరాస వాలంటీర్లలో 51 శాతం మహిళలు, 29 శాతం యువత ఉన్నారు. సంక్షోభ సమయాలు, ప్రకృతి వైపరీత్యాలు, అత్యవసర వేళల్లో అందరి కన్న ముందు వాలంటీర్లు చేరి, తమ జీవితాలను పణంగా పెట్టి మానవీయతను ప్రదర్శించుట ప్రశంసనీయం. అంతర్జాతీయ రెడ్ క్రాస్, లయన్స్ క్లబ్బులు, రోటరీ క్లబ్బులు, పలు స్వచ్ఛంద సంస్థలు వెలకట్టలేని సేవలను అందిస్తున్నారు. పేదరికం వేళ్లూనిన భారత్ లాంటి దేశంలో ప్రభుత్వాల సహాయం అన్ని వర్గాల ప్రజలకు అర్హతను బట్టి అందడం లేదు. ఈ విషమ సమయాల్లో వాలంటీర్ల కృషి వాంఛనీయం, అత్యవసరమని నమ్మాలి. యువతలో నిస్వార్థ సేవాభావాన్ని జాగృతం చేయడానికి యన్‌సిసి, యన్‌యస్‌యస్ లాంటి విభాగాలు కృషి చేస్తున్నాయి. అంతర్జాతీయ



వాలంటీర్ల దినం వేదికగా కార్యకర్తలను సన్మానించడం, వారి సేవలను గుర్తించడం, యంజీఓలతో కలిసి సేవలు చేయడం, వాలంటీర్ వ్యవస్థలకు చేయూత ఇవ్వడం చేయాలి. ఈ వేదికగా ర్యాలీలు, ప్రదర్శనలు, పరెడ్లు, రక్తదాన శిబిరాలు, సదస్సులు, నిధుల సేకరణ, కార్యశాలలు, విద్యా సంస్థల్లో యువతతో సేవా కార్యక్రమాలను నిర్వహించడం, యంజీఓలను కొనియాడడం లాంటి కార్యక్రమాలు చేయాలి.

**సర్వప్రాణి సేవయే మాధవ సేవ:**

ఇతరులకు సేవ చేస్తూ మన మానవీతను ప్రదర్శిద్దాం. స్వచ్ఛంద సేవకులను సమయం దొరుకుతుంది. మన జత చేతుల్లో ఒకటి మన కోసం, మరోటి సమాజం కోసం అని నమ్మాలి. మన నిత్యజీవితంలో ఇతరులకు ఎంత సమయం వెచ్చిస్తున్నామనే విషయాన్ని గుర్తించాలి. సర్వప్రాణి సేవలో దైవత్వాన్ని దర్శిద్దాం. నవ్వుతూ ఉందాం, నవ్వులను పంచుదాం అనే నినాదాన్ని జీవన సూత్రంగా తీసుకుందాం. వాలంటీర్ల సేవలకు ఖరీదు కట్టలేం, అవి అమూల్యమైనవి. ప్రతి చిన్న చేయూత ప్రపంచ శాంతికి తోడవుతుంది. మాట్లాడే పెదవుల కన్న చేయూతనిచ్చే చేతులే మిన్నయని మరువరాదు. మన జీవితాలు మన కోసమే కాదు, మన సమాజం కోసం కూడా అని నమ్మాలి. విద్యార్థుల్లో స్వచ్ఛంద సేవల పట్ల అవగాహన పెంచుదాం. అత్యవసర సమయంలో గుక్కెడు నీళ్లు కూడా ప్రాణాలను నిలుపుతాయి.

బిందువు, బిందువు కలిస్తేనే మహా సముద్రం అవుతుంది. చిన్న చిన్ని సేవలే పెద్ద మార్పులకు పుణాది అని తెలుసుకోవాలి. మనందరం టైమ్, టాలెంట్, ట్రెజర్లను కొంత సమాజ హితానికి వెచ్చిద్దాం. ఐరాస సుస్థిరాభివృద్ధి లక్ష్యాలు-2030 సాధనకు స్వచ్ఛంద సేవకులుగా మారి సుందర ప్రపంచాన్ని నిర్మాణంలో మనదైన పాత్రను నిర్వహిద్దాం. స్వార్థమే తెలియని రేపటి శాంతియుత సమాజాన్ని స్థాపిద్దాం.

డా: బుర్ర మధుసూదన్ రెడ్డి
9949700037

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :
suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society Opp: Hi-Tech City, Hyderabad - 500 072.






# నెగటివ్ ఆలోచనలు మానాలి



● పార్లమెంట్‌లో నిర్మాణాత్మక చర్చ జరగాలి ● ప్రతిపక్షాలకు ప్రధాని మోడీ హితవు ● మూడు రాష్ట్రాల్లో బీజేపీ గెలుపుపై తొలిసారి స్పందించిన ప్రధాని మోడీ ● బీజేపీ విజయం హర్షణీయం

న్యూఢిల్లీ : దేశ వ్యాప్తంగా నాలుగు రాష్ట్రాల్లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపై ప్రధాని నరేంద్ర మోడీ సోమవారం మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. మొత్తం నాలుగింట మూడు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ (బీజేపీ) గెలవడంపై ప్రధాని మోడీ హర్షం వ్యక్తం చేశారు. ప్రజలు బీజేపీ సుపరిపాలనకు వోటు వేశారని మోడీ అన్నారు. మూడు రాష్ట్రాల్లో విజయం సాధించడం బీజేపీ క్యాడర్‌లో కొత్త ఉత్సాహం కలిగించిందని ఆయన తెలిపారు. పార్లమెంట్ శీతాకాల సమావేశాలు ప్రారంభానికి ముందు మీడియాతో మాట్లాడిన సందర్భంలో ప్రధాని మోడీ ప్రతిపక్షానికి హితోక్తులు పలికారు. 'కొత్త పార్లమెంట్‌లో నిర్మాణాత్మక, అర్థవంతమైన చర్చ జరగాలి. దానికి ప్రతిపక్షం సహకరించాలి' అని ఆయన కోరారు. కొన్ని కీలక బిల్లులు ప్రవేశ పెట్టే అవకాశం ఉన్నట్లు మోడీ తెలిపారు. ప్రతిపక్షాలు నెగటివ్‌గా ఆలోచించడం మానేయాలని ప్రధాని సూచించారు. నాలుగు రాష్ట్రాల ఎన్నికల ఫలితాల తరువాత జరగనున్న పార్లమెంట్ సమావేశాలు కావడంతో దేశ వ్యాప్తంగా ఆసక్తికరంగా నెలకొంది. పార్లమెంట్ శీతాకాల సమావేశాల నిర్వహణపై గతంలో అఖిల పక్ష భేటీకి కేంద్రం పిలుపు ఇచ్చిన సంగతి విదితమే. అన్ని పార్టీల పార్లమెంట్ సభ్యులను సమావేశానికి రావాలని ఆహ్వానించింది. ఈ సెషన్‌లో పలు కీలక బిల్లులను పార్లమెంట్‌లో ప్రవేశపెట్టాలనుకుంటోంది బీజేపీ ప్రభుత్వం. ఉదయం 10 గంటలకు సభ ప్రారంభమైంది. ముందుగా సభలోని సభ్యులు అందరూ మూడు రాష్ట్రాల్లో బీజేపీ గెలవడంపై మోడీకి శుభాకాంక్షలు తెలిపారు. ప్రస్తుతం 37 బిల్లులు పెండింగ్‌లో ఉండగా, కొత్తగా ఏడు బిల్లులను ప్రభుత్వం ప్రవేశపెట్టబోతోంది. అలాగే, భారతీయ శిక్షా స్మృతి, నేర శిక్షా స్మృతి, సాక్ష్యాధారాల చట్టాల స్థానంలో కొత్త బిల్లులను సభ ముందు ప్రభుత్వం ఉంచనున్నది. చీఫ్ ఎలక్షన్ కమిషనర్, ఎలక్షన్ కమిషనర్ల నియామక బిల్లునూ ప్రభుత్వం ప్రవేశపెట్టే అవకాశం ఉంది. ఈసారి శీతాకాల సమావేశాలు వాడిగా వేడిగా జరుగుతాయని చెప్పాలి. దీనిపై ప్రతిపక్షాలు ఏవిధంగా స్పందిస్తాయో కూడా వేచి చూడాలి.

# మిజోరాంలో మాజీ ఐపీఎస్ అధికారి పార్టీ జడ్‌పీఎం క్లీన్ స్వీప్

● సీఎం సహా మంత్రులు ఓటమి ● మిజోరాం ఎన్నికల్లో అధికార ఎంఎన్‌ఎఫ్‌కు పరాభవం
● జోరామ్ పీపుల్స్ మూవ్‌మెంట్ పార్టీ విజయం ● బీజేపీ, కాంగ్రెస్ పార్టీలను దూరం పెట్టిన ప్రజలు

ఐజ్వాల్ : ఈశాన్య రాష్ట్రం మిజోరాం అసెంబ్లీ ఎన్నికల్లో జోరామ్ పీపుల్స్ మూవ్‌మెంట్ (జడ్‌పీఎం) విజయం సాధించింది. మొత్తం 40 స్థానాలు ఉన్న మిజోరాంలో ఆ పార్టీ 27 స్థానాల్లో గెలుపొందింది. అధికార మిజో నేషనల్ ఫ్రంట్ (ఎంఎన్‌ఎఫ్) కేవలం 10 సీట్లకే పరిమితమైంది. ఐదు సంవత్సరాల క్రితం వరకు అధికారంలో ఉన్న కాంగ్రెస్ పరిస్థితి మరీ అధ్వానంగా మారింది. కాంగ్రెస్ కేవలం ఒక్క సీటుతోనే సరిపెట్టుకోవడం గమనార్హం. 2018 వరకు ఆ రాష్ట్రంలో కాంగ్రెస్, మిజో నేషనల్ ఫ్రంట్ మధ్యే ప్రధానంగా పోటీ సాగింది. 1989 నుంచి అధికారంలో ఉన్న పార్టీకే పట్టం కట్టే ఆనవాయితీ కొనసాగుతుండగా, ఈసారి మాత్రం వోటర్లు మార్పు కోరుకున్నారు. వరుసగా రెండవ సారి అధికారంలోకి వస్తామని ధీమాగా ఉన్న ఎంఎన్‌ఎఫ్‌కు జడ్‌పీఎం షాక్ ఇచ్చింది.

ఐజ్వాల్ ఈస్ట్-1 నుంచి బరిలో నిలిచిన ముఖ్యమంత్రి, ఎంఎన్‌ఎఫ్ చీఫ్ జోరాంతంగ ఓటమి చవి చూడగా, ఆయన క్యాబినెట్‌లోని పలువురు మంత్రులు ఓడిపోయారు. ఐదు రాష్ట్రాల ఎన్నికల్లో భాగంగా అక్కడ నవంబర్ 7న పోలింగ్ పూర్తి కాగా, 80 శాతానికి పైగానే వోటింగ్ నమోదైంది. మిగతా నాలుగు రాష్ట్రాలతో పాటు ఆదివారమే మిజోరాంలో వోట్ల లెక్కింపు జరగవలసి ఉంది. క్రైస్తవులు అధికంగా ఉన్న మిజోరాంలో ఆదివారానికి ఎంతో ప్రాముఖ్యత ఉంది కనుక కౌంటింగ్ తేదీ మార్చాలని రాజకీయ పార్టీలు, పౌర సంఘాలు కోరాయి. దాంతో ఎలక్షన్ కమిషన్ సోమవారానికి వాయిదా వేసింది. మాజీ ఐపీఎస్ అధికారి లాల్దుహోమా నేతృత్వంలో జడ్‌పిఎం 1987లో మిజోరాం రాష్ట్ర హోదా పొందినప్పటి నుంచి అధికారంలో ఉన్న ఎంఎన్‌ఎఫ్, కాంగ్రెస్ వైఫల్యాలతో ప్రజలు విసిగిపోయారని, తాము అధికారంలోకి వస్తే మార్పు తీసుకువస్తామని ఎన్నికల్లో వాగ్దానం చేసింది.




'మార్పు కోరుకునే మిజోరాం యువకులు మాకు పెద్ద సంఖ్యలో వోటు వేశారు. బీజేపీ నేతృత్వంలోని ఎన్‌డీఏలో భాగమైనందున ఎంఎన్‌ఎఫ్‌కు వ్యతిరేకంగా కూడా వోటు వేశారు. క్రైస్తవులు మెజారిటీగా ఉన్న మిజోరాలో బీజేపీని ముప్పుగా చూస్తారు' అని ఫలితాల తరువాత జడ్‌పీఎం నాయకుడు ఒకరు వ్యాఖ్యానించారు. జోరామ్ పీపుల్స్ మూవ్‌మెంట్ పార్టీని నడిపిస్తున్న 74 ఏళ్ల లాల్ దహోమా మాజీ ఐపీఎస్, గోవాలో కెరీర్ ప్రారంభించిన దహోమా నాటి ప్రధాని ఇందిరా గాంధీ భద్రతా ఇన్‌చార్జ్‌గా విధులు నిర్వర్తించారు. ఆ తరువాత స్వచ్ఛంద పదవీవిరమణ చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆ పార్టీ తరఫున 1984 ఎన్నికల్లో విజయం సాధించి పార్లమెంట్‌లో అడుగు పెట్టారు. అనంతరం కాంగ్రెస్‌ను వీడి దేశంలో ఫిరాయింపుల నిరోధక చట్టంపై డిశ్చార్జ్ అయిన మొదటి ఎంపీగా నిలిచారు. 2017లో జోరామ్ నేషనలిస్ట్ పార్టీ స్థాపించి జోరామ్ పీపుల్స్ మూవ్‌మెంట్ కూటమిలో చేరారు. 2018 ఎన్నికల్లో కూటమి అభ్యర్థులు స్వతంత్రులుగా పోటీ చేయగా విజయం మాత్రం ఎంఎన్‌ఎఫ్‌ను వరించింది. లాల్దుహోమా ప్రస్తుత ఎన్నికల్లో తన పార్టీని అధికారం దిశగా నడిపించారు.

# మరో ప్రతిష్ఠాత్మక ప్రయోగానికి సిద్ధమైన ఇస్రో

## ప్రపంచంలోనే రెండో మిషన్



● ఎక్స్-కిరణాల అధ్యయనానికి ఇస్రో ప్రయోగం ● 28న చేపట్టనున్న ఎక్సోపో శాట్ ● తోకచుక్కలు,ఖగోళ పదార్థాల గురించి స్టడీ

బెంగళూరు : భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) ఎక్స్-కిరణాల అధ్యయనానికి మొదటిసారి పొలారిమెట్రీ మిషన్‌ను చేపడుతోంది. ఈ నెల 28న ఈ ప్రయోగాన్ని నిర్వహించనున్నట్టు ఇస్రో శాస్త్రవేత్తలు వెల్లడించారు. తీవ్రమైన ఎక్స్-కిరణాల మూలాల పోలరైజేషన్ అధ్యయనమే లక్ష్యంగా ఈ మిషన్ చేపడుతున్నట్లు వారు తెలిపారు. 'తీవ్రమైన ఎక్స్-కిరణాల మూలాల ధ్రువణాన్ని పరిశోధించే లక్ష్యంతో భారత్ మొదటి ఎక్స్-రే పొలారిమీటర్ ఉపగ్రహ (ఎక్సోపో శాట్) ప్రయోగానికి సిద్ధమైంది. భారత్‌లో అంతరిక్ష-ఆధారిత ఎక్స్-రే ఆస్ట్రానమీ స్థాపించాం. ప్రధానంగా ఇమేజింగ్, టైమ్-డొమైన్ అధ్యయనం, స్పెక్ట్రోస్కోపీపై ఇది దృష్టి సారిస్తుంది. ఈ రాబోయే మిషన్ ఒక ముఖ్యమైన విలువను సూచిస్తుంది' అని ఇస్రో ఒక ప్రకటనలో తెలిపింది.

'కాంతి ధ్రువణాన్ని కొలిచే ఎక్స్-పోశాట్ అనేది భారత్ మొదటి, ప్రపంచంలో రెండవ అంతరిక్ష మిషన్. పొలారిమెట్రీ అనేది ఖగోళ శాస్త్రవేత్తలు ఖగోళ వస్తువుల గురించి, తోకచుక్కల నుంచి సుదూర గెలాక్సీల వరకు సమాచారాన్ని ఊహించడానికి అనుమతించే శక్తిమంతమైన సాధనం. ఈ మిషన్ ప్రత్యేకమైనది, కీలకమైంది ఎందుకంటే సవాల్‌తో కూడుకున్న బ్లాక్ హోల్స్, న్యూట్రాన్ స్టార్స్, యాక్టివ్ గెలాక్సీ న్యూక్లియైలు, పల్సర్ విండ్ నెబ్యుల వంటి వివిధ ఖగోళ మూలాల ఉద్గారాలను అర్థం చేసుకోవడానికి, కొలవడానికి సహాయపడుతుంది' అని ఇస్రో శాస్త్రవేత్తలు తెలిపారు. ఇటువంటి ఉద్గారాలను ఎక్కువగా స్పెక్ట్రోస్కోప్ ఉపయోగించి వాటి దూరం ప్రయాణానిక పట్టే సమయం అధ్యయనం ద్వారా ట్రాక్ చేస్తారు. భూకక్ష్యకు సుమారు 650 కిమీ ఎత్తులో ఉన్న సూర్యుడికి సంబంధం లేని సమకాలిక కక్ష్య నుంచి అధ్యయనం చేసేలా ఎక్స్‌పోశాట్ స్పేస్‌క్రాఫ్ట్‌ను రూపొందించారు. దాదాపు ఆరు డిగ్రీల తక్కువ వంపు కలిగిన రెండు సైంటిఫిక్ పేలోడ్‌లను ఇది మోసుకువెళ్లనుందని మిషన్ డాక్యుమెంట్‌లో ఇస్రో తెలియజేసింది. 'ఎక్సోపో శాట్ మిషన్ తన రెండు పేలోడ్‌ల ద్వారా ప్రకాశమంతమైన ఎక్స్- కిరణాల మూలాల టెంపోరల్, స్పెక్ట్రల్, పోలరైజేషన్ లక్షణాలను ఏక కాలంలో అధ్యయనం చేయగలదు.

మిషన్ లక్ష్యాలలో ఎక్స్-రే మూలాల నుంచి వెలువడే 8-30 కేవీ బ్యాండ్‌లో ఎక్స్- కిరణాల ధ్రువణాన్ని కొలవడం; 0.8-15 కేవీ బ్యాండ్‌లోని కాస్మిక్ ఎక్స్-కిరణాల మూలాల దీర్ఘ కాలిక స్పెక్ట్రల్, టెంపోరల్ అధ్యయనాలు.. దాదాపు ఐదు సంవత్సరాల పాటు సేవలు అందించేలా దీనిని రూపొందించారు. పేలోడ్‌లు గ్రహణ కాలంలో భూమి నీడ ద్వారా ప్రయాణించే సమయంలో ఎక్స్-కిరణాల మూలాలను గమనిస్తాయి' అని ఇస్రో తెలిపింది. పేలోడ్‌ను ఇస్రో మద్దతుతో బెంగళూరులోని రామన్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (ఆర్‌ఆర్‌ఐ) అభివృద్ధి చేయగా, ఎక్సోపో శాట్ పేలోడ్‌ను ఇస్రోకు చెందిన యూఆర్ రావు శాటిలైట్ సెంటర్ (యుఆర్‌ఎస్‌సి) అభివృద్ధి చేసింది.

# 'మిచౌంగ్' తుపాను ధాటికి వణికిపోతున్న చెన్నై

● ప్రజలు ఎవరూ బయటికి రావద్దని హెచ్చరిక ● బంగాళాఖాతంలో మిగ్జామ్ తుపాను
● మరింత బలపడిన వైనం ● చెన్నైకి తూర్పు ఈశాన్యంగా 90 కిమీ దూరంలో తుపాను
● నిన్న ఉదయానికి చెన్నైలో 34 సెంమీ వర్షపాతం నమోదు ● చెన్నై నగరం జలమయం

చెన్నై : నైరుతి బంగాళాఖాతాన్ని ఆనుకుని పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో ఏర్పడిన 'మిచౌంగ్' తుపాను తమిళనాడుపై తీవ్ర ప్రభావం చూపుతోంది. ముఖ్యంగా చెన్నై నగరాన్ని అతలాకుతలం చేస్తోంది. ఆదివారం నుంచి కురుస్తున్న భారీ వర్షాలతో నగరం మొత్తం జలమయం అయింది. స్కూళ్లు, కార్యాలయాలు మూతపడ్డాయి. విమాన సర్వీసులు నిలిపివేశారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను అధికారులు సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు. కొన్ని భవన సముదాయాల నడుమ పార్క్ చేసిన కార్లు నీటి ప్రవాహంలో కొట్టుకుని పోతున్న దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. చాలా ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోగా, తాము గత 24 గంటలుగా అంధకారంలో మగ్గుతున్నామని ప్రజలు చెబుతున్నారు. ఈ పరిస్థితుల నేపథ్యంలో తమిళనాడు ప్రభుత్వం చెన్నై, చెంగల్పట్టు, తిరువళ్లూర్, కాంచీపురం జిల్లాల్లో పబ్లిక్ హాలీడే ప్రకటించింది. ఆ నాలుగు జిల్లాల్లో కుండపోత వర్షాలు కురిసే అవకాశం ఉందని తమిళనాడు సీఎస్ శివ్‌దాస్ మీనా సూచించారు.

ఆ నాలుగు జిల్లాల్లో అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, ప్రైవేట్ కార్యాలయాలు, బ్యాంకులు, ఆర్థిక సంస్థలు మూసివేయాలని సీఎస్ ఆదేశించారు. విపత్తు నిర్వహణ, సహాయక చర్యలతో సంబంధం ఉండే అన్ని అత్యవసర సర్వీసులు, హోటళ్లు, రెస్టారెంట్లు సాధారణ కార్యకలాపాలు కొనసాగించుకోవచ్చని సూచించారు. సోమవారం ఉదయానికి 34 సెంమీ వర్షపాతం నమోదైన నేపథ్యంలో చెన్నై ప్రజలు బయటికి రావద్దని నగరపాలక వర్గాలు విజ్ఞప్తి చేశాయి.



# తిరుమలలో ఎడతెరిపిలేని వర్షం



● ఘాట్ రోడ్డులో అప్రమత్తం ● నిండుకుండల్లా జలాశయాలు

తిరుమల మేజర్ న్యూస్: మీ చౌగ్ తుఫాన్ ప్రభావితంతో తిరుమలలో గత మూడు రోజులుగా విస్తారంగా ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం కురుస్తున్నది. శ్రీవారి దర్శనార్థం విచ్చేసి భక్తుల సంఖ్య తక్కువగా ఉన్నది. భక్తులకు సులభంగా వసతి, దర్శనం లభ్యం అవుతున్నది. ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తుండడంతో భక్తులు తడిసి ముద్దవుతున్నారు. తిరుమలలోని లోతట్టు ప్రాంతాలన్నీ జలమయమయ్యాయి. ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని సంబంధిత అధికారులకు జే ఈ ఓ వీరబ్రహ్మం ఆదేశాలు జారీ చేశారు. దీంతో తిరుమలలో 5 జలాశయాలు సమృద్ధిగా చేరి నిండుకుండల్లా మారింది. మరో రెండు రోజులు పాటు ఇదే విధంగా వర్షాలు కురిస్తే ప్రధాన జలాశయాల్లోని డ్యాములన్ని గేట్లు ఎత్తి దశగా ప్రణాళిక టీటీడీ నీటి విభాగవు శాఖ అధికారులు రూపొందించుకుంటున్నారు. జలకళలతో అలరారుతున్న సప్తగిరులు... కొండపై ప్రధాన జలాశయాల్లోని నీటి నిల్వలు గోగర్భ డ్యాంలో పూర్తి స్థాయిలో నీరు చేరింది ఏ సమయంలోనైనా గేట్లు తెరచి నీటిని లోతట్టు ప్రాంతానికి విడుదల చేయనున్నట్లు టిటిడి నీటి విభాగవు శాఖ అధికారులు తెలిపారు. గోగర్భం డ్యాం పూర్తి స్థాయి నీటి మట్టం 2894 అడుగులకు గాను 2887 అడుగులకు మేర నీళ్ళు చేరుకుంది పాపవినాశనం డ్యాం పూర్తి స్థాయి నీటి మట్టం 697.14 మీటర్లు కాగా ఇప్పటికే 693.60 కు నీళ్లు ప్రవాహంలో వస్తున్నది. ఆకాశగంగ పూర్తి స్థాయి నీటి మట్టం 865 మీటర్లకు గాను 859.80 ఇప్పటివరకు నీళ్లు చేరింది ఈ రాత్రికి సంపూర్ణ స్థాయిలో డ్యాం లోకి నీరు చేరుకుని పొంగిపొర్లనున్నాయి. కుమార దారా పూర్తి సామర్థ్యం 898.24 మీటర్లు కాగా 896.20 మీటర్ల వరకు నీరు చేరిందిపసువు దారా డ్యాం సామర్థ్యం 898.28 కు గాను ఇప్పటికే 895.90 మీటర్లకు చేరుకున్న వర్షపు నీటితో జలకలగా మారింది.

### రెండు ఘాట్ రోడ్లలో ద్విచక్ర వాహనాలకు ఉదయం 6 నుంచి రాత్ర 8 వరకు అనుమతి

తుఫాను వలన ప్రస్తుతం కురుస్తున్న వర్షాల కారణంగా రెండు ఘాట్ రోడ్లలో పొగ మంచు దట్టంగా ఉన్నది. దీనివలన వాహన రాకపోకులకు అక్కడక్కడ అంతరాయం కలుగుతోంది. అంతేకాకుండా ద్విచక్ర వాహనదారులు తమ ముందున్న వాహనాలు సరిగా కనపడక ఇబ్బందులకు గురి అవుతున్నారు. తద్వారా వాహనాలు ప్రమాదాలకు గురి అయ్యే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో వర్షాలు తగ్గి సాధారణ స్థితి వచ్చేంతవరకు రెండు ఘాట్ రోడ్లలో ద్విచక్ర వాహనాలను ఉదయం 6 నుండి సాయంత్రం 8 వరకు మాత్రమే అనుమతించబడును.

# పార్లమెంట్, ఏపీకి ముందస్తు ఎన్నికలు

● ఫిబ్రవరిలోనే ఎన్నికలు ? ● ఢిల్లీ సంకేతాలు
● కలసి వచ్చేదెవరికి ? ● తెర మీదకు కొత్త లెక్కలు



న్యూఢిల్లీ : దేశ వ్యాప్తంగా అయిదు రాష్ట్రాల ఎన్నికలు పూర్తయ్యాయి. మూడు రాష్ట్రాల్లో భారతీయ జనతా పార్టీ (బీజేపీ) విజయం సాధించింది. దీనితో కీలక నిర్ణయం దిశగా పార్టీ అడుగులు వేస్తోంది. పార్లమెంట్‌కు ఏప్రిల్ – మేలో జరగవలసిన ఎన్నికలను ముందస్తుగా నిర్వహించే ఆలోచన చేస్తున్నట్లు సమాచారం. అదే జరిగితే పార్లమెంట్‌తో పాటు ఆంధ్ర ప్రదేశ్ అసెంబ్లీకి ఎన్నికలు జరగనున్నాయి. పార్లమెంట్‌తో ఏపీ ఎన్నికలు ఉంటాయని ఇప్పటికే సజ్జల స్పష్టత ఇచ్చారు. దీంతో రాజకీయంగా ఉత్కంఠ మొదలైంది. తాజాగా జరిగిన అయిదు రాష్ట్రాల ఎన్నికల్లో బీజేపీ మూడు రాష్ట్రాల్లో గెలిచింది. గెలుపు జోష్‌లో ఉన్న బీజేపీ ఇక కేంద్రంలో అధికారం నిలబెట్టుకొనే వ్యూహాలకు పదును పెడుతోంది. ఈ జోష్ తగ్గక ముందే ఎన్నికలకు వెళ్లడం ద్వారా ప్రయోజనం ఉంటుందని భావిస్తోంది. తెలంగాణలోనూ గతం కంటే బీజేపీ పుంజుకుంది. కర్నాటకలో అసెంబ్లీ ఎన్నికల నాటి కంటే మెరుగైన స్థానంలో ఉన్నామని పార్టీ నేతలు చెబుతున్నారు. ఉత్తరాదిన దాదాపు కాంగ్రెస్ అడ్రస్ గల్లంతు అయింది. దక్షిణాదిన ప్రస్తుతం రెండు రాష్ట్రాల్లో కాంగ్రెస్ అధికారంలో ఉంది. ఈ లెక్కలు, మారుతున్న సమీకరణాల వేళ ముందస్తు దిశగా బీజేపీ అగ్ర నాయకత్వం అడుగులు వేస్తున్నట్లు సమాచారం అందుతోంది.

**ఒకేసారి ఎన్నికలు:** పార్లమెంట్ ఎన్నికలతో పాటుగానే ఏపీ అసెంబ్లీ ఎన్నికలు జరగవలసి ఉంది. దీనితో, మార్చిలో నోటిఫికేషన్ ఏప్రిల్ చివర్లో ఎన్నికలు ఉంటాయని ఏపీలోని ప్రధాన పార్టీల నేతలు అంచనా వేస్తున్నారు. కానీ, ఢిల్లీ కేంద్రంగా మారుతున్న లెక్కలతో ముందస్తుగానే ఫిబ్రవరి రెండవ వారంలోనే ఎన్నికలకు అవకాశం ఉందని ఢిల్లీ రాజకీయ వర్గాలలో ప్రచారం మొదలైంది. ఈ మధ్య కాలంలోనే వైసిపి ముఖ్య నేత సజ్జల సైతం పార్లమంట్ ఎన్నికలు ఎప్పుడు జరిగితే అప్పుడు ఏపీ ఎన్నికలు ఉంటాయని తేల్చి చెప్పారు. పార్లమెంట్‌కు షెడ్యూల్ ప్రకారమా లేక ముందస్తు జరుగుతాయా అనేది చూడవలసి ఉందని అన్నారు. దీని ద్వారా ఢిల్లీ నుంచి ముందస్తుపై సంకేతాలు ఉన్నట్లు పార్టీలో చర్చ జరిగింది. ఇక, ఇప్పుడు తాజాగా ఎన్నికలు జరిగిన రాష్ట్రాల ఫలితాల తరువాత బీజేపీ నాయకత్వం తాజా ఆలోచన ఏమిటనేది స్పష్టత వస్తోంది.

**ఎవరికి కలిసొచ్చేను:** ఏపీలో ముందస్తుగా ఎన్నికలు వస్తే ఎవరికి మేలు జరుగుతుందనేది చర్చగా మారుతోంది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి తన గెలుపుపై ఇప్పటికే ధీమాగా ఉన్నారు. సంక్షేమం తనను గెలిపిస్తుందనే నమ్మకంతో ఆయన ఉన్నారు. జగన్ ఇప్పటికే పార్టీ శ్రేణులను ప్రజల మధ్యకు పంపారు. టీడీపీ, జనసేన పొత్తు ఖరారు అయిన తరువాత భవిష్యత్ కార్యాచరణపై రెండు పార్టీల అధినేతలు మంతనాలు చేస్తున్నారు. తమతో బీజేపీ కలసి వస్తుందా లేదా అనేది రెండు పార్టీలకు ఇంకా స్పష్టత లేదు. బీజేపీ నిర్ణయం తరువాతే ఆ రెండు పార్టీలు స్పష్టమైన వైఖరితో ముందుకు వెళ్లే అవకాశం ఉంది. ఈ సమయంలోనే ముందస్తు ఎన్నికలపై ప్రచారం ప్రారంభం కావబంతో ఇప్పుడు రాజకీయంగా ఏపీలో సమీకరణాలు మారే అవకాశం కనిపిస్తోంది.

# 75 ఏళ్ల దేశ చరిత్రలో ఇదే మొదటిసారి : కిషన్ రెడ్డి

● తెలంగాణలో ఓటు బ్యాంకు 14 శాతానికి పెరిగిందన్న కేంద్రమంత్రి
● తెలంగాణ ప్రజల తీర్పును గౌరవిస్తున్నామని వ్యాఖ్య



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: కామారెడ్డి నియోజక వర్గంలో ముఖ్యమంత్రి కేసీఆర్ను, కాబోయే ముఖ్య మంత్రిగా ప్రచారంలో వున్న రేవంత్ రెడ్డిని తమ పార్టీ అభ్యర్థి కాటిపల్లి వెంకటరమణా రెడ్డి ఓడించారని, 75 ఏళ్ల దేశ రాజకీయ చరిత్రలో ఇది మొదటిసారి జరిగిందని, కాటిపల్లి జెయింట్ కిల్లర్గా మారి కేసీఆర్, రేవంత్ రెడ్డిలను ఓడించారని బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి అన్నారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ... కాటిపల్లికి శుభాకాంక్షలు తెలువుతున్నామన్నారు. మూడు రాష్ట్రాలలో బీజేపీ అద్భుత విజయం సాధించిందని, తెలంగాణలోనూ తమ ఓటు బ్యాంకు 14 శాతానికి పెరిగిందని గుర్తు చేశారు.అయితే, తాము అనుకున్న ఫలితాలు రాలేదన్నారు. జాతీయ నాయకత్వంతో సమీక్షించి లోపాలను సరిదిద్దుకుంటామని చెప్పారు. లోక్ సభ ఎన్నికల నాటికి తాము సమాయత్తమవుతామన్నారు. తెలంగాణ ప్రజల తీర్పును తాము గౌరవిస్తామన్నారు. కేసీఆర్, రేవంత్ రెడ్డిలను ఓడించి బీజేపీ, కాటిపల్లి చరిత్ర సృష్టించారన్నారు. తెలంగాణలో ఓటింగ్ శాతం పెరిగిన ఏకైక పార్టీ బీజేపీయే అన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పెద్ద ఎత్తున డబ్బులు ఖర్చు పెట్టి ఎన్నికల్లో లబ్ధి పొందే ప్రయత్నం చేశాయన్నారు.

# గుండెపోటుతో జడ్పీ చైర్మన్ మృతి

## కెసిఆర్ సంతాపం


తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్:బిఆర్ఎస్ పార్టీ జనగామ జిల్లా అధ్యక్షుడు, జిల్లా పరిషత్ చైర్మన్, పాగాల సంపత్ రెడ్డి గుండెపోటుతో హఠాన్మరణం చెందడం పట్ల బిఆర్ఎస్ పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ సీఎం కేసీఆర్ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేశారు. తెలంగాణ ఉద్యమంలో తొలినాళ్ల నుంచి తన వెంట నడిచిన యువ నేత సంపత్ రెడ్డి మరణం బాధాకరమని కేసీఆర్ అన్నారు.వారి కుటుంబ సభ్యులకు పార్టీ అండగా నిలుస్తుందని తెలిపారు. శోకంలో ఉన్న వారి కుటుంబ సభ్యులకు కేసీఆర్ తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

# శ్రీరంగం పీఠాధిపతికి టీటీడీ పెద్ద మర్యాద



తిరుమల మేజర్ న్యూస్: శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దర్శనార్థం శ్రీరంగం పీఠాధిపతి శ్రీమత్ ఆండవాన్ ఆశ్రమం శ్రీ వరాహ మహా దేశికన్ అండమాన్ కు ఆలయం వద్ద ఇస్తికపాల్ టీటీడీ వారు ఘన స్వాగతం పలికారు. అనంతరం స్వామివారిని దర్శించుకున్నారు దర్శనం ఆలయంలో ఆలయ మర్యాదలను పీఠాధిపతి కి అందజేశారు. ఈ కార్యక్రమంలో టిటిడి చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి, ముఖ్య భద్రతాధికారి నరసింహ కిషోర్, ఆలయ డిప్యూటీవో లోకనాథం, వేద పండితులు తదితరులు ఉన్నారు.

## బీసీ క్రీమీ లేయర్ ఆదాయ పరిమితిని పెంచండి





న్యూఢిల్లీ, సూర్య ప్రత్యేక ప్రతినిధి : బీసీల్లో క్రీమీ లేయర్ వార్షిక ఆదాయ పరిమితిని 8 లక్షల నుంచి 12 లక్షలకు పెంచాలని వైఎస్సార్సీపీ సభ్యులు వి.విజయసాయి రెడ్డి కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. రాజ్యసభ జీరో అవర్లో సోమవారం ఆయన ఈ అంశాన్ని ప్రస్తావిస్తూ పెరుగుతున్న ద్రవ్యోల్బణానికి అనుగుణంగా ప్రతి మూడేళ్ళకు ఒకసారి క్రీమీ లేయర్ ఆదాయ పరిమితి సవరణ క్రమం తప్పకుండా జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. చివరిసారిగా 2017లో బీసీ క్రీమీ లేయర్ ఆదాయ పరిమితిని 6 లక్షల నుంచి 8 లక్షలకు పెంచుతూ సవరణ జరిగింది. ఆ తర్వాత గడచిన ఆరేళ్ళుగా ఈ ఆదాయ పరిమితిలో ఎలాంటి సవరణ జరగలేదని ఆయన అన్నారు.


## ముగిసిన సీఎల్పీ

- శాసన సభా పక్ష నేత ఎంపికపై ఏకవాక్య తీర్మానం
- హైకమాండ్ నిర్ణయమే తమ నిర్ణయమని తెలిపిన కాంగ్రెస్ ఎమ్మెల్యేలు
- మీడియాకు వెల్లడించిన డీకే శివకుమార్

తెలంగాణ బ్యూరోప్రతినిధిః కాంగ్రెస్ శాసనసభా పక్ష నేతగా ఎవరు ఉండాలనే దానిపై హై కమాండ్ నిర్ణయమే తమ నిర్ణయమని కాంగ్రెస్ ఎమ్మెల్యేలు నిర్ణయించారు. ఈ మేరకు సీఎల్పీ సమావేశంలో ప్రవేశించిన ఏకవాక్య తీర్మానానికి ఏకగ్రీవ ఆమోదం తెలిపారు. టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన ఈ తీర్మానాన్ని భట్టి విక్రమార్క, సీతక్క, శ్రీధర్ బాబు, మరో ముగ్గురు ఎమ్మెల్యేలు బలపరిచారు. ఈ తీర్మానాన్ని హై కమాండ్‌కి తెలియచేసి హై కమాండ్ నిర్ణయం తెలియజేస్తామన్ని పరిశీలకుడిగా ఉన్న డీకే శివకుమార్ మీడియాకి తెలిపారు. తెలంగాణ ఎన్నికల్లో అప్పగించిన రాష్ట్ర ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేస్తూ తీర్మానాన్ని ఆమోదించామని డీకే శివ కుమార్ మీడియాకి వెల్లడించారు. సీఎల్పీ నేత ఎంపికపై ఎమ్మెల్యేల అభిప్రాయాన్ని తెలుసుకున్నామని, సీఎల్పీ ఎంపిక బాధ్యతను ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకు అప్పగించాలని ఎమ్మెల్యేలు చెప్పారని డీకే శివ కుమార్ వివరించారు. ఖర్గే నిర్ణయాన్ని శిరసావహిస్తామని ఎమ్మెల్యేలు తీర్మానంలో తెలిపినట్లు చెప్పారు.




# ఏపీలో 667 కోట్లతో డ్యామ్‌ల పునరుద్ధరణ

- రాజ్యసభలో విజయసాయి రెడ్డి ప్రశ్నకు కేంద్ర జలశక్తి శాఖ సహాయ మంత్రి బిశ్వేశ్వర్ తుడు జవాబు

న్యూఢిల్లీ, సూర్య ప్రత్యేక ప్రతినిధి : ప్రపంచ బ్యాంక్ ఆర్థిక సహకారంతో కేంద్ర ప్రభుత్వం తలపెట్టిన ఆనకట్టల పునరుద్ధరణ, అభివృద్ధి ప్రాజెక్ట్ (డ్యామ్ రీహాబిలిటేషన్ అండ్ ఇంప్రూవ్మెంట్ ప్రాజెక్ట్ - డ్రిప్) కింద ఆంధ్రప్రదేశ్లో 667 కోట్లతో 31 డామ్ల పునరుద్ధరణకు ఆమోదం తెలిపినట్లు కేంద్ర జలశక్తి శాఖ సహాయ మంత్రి బిశ్వేశ్వర్ తుడు వెల్లడించారు. రాజ్యసభలో సోమవారం వైఎస్సార్సీపీ సభ్యులు విజయసాయి రెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి రాతపూర్వకంగా బదులిస్తూ డ్రిప్ ఫేజ్ కింద శ్రీశైలం, సర్ ఆర్థర్ కాటన్ బ్యారేజ్, రావాడ రిజర్వాయర్, ఎర్ర కాలువ, ఏలేరు రిజర్వాయర్, పంపా రిజర్వాయర్. గుండ్లకమ్మ రిజర్వాయర్, రాళ్లపాడు ప్రాజెక్టు, సోమశిల రిజర్వాయర్, తమ్మిలేరు ప్రాజెక్టులు అలాగే డ్రిప్ ఫేజ్ కింద గొట్టా బ్యారేజీ, తాటిపూడి రిజర్వాయర్, కోనాం రిజర్వాయర్, ఆంధ్ర రిజర్వాయర్, పెద్దేరు రిజర్వాయర్, కొవ్వాడ కాలువ ప్రాజెక్టు, జీఎంటీ జల్లేరు రిజర్వాయర్, ఆవుకు రిజర్వాయర్, చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్, భైరవానితిప్ప ప్రాజెక్టు, వెలుగోడు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్, గాజులదిన్నె సంజీవయ్య సాగర్ ప్రాజెక్ట్, అలగనూరు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్, శ్రీ కోట్ల విజయభాస్కర రెడ్డి సుంకేసుల ప్రాజెక్టు, బ్రాహ్మణ సాగర్, వెలిగల్లు ప్రాజెక్టు, మైలవరం రిజర్వాయర్, చెన్నరాయస్వామి గుడి ప్రాజెక్టు, మిడ్



పెన్నార్ స్టేజ్ , పెన్నా అహోబిలం ప్రాజెక్టుల పునరుద్ధరణ, అభివృద్ధికి కేంద్రం ఆమోదం తెలిపిందని వివరించారు.

కేంద్రం ఆమోదించిన మొత్తం 31 ప్రాజెక్టుల్లో సర్ ఆర్థర్ కాటన్ బ్యారేజ్, శ్రీశైలం ప్రాజెక్టు, రైవాడ రిజర్వాయర్లకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం పునరుద్ధరణ ప్రణాళికలను రూపొందించి ఇప్పటికే ప్రపంచ బ్యాంకు ఆమోదం కోసం సెంట్రల్ వాటర్ కమిషన్కు సమర్పించినట్లు మంత్రి తెలిపారు. మిగిలిన ప్రాజెక్టులకు సంబంధించి ప్రాజెక్టు స్క్రీనింగ్ టెంప్లేట్స్ తయారు చేయాల్సి ఉందని అన్నారు. డ్రిప్ ప్రోగ్రాం కింద పునరుద్ధరణ కోసం డామ్లను ఎంపిక చేసే బాధ్యత ఆయా రాష్ట్రాలు, ప్రాజెక్టును అమలు చేసే ఏజన్సీలదేనని మంత్రి తెలిపారు. డ్రిప్ , ఫేజ్ కింద ప్రతిపాదించిన జాబితాలో చిత్తూరులోని రాయల చెరువును రాష్ట్ర ప్రభుత్వం చేర్చలేదని మంత్రి తెలిపారు. 2021 నవంబర్లో వచ్చిన తుఫాను కారణంగా రాయల చెరువు డామ్కు లీకేజీ ఏర్పడి, బండరాళ్లు జారిపడినట్లు ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం కేంద్రానికి సమాచారం అందించిందని అన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన పునర్నిర్మాణ పనులు చేపట్టి లీకేజీలను అరికట్టి తదుపరి నష్టాన్ని నివారించిందని అన్నారు. డామ్ దిగువన నివసిస్తున్న ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించి వారికి పునరావాసం కల్పించారని తెలిపారు. తదుపరి డామ్కు ఎటువంటి నష్టం జరగలేదని నిర్ధారించుకున్న అనంతరం స్థానికులు తిరిగి తమ నివాస ప్రాంతాలకు సురక్షితంగా తరలి వచ్చారని తెలిపారు. రాయల చెరువు డామ్కు సంబంధించి శాశ్వత పునర్నిర్మాణ పనులు చేపట్టాలని కోరుతూ 25.20 కోట్ల బడ్జెట్ తో ప్రణాళిక సిద్ధం చేసినట్లు ఏపీ ప్రభుత్వం తెలిపిందని అన్నారు.

# హస్తిన పిలుపు

- కాంగ్రెస్ నేతల ఢిల్లీ ప్రయాణం
- సీఎం పదవిపై కొనసాగుతున్న సస్పెన్స్
- సీఎం పదవిపై కొలిక్కిరాని కసరత్తు

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: తొలుత అంచనా వేసినట్టుగా తెలంగాణ కాంగ్రెస్ ముఖ్యమంత్రి పదవిపై సస్పెన్స్ కొనసాగుతున్నది. ముఖ్యమంత్రి ఎంపికలో హైడ్రామా కొనసాగుతోంది. టిపిసిసి అధ్యక్షుడిగా ఉన్న రేవంత్ రెడ్డి పేరు ఖరారైందనే ప్రచారం ముమ్మరంగా జరుగుతున్న వేళ అనూహ్య పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. డీకే శివకుమార్ తో సహా ముఖ్యనేతలను ఢిల్లీకి రావాలని పార్టీ నాయకత్వం సూచించింది. పార్టీ అధ్యక్షులు ఖర్గే సమక్షంలో కీలక భేటీ జరగనుంది. అందరితో సంప్రదింపుల తరువాతనే సీఎం అభ్యర్ధిని ప్రకటించే అవకాశం ఉంది. దీంతో, తెలంగాణ సీఎంగా చివరికి ఎవరికి అవకాశం దక్కుతుందనేది ఉత్కంఠ పెంచుతోంది. ఇప్పటికే తెలంగాణ ముఖ్యమంత్రి ఎంపిక విషయంలో సీన్ మారుతోంది. రేవంత్ పేరు ఖరారైనట్లు తొలుత రాష్ట్రంలోని పార్టీ నేతలకు సమాచారం అందింది. అటు అధికారికంగా నిర్ణయం ప్రకటించేందుకు సోనియా తో పార్టీ అధ్యక్షులు ఖర్గే,వేణుగోపాల్ సమావేశమయ్యారు. తెలంగాణలో సామాజిక సమీకరణాలు,సీనియర్లు డీకేతో పంచుకున్న అభిప్రాయాలు చర్చకు వచ్చాయి. రేవంత్ కు సీఎం పదవి ఇస్తే,పీసీసీ, మంత్రి పదవుల కేటాయింపు పైన చర్చ జరిగినట్లు విశ్వసనీయ సమాచారం. దీంతో సీఎం పదవి ఖరారు వేళ ముందుగా ఈ పదవుల పైన స్పష్టత ఇవ్వాలని నిర్ణయించారు. సీఎం ఖరారు నిర్ణయం వాయిదా వేసారు. వెంటనే ఢిల్లీకి రావాలని డీకే శివకుమార్ తో పాటుగా పార్టీ పరిశీలకులకు ఢిల్లీ హైకమాండ్ సమాచారం ఇచ్చింది.

కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్, పార్టీ పరిశీలకులు ఢిల్లీ వెళ్ళారు.సీఎ పదవి రేవంత్ కు ఇస్తే పీసీసీ చీఫ్ గా ఎస్సీ వర్గానికి చెందిన భట్టికి డిప్యూటీ సీఎంతో పాటుగా ఇవ్వాలనే ప్రతిపాదన తెర మీదకు వచ్చింది. బీజేపీ, బీఆర్ఎస్ ను ఆత్మరక్షణలోకి నెట్టేలా సామాజిక ప్రాధాన్యత ఉండాలనే చర్చ మొదలైంది. సీనియర్లు ఉత్తమ్, కోమటిరెడ్డి, దామోదర రాజనర్సింహ కు ఎలాంటి పదవులు ఇవ్వాలనేది ఇప్పుడు చర్చ సాగుతున్నట్లు తెలుస్తోంది. దీంతో పాటుగా మంత్రులుగా ఎవరికి ఏ శాఖ ఇవ్వాలనేది ఇప్పుడు కసరత్తులో కీలక చర్చగా మారింది. రేవంత్ కు సీఎం పదవి ఇస్తే సీనియర్ల నుంచి రానున్న రోజుల్లో ఎలాంటి సమస్యలు రాకుండా,సాఫీగా పాలన , పార్టీ వ్యవహారాలు కొనసాగాలని హైకమాండ్ కోరుకుంటోంది. త్వరలో లోక్ సభ ఎన్నికలు ఉండటంతో అందరి




ఆమోదంతో సీఎం పదవి తో సహా ఇతర పదవులను ఖరారు చేయాలని భావిస్తోంది.సీఎంగా రేవంత్ ప్రమాణ స్వీకారం ఉంటుందనేది సోమవార ఉదయం నుంచి ప్రచారం సాగింది. అధికారిక ప్రకటన పైన సస్పెన్స్ కొనసాగుతోంది. రేవంత్ మద్దతు దారులు మాత్రం ఖచ్చితంగా ముఖ్యమంత్రిగా రేవంత్ కే అవకాశం ఇస్తారని ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఇదే సమయంలో సీఎం రేసులో ఉన్న సీనియర్లు కూడా లాబీయింగ్ ముమ్మరం చేసారు. సమయం దొరకటంతో తమకు అనుకూలంగా మలచుకొనే ప్రయత్నాలు చేస్తున్నారు. దీంతో ఇప్పుడు కాంగ్రెస్ హైకమాండ్ సీఎంగా రేవంత్ పేరునే ప్రకటిస్తారా లేక కర్ణాటక తరహా ఫార్ములా అమలు చేస్తారా అనేది స్పష్టత రావాల్సి ఉంది. దీంతో, కొత్త సీఎంను ప్రకటించిన తరువాత ఈ నెల 6న లేదా 9న ప్రమాణ స్వీకారం ఉండే అవకాశం కనిపిస్తోంది.

# తెలంగాణ అంశాలపై రాజీ పడొద్దు

- అసెంబ్లీ వేదికగా ఎడతెగని పోరు
- పార్టీ ఎమ్మెల్యేలకు కేసీఆర్ దిశా నిర్దేశం
- పజా తీర్పును గౌరవిద్దాం అంటూ వ్యాఖ్య
- గెలిచిన ఎమ్మెల్యేలకు శుభాకాంక్షలు తెలిపిన కేసీఆర్
- తెలంగాణ భవన్ లో కేటీఆర్‌తో ఎమ్మెల్యేల భేటీ
- అక్కడి నుంచి నేరుగా ఎర్రవల్లి ఫామ్ హౌస్ ఎమ్మెల్యేల రాక

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్:: అసెంబ్లీ ఎన్నికల్లో భారత రాష్ట్ర సమితి పార్టీ పోరాడి ఓడిందని మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు పేర్కొన్నారు. పోరాడి సాధించుకున్న ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ప్రయోజనాల విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని స్పష్టం చేసినట్టు తెలిసింది. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఆ పార్టీ అధినేత చంద్రశేఖరరావును సోమవారం మర్యాదపూర్వకంగా ఎర్రవల్లి ఫామ్ హౌస్ లో కలిశారు. ఈ సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలిపిన కేసీఆర్ మాట్లాడుతూ అసెంబ్లీ వేదికగా తెలంగాణ సమస్యలను ప్రతిబింపజేయాలని దిశా నిర్దేశం చేశారని సమాచారం.ప్రజల తీర్పును గౌరవిస్తున్నామని అన్నారు. ఇది అనూహ్యమైన ఓటమి అని, పార్లమెంట్ ఎన్నికలను సవాల్ గా తీసుకుందామని ఎమ్మెల్యేలతో అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని సజావుగా పాలించడంలో కాంగ్రెస్ పార్టీ విఫలం అవుతుందని, మళ్లీ భారత రాష్ట్ర సమితి పార్టీని ఆదరిస్తారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన పార్టీ భవిష్యత్ కార్యాచరణ ,బలోపేతం ,తెలంగాణ సమస్యలు, కాంగ్రెస్ పార్టీ వ్యవహారాలు, ఇచ్చిన హామీలు వంటి అంశాలపై ఎమ్మెల్యేలతో చర్చించడం జరిగింది.



**కేటీఆర్‌తో ఎమ్మెల్యేల భేటీ**

తెలంగాణ భవన్లో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్తో ఎమ్మెల్యేలు సోమవారం భేటీ అయ్యారు. తెలంగాణ భవన్ వేదికగా పార్టీ కార్యకర్తలు జరుగుతాయని కేటీఆర్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. అనంతరం అక్కడి నుంచి ఎమ్మెల్యే లు ఎర్రవెల్లిలోని కేసీఆర్ ఫామ్ హౌస్కు చేరుకున్నారు. కేటీఆర్ తో భేటీ సందర్భంగా అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు, భవిష్యత్ కార్యాచరణపై చర్చించారు.

క్షేత్రస్థాయిలో పార్టీ పరిస్థితి, అనుభవాలపై సమావేశంలో చర్చించడం జరిగింది. కేటీఆర్ కూడా ఈ సందర్భంగా తన అభిప్రాయాలను వెల్లడించారు. ఎమ్మెల్యేలు ప్రజల సమస్యలు మరియు పార్టీ ప్రతిష్టతపై ప్రస్తావించడం జరిగింది. సమావేశంలో సబితా ఇంద్రారెడ్డి, శ్రీనివాస్ యాదవ్, మాగంటి గోపీనాథ్, అరికెపూడి గాంధీ, ముఠా గోపాల్, బండారి లక్ష్మారెడ్డి, దేవి రెడ్డి సుధీర్ రెడ్డి, మల్లారెడ్డి, చింత ప్రభాకర్ వంటి నేతలు పాల్గొన్నారు.

## ప్రతిపక్ష నేత ఎవరు..! కేసీఆరా.. కేటీఆరా.. లేక హరీశ్ రావా?

- విపక్ష నేతగా హరీష్ రావు లేదా కడియం శ్రీహరి
- కసరత్తు చేస్తున్న కేసీఆర్
- అపోజిషన్ లీడర్‌గా ఉండేందుకు కేటీఆర్ విముఖత?
- విపక్ష నేతగా కేసీఆర్ ఉండాలంటున్న ఎమ్మెల్యేలు

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేయనుంది. అయితే ప్రధాన ప్రతి పక్షం ఎవరో కూడా తేలిపోయింది. అయితే విపక్ష నేతగా ఎవరు ఉంటారనేదే ప్రశ్నగా మారింది. బీఆర్ఎస్ అదినేత కేసీఆర్ అసెంబ్లీ వచ్చి ప్రతిపక్ష నేత గా వ్యవహరించే పరిస్థితి కనిపించడం లేదు. కేసీఆర్ కాకుండా మిగిలింది హరీశ్ రావు, కేటీఆర్. కేటీఆర్ ముఖ్యమంత్రిగా గతంలో ప్రొజెక్ట్ కావడం వల్ల,ఇప్పుడు ఆయన ప్రధాన ప్రతిపక్షనేతగా వ్యవహరించే అవకాశం ఉంది. అయితే కేసీఆర్ మాత్రం అసెంబ్లీలో ప్రతిపక్ష నేతగా అదికార పక్ష సవాళ్లను దీటుగా ఎదుర్కొనేందుకు హరీష్ రావును ఎంపిక చేయాలనే ఆలోచనలో ఉన్నట్టు తెలిసింది. ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ లో టీఆర్ఎస్



శాసనసభాపక్ష నేతగా ఈటల రాజేందర్ వ్యవహరించారు. కానీ అధికారంలోకి రాగానే కేసీఆర్ సీఎం అయ్యారు. ఈ లెక్కన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడిగా ఉన్న కడియం శ్రీహరి ప్రతిపక్ష నేత ఎంపిక చేసే అవకాశం కూడా ఉందని ఊహాగానాలు వస్తున్నాయి. పార్టీ వ్యవహారాలతో నిత్యం బిజీగా ఉండాల్సినటువంటి నేపథ్యం మరియు వివిధ కార్యక్రమాలు కేటీఆర్ నిర్వహించనున్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో కేసీఆర్ సమూలమైన పాత్రను కేటీఆర్ నిర్వహిస్తూ పార్టీని ముందుకు నడిపించాల్సి ఉంది. ఫలితంగానే హరీష్ రావుకు ప్రతిపక్ష నాయకుడు పదవి ఇచ్చే దిశగా కసరత్తు జరుగుతున్నట్లు సమాచారం.మరోవైపు బీఆర్ఎస్ పార్టీ నుంచి కొత్తగా గెలిచిన ఎమ్మెల్యేలతో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలంగాణల భవన్ లో సోమవారం సమావేశం అయ్యారు.గెలుపోటములపై సుదీర్ఘంగా చర్చించారు. రాబోయే రోజుల్లో పార్టీ నిర్మాణం,చేపట్టాల్సిన కార్యక్రమాలపై ఎమ్మెల్యేలతో చర్చలు జరిపారు. ఆ తర్వాత ఎమ్మెల్యేలు ఎర్రవల్లిలోని కేసీఆర్ ఫామ్ హౌస్ కు వెళ్లారు. అక్కడ కేసీఆర్ తో సమావేశమయ్యారు. ప్రధాన ప్రతి పక్ష నేతగా కేటీఆర్ నే ఎంపిక చేయాలని ఎమ్మెల్యే ల నుంచి ఒత్తిడి వస్తున్నట్లు తెలుస్తోంది. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ 64 స్థానాల్లో విజయం సాధించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయనున్నారు.బీఆర్ఎస్ 39 స్థానాలు గెలుచుకోగా,బీజేపీ 8 చోట్ల, ఎంఐఎం 7 స్థానాలు, సీపీఐ ఒక సీటు గెలుచుకుంది. ఈసారి బీజేపీకి 7 సీట్లు అదనంగా వచ్చాయి.

### తెలంగాణ ఫలితాలను చూసి
## మైండ్ బ్లాంక్ అయింది

**తెలుగుదేశం పార్టీ శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి**



అమరావతి, సూర్య బ్యూరో ప్రతినిధి : తెలంగాణ ఫలితాలను చూసి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి మైండ్ బ్లాంక్ అయిందని తెలుగుదేశం పార్టీ శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి సెటైర్లు వేశారు. సోమవారం టీడీపీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ పక్క రాష్ట్రంలో జరిగిన పరిణామాలతో ముఖ్యమంత్రికి భయం మొదలైందన్నారు. మున్ముందు తనపరిస్థితి ఏమిటోననే భయంతోనే సీఎం జగన్రెడ్డి రాష్ట్రాన్ని తుపాన్ కమ్మేసినా బయటకు రావడం లేదని ఎద్దేవా చేశారు. ప్రచండ వేగంతో మిచాంగ్ తుఫాన్ రాష్ట్రాన్ని కమ్మేస్తుంటే రైతులు, మత్స్యకారులను ఆదుకోవాల్సిన బాధ్యత ముఖ్యమంత్రికి లేదా అని ప్రశ్నించారు. తాడేపల్లి ప్యాలెస్లో కూర్చున్న అభినవ నీరోచక్రవర్తి జగన్రెడ్డి అసమర్థతతో రైతులు తీవ్రంగా నష్టపోయే పరిస్థితి ఉందన్నారు. ముఖ్యమంత్రే విలాసాలు అనుభవిస్తూ ప్యాలెస్ దాటి బయటకు రాకపోతే ప్రజలను ఆదుకునేది ఎవరని నిలదీశారు. తుపాన్ వల్ల జరిగే ఆస్తి, ప్రాణ నష్టానికి ముఖ్యమంత్రే బాధ్యుడవుతాడని చెప్పారు. భారీ గాలులతో వరి, ఉద్యానవన పంటలు దెబ్బతింటాయని తెలిసినా ప్రభుత్వం ఎలాంటి ముందస్తు చర్యలు తీసుకోలేదని మండిపడ్డారు. కనీసం ధాన్యం తడవకుండా టార్పాలిన్లను కూడా రైతులకు ప్రభుత్వం ఇవ్వడం లేదన్నారు. అధికారులను జనంలోకి పంపి తగిన సహాయక చర్యలు చేపట్టడం లేదని తెలిపారు. మత్స్యకారుల్ని ఆదుకోవడానికి ఏ విధమైన చర్యలు తీసుకోలేదన్నారు. నిధులు విడుదల చేసి చేతులు దులువుకుంటే ప్రభుత్వం పని అయిపోయినట్టేనా అని ప్రశ్నించారు. రైతులు, వ్యవసాయం గురించి పట్టించుకోకుండా నాగార్జున సాగర్ డ్యామ్ పైకి పోలీసులను పంపి కావాలనే నాటకాలు ఆడారని గోరంట్ల బుచ్చయ్య చౌదరి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

### రైతులను ఆదుకోవడంలో
## జగన్ ప్రభుత్వం విఫలం


**మాజీ మంత్రి నక్కా ఆనందబాబు**



బాపట్ల, సూర్య బ్యూరో ప్రతినిధి : రైతులను ఆదుకోవడంలో జగన్ ప్రభుత్వం విఫలమైందని తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత, మాజీమంత్రి నక్కా ఆనందబాబు పేర్కొన్నారు. సోమవారం టీడీపీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ వేమూరులో దాదాపుగా లక్ష ఎకరాల్లో రైతులు వరిసాగు చేస్తున్నారని, వరి పైర్లు సాగు చివరి దశకు వచ్చి ధాన్యంతో నిండుగా ఉందని చెప్పారు. తుఫాను ప్రభావంతో పంటలు దెబ్బతినే ప్రమాదకర పరిస్థితి ఉందన్నారు. ఇప్పటికి ఈ ప్రాంతంలో దాదాపుగా 20శాతం మాత్రమే హార్వేస్టర్లతో కోతలు కోయించారని అన్నారు. ప్రభుత్వం రైతు భరోసా కేంద్రాలల్లో రైతులకు భరోసా మాత్రం కనిపించడంలేదన్నారు. తుపాను వస్తుందని ఏపీ ప్రభుత్వం హెచ్చరికలు చేయడం తప్ప ధాన్యం కొనుగోలు చేయడం లేదని మండిపడ్డారు. రైతుల కోసం ఏర్పాటు చేసిన వేమూరు వ్యవసాయ మార్కెట్ యార్డు ప్రైవేటు వ్యక్తులకు సిరులు కురిపిస్తుందని చెప్పారు. రైతులకు తుపాను సమయంలో ధాన్యం ఆరబోసుకునే పరిస్థితి కూడా మార్కెట్ యార్డులో లేదని ప్రభుత్వం వాటిని ఏర్పాటు చేసే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సూచించారు. తుపానుకు పంటలు దెబ్బతిని ధాన్యం నీటమునిగి రంగుమారే, మొలకలు వచ్చే పరిస్థితి ఉత్పన్నమయ్యే అవకాశం ఉందని చెప్పారు. ప్రభుత్వం గతంలో రంగుమారిన, మొక్క వచ్చిన కొనుగోలు చేస్తామని గొప్పగా ప్రకటించి చివరికి గింజ కూడా కొనకపోడంతో రైతులకు పెట్టుబడి భారంగా మారుతుందన్నారు. ఈ సారైనా సీఎం జగన్ రైతులకు న్యాయం చేస్తారా? లేదా అని ప్రశ్నించారు. అధికారులు నష్టం అంచనా నిష్పక్షపాతంగా వేయాలని డిమాండ్ చేశారు. రైతులకు నిష్పక్షపాతంగా నష్టపరిహారం అందించాలని నక్కా ఆనందబాబు కోరారు.

## కక్ష పూరితంగా అన్నా క్యాంటీన్ల ధ్వంసం

**మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు**



ఎన్టీఆర్ జిల్లా, సూర్య బ్యూరో ప్రతినిధి : తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే అన్నా క్యాంటీన్లను భారీగా ప్రారంభిస్తామని మాజీ మంత్రి, టీడీపీ నేత దేవినేని ఉమామహేశ్వరరావు పేర్కొన్నారు. సోమవారం మైలవరంలో అన్నా క్యాంటీన్ల ఏర్పాటు చేసి 500 రోజులు పూర్తి అయిన సందర్భంగా టీడీపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కేకును కట్ చేశారు. అన్నా క్యాంటీన్లలో పేదలకు దేవినేని ఉమా పెద్ద ఎత్తున అన్నదానం చేశారు. అన్నా క్యాంటీన్లలో పేదలతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భగా దేవినేని ఉమా మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం కక్ష పూరితంగా అన్నా క్యాంటీన్లను ధ్వంసం చేసిందని మండిపడ్డారు. పేదలకు భోజనం పెట్టడమే ఎన్టీఆర్ ధ్యేయమని చెప్పారు. టీడీపీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఆశయాన్ని వైసీపీ ప్రభుత్వం నీరు గార్చిందని ధ్వజమెత్తారు. టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే మైలవరం నియోజకవర్గంలోని ఐదు మండల కేంద్రాల్లో శాశ్వత అన్నా క్యాంటీన్లను భవనాలు నిర్మాణం చేస్తామని చెప్పారు. మైలవరంలో ఫిల్లర్ దశలో ఉన్న భవనాన్ని పూర్తి చేసి చంద్రబాబు నాయుడును తెచ్చి ప్రారంభిస్తామని దేవినేని ఉమామహేశ్వరరావు తెలిపారు.
డి ఫార్మసీ (పాలిటెక్నిక్) సీట్లు కేటాయింపు

## డి ఫార్మసీ (పాలిటెక్నిక్) సీట్లు కేటాయింపు

**సాంకేతిక విద్యా శాఖ కమిషనర్ చదలవాడ నాగరాణి**



విజయవాడ, సూర్య ప్రధాన ప్రతినిధి : పాలిటెక్నిక్ కళాశాలల్లో డిఫార్మసీ కోర్సుకు సంబంధించిన ప్రవేశాల కౌన్సిలింగ్ షేడ్యూలు ముగిసిందని, మొత్తం 48 కళాశాలల్లో 3044 సీట్లు ఉండగా, 531 సీట్లు భర్తీ చేసామని సాంకేతిక విద్యా శాఖ కమీషనర్, ప్రవేశాల కన్వీనర్ చదలవాడ నాగరాణి తెలిపారు. ఇంటర్మీడియట్ అర్హతతో పాలిటెక్నిక్ కళాశాలల్లో రెండు సంవత్సరాల డిప్లమో ఇన్ ఫార్మసీ అడ్మిషన్ల కోసం నిర్దేశించగా, సీట్ల కేటాయింపు వివరాలను సోమవారం విడుదల చేసారు. 9 ప్రభుత్వ పాలిటెక్నిక్ లలో 506 సీట్లు ఉండగా 223 మంది అడ్మిషన్లు పొందారు. 39 ప్రైవేట్ పాలిటెక్నిక్ లలో 2538 సీట్లు ఉండగా 308 సీట్లు భర్తీ అయ్యాయి. ఈ ప్రవేశాల ప్రక్రియ కోసం మొత్తం అర్హత పొందిన అభ్యర్థుల సంఖ్య 762కాగా, నమోదైన అభ్యర్థుల సంఖ్య 547గా ఉంది. సర్టిఫికెట్ వెరిఫికేషన్ కోసం హాజరైన అభ్యర్థులు 540 మంది కాగా, ఆప్షన్లను ఎంపిక చేసుకున్న వారు 531 మంది ఉన్నారు. అయా కళాశాలల్లో సీట్లు పొందిన అభ్యర్దులు డిసెంబరు ఐదవ తేదీ నుండి ఏడవ తేదీ లోవు వ్యక్తిగతంగా రిపోర్టు చేయవలసి ఉంటుంది. అయితే తరగతులు మంగళవారం నుండే ప్రారంభం కానున్నాయని, విద్యార్థులు వేగంగా వ్యక్తిగత రిపోర్టింగ్ ను పూర్తి చేయాలని ప్రవేశాల కన్వీనర్ చదలవాడ నాగరాణి వివరించారు.

## ఏపీలో కాంగ్రెస్ బలోపేతానికి కృషి

విజయవాడ, సూర్య ప్రత్యేక ప్రతినిధి : తెలంగాణ రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ సాధించిన విజయస్ఫూర్తితో ఏపీలో కాంగ్రెస్ బలోపేతానికి కృాఎషి చేస్తామని ఏపీసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జంగా గౌతం సోమవారం జరిగిన మీడియా సమావేశంలో వివరించారు. ఆంధ్రప్రదేశ్ అభివృాఎద్ధిని, వారి ఆత్మగౌరవం కోరుకునే వారు రానున్న రాష్ట్ర శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ ను బలోపేతం చేసి గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో సామాజిక న్యాయం కాంగ్రెస్ తోనే సాధ్యమని ఆంధ్రప్రదేశ్ కు ప్రత్యేక హోదాను కోరుకునే రాజకీయ నాయకులు అభివృాఎద్ధిని కోరుకునే నాయకులు కాంగ్రెస్ ను బలోపేతం చేయాలని ఆయన కోరారు.



# తెలంగాణలో సామాజిక ప్రభంజనం

## చట్టసభలలో అద్భుతం

**తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం అనంతరం అసెంబ్లీ ఎన్నికలు అత్యంత ప్రతిష్టాత్మకంగా జరిగాయి. ప్రత్యేక రాష్ట్రంలో రెండుసార్లు జరిగిన శాసనసభ ఎన్నికల్లో భారత రాష్ట్ర సమితి అధికారంలోకి వచ్చింది. ఈ నేపథ్యంలోనే 2023 లో జరిగిన ఎన్నికలలో త్రిముఖ పోటీ నెలకొన్న పరిస్థితుల్లో సామాజిక సమీకరణలు సమూలంగా మారిపోయాయి. టికెట్ల కేటాయింపు సందర్భంలోనే అన్ని రాజకీయ పక్షాలు సామాజిక కోణంలో అభ్యర్థులను ఎంపిక చేయడం జరిగింది. ఫలితంగానే ఎన్నికల ప్రచారం యుద్ధాన్ని తలపింపజేసింది. ఆయా పార్టీల నుంచి జాతీయ నేతలు సైతం తెలంగాణలో తిష్ట వేసి ప్రచారాన్ని రక్తి కట్టించారు. గతంలో కన్నా భిన్నమైన రీతిలో అన్ని రాజకీయ పక్షాలు ఎన్నికలను సామాజిక కోణలో స్పృశించడం విశేషం. 2023 సాధారణ ఎన్నికలు జాతీయ వ్యాప్తంగా అందరి దృష్టిని ఆకర్షించాయి. ఫలితంగా తెలంగాణ రాష్ట్రం పేరు దేశవ్యాప్తంగా మార్మోగింది. మరిన్ని వివరాలలోకి వెళితే....**



### సికింద్రాబాద్ పార్లమెంటరీ నియోజకవర్గం పరిధిలో అధికం

ఇదిలా ఉండగా 2014లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో సికింద్రాబాద్ పార్లమెంటరీ నియోజకవర్గం నుంచి బీసీ ఎమ్మెల్యేలు ముగ్గురు గెలుపొందారు. అదేవిధంగా 2018 లో జరిగిన ఎన్నికల్లో ఈ సంఖ్య 5 కు పెరిగింది. వరంగల్ లోక్ సభ నియోజకవర్గ పరిధిలో 2014లో ముగ్గురు బీసీ ఎమ్మెల్యేలు గెలుపొందారు. 2018లో ఇదే లోకసభ నియోజకవర్గం నుంచి ఇద్దరు ఎన్నికయ్యారు. 2014లో చేవెళ్ల ఎంపీ నియోజకవర్గం పరిధిలో ఒక్కరు, మహబూబ్ నగర్ పరిధిలో ఇద్దరు, కరీంనగర్ లో ఇద్దరు, పెద్దపల్లిలో ఇద్దరు, నిజామాబాద్ లో ఒక్కరు, మెదక్ లో ఒక్కరు, జహీరాబాద్ లో ఒక్కరు, మల్కాజ్గిరి లో ఇద్దరు, ఆదిలాబాద్, హైదరాబాద్ లలో ఒక్కరు చొప్పున ఎన్నికయ్యారు.

2018లో సికింద్రాబాద్ లోక్ సభ నియోజకవర్గ పరిధిలో అత్యధికంగా ఐదుగురు బీసీ ఎమ్మెల్యేలు ఎన్నికయ్యారు. వరంగల్, జహీరాబాద్, కరీంనగర్, నల్గొండ లోక్ సభ నియోజకవర్గాల పరిధిలో ఇద్దరు చొప్పున బీసీ ఎమ్మెల్యేలు ఎన్నికయ్యారు. అదేవిధంగా ఖమ్మం, చేవెళ్ల, నాగర్ కర్నూల్, పెద్దపల్లి, మల్కాజ్గిరి ,ఆదిలాబాద్, హైదరాబాద్ లోక్ సభ నియోజకవర్గాల పరిధిలో ఒక్కరు చొప్పున వైశ్య ,బ్రాహ్మణ సామాజిక వర్గ ఎమ్మెల్యేలు ఎన్నిక కావడం జరిగింది. ఎలా ఉండగా ఈసారి కూడా బీసీ ఎమ్మెల్యేల విషయంలో సికింద్రాబాద్ పార్లమెంటరీ నియోజకవర్గం అగ్రస్థానంలో నిలిచింది. మొత్తం ఐదు స్థానాలు ఈ నియోజకవర్గంలో దక్కాయి. అలాగే బోనగిరి నియోజకవర్గంలో ఒకటి, చేవెళ్ల లోక్ సభ నియోజకవర్గం , పెద్దపల్లి, మెదక్, ఆదిలాబాద్ ,హైదరాబాద్ లోక్సభ నియోజకవర్గాల పరిధిలో ఒక్కరు చొప్పున గెలిచారు.


### మారుతున్న సమీకరణాలు


ఇదిలా ఉండగా ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిన అనంతరం 2014లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఓసీలు 60 మంది గెలుపొందారు. 2018లో ఆ సంఖ్య 58 మందికి తగ్గింది. 2023 సంవత్సరం నాటికి ఓసీల సంఖ్య మళ్లీ 60 పెరిగింది. వీరిలో రెడ్డి సామాజిక వర్గానికి చెందినవారు వరుసగా 42, 40,43 మంది చొప్పున గెలుపొందడం విశేషం. అలాగే వెలమ సామాజిక వర్గానికి చెందినవారు వరుసగా 9, 10, 13 మంది చొప్పున గెలిచారు. కమ్మ సామాజిక వర్గానికి చెందినవారు వరుసగా 6, 5, నలుగురు చొప్పున గెలుస్తూ వస్తున్నారు. బ్రాహ్మణ సామాజిక వర్గానికి చెందినవారు వరుసగా 2,2,1 చొప్పున గెలుస్తున్నారు. వైశ్య సామాజిక వర్గం నుంచి వరుసగా 1,1,1 చొప్పున గెలుస్తున్నారు. ముస్లింలకు సంబంధించి వరుసగా 8 ,8 ,7 గురు చొప్పున గెలుస్తు వస్తున్నారు.




## 2014

2014లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మొత్తం 20 మంది బీసీ అభ్యర్థులు జనరల్ స్థానాల నుంచి గెలుపొందడం జరిగింది. అదేవిధంగా రెడ్డి సామాజిక వర్గానికి చెందినవారు 12 మంది, కమ్మ సామాజిక వర్గానికి చెందినవారు 6 గురు, వెలమ సామాజిక వర్గానికి చెందిన వారు 9 మంది, బ్రాహ్మణ సామాజిక వర్గానికి చెందినవారు ఇద్దరు, వైశ్యులు ఒకరు, ముస్లింలు ఎనిమిది మంది ఎన్నికయ్యారు. రిజర్వ్ చేయబడ్డ నియోజకవర్గాలలో ఎస్సీలు 19 మంది, ఎస్టీలు 12 మంది గెలుపొందారు.





## 2018






అదేవిధంగా 2018లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో 22 మంది బీసీలు శాసనసభకు ఎన్నికయ్యారు. 2014 సంవత్సరంతో పోలిస్తే 2018లో ఈ సంఖ్య 22 కు చేరింది. అదే విధంగా రెడ్డి సామాజిక వర్గం నుంచి 40 మంది ఎన్నికయ్యారు. కమ్మ సామాజిక వర్గం నుంచి ఐదుగురు, వెలమ సామాజిక వర్గం నుంచి 10 మంది, బ్రాహ్మణ సామాజిక వర్గం నుంచి ఇద్దరు, వైశ్య సామాజిక వర్గం నుంచి ఒక్కరు, 8 మంది ముస్లింలు ఎన్నికయ్యారు. 2014తో పోలిస్తే 2018లో బీసీల సంఖ్య పెరిగింది. రెడ్డి ఎమ్మెల్యేల సంఖ్య తగ్గింది. వెలమ సామాజిక వర్గ ఎమ్మెల్యేల సంఖ్య పదికి చేరింది. రెండు అసెంబ్లీ ఎన్నికల్లో సైతం బ్రాహ్మణ, వైశ్య, ముస్లిం ఎమ్మెల్యేల సంఖ్య యధావిధిగా కొనసాగడం విశేషం. రిజర్వుడు నియోజకవర్గాలలో యధావిధిగా ఎస్సీలు 19 మంది ఎస్టీలు 12 మంది గెలుపొందారు.




## 2023

2023 ఎన్నికలకు సంబంధించి బిసీలు 19 మంది మాత్రమే ఎన్నికల్లో విజయం సాధించడం జరిగింది. అదేవిధంగా ఎస్సీ రిజర్వుడు స్థానాల్లో 19 మంది, ఎస్టి రిజర్వుడు స్థానాల్లో 12 మంది గెలుపొందారు. క్రితం సారి 40 మంది ఉన్న రెడ్డి ఎమ్మెల్యేల సంఖ్య ఈసారి 43 కు పెరగడం విశేషం. ఈసారి కమ్మ సామాజిక వర్గానికి చెందిన నలుగురు అసెంబ్లీకి ఎన్నికయ్యారు. క్రితం సారి 10 మంది ఉన్న వెలమ ఎమ్మెల్యేల సంఖ్య ఈసారి 13కు జరిగింది. వైశ్య, బ్రాహ్మణ సామాజిక వర్గాల నుంచి ఒక్కొక్కరు చొప్పున గెలుపొందడం జరిగింది.





# టీమిండియాతో టెస్ట్ సిరీస్‌కు దక్షిణాఫ్రికా జట్టు ఇదే

- 10 నుంచి దక్షిణాఫ్రికాలో టీమిండియా పర్యటన
- 3 టీ20లు, 3 వన్డేలు, రెండు టెస్ట్‌లు ఆడనున్న టీమిండియా
- 26 నుంచి టెస్ట్ సిరీస్


జోహెన్నెస్‌బర్గ్ : ఈ నెల 10 నుంచి భారత క్రికెట్ జట్టు దక్షిణాఫ్రికాలో పర్యటించనున్నది. ఈ పర్యటనలో భాగంగా టీమిండియా మూడు టీ20 మ్యాచ్‌లు, మూడు వన్డేలు, రెండు టెస్ట్ మ్యాచ్‌లు ఆడనున్నది. 26 నుంచి తొలి టెస్ట్, జనవరి 3 నుంచి రెండవ టెస్ట్ జరగనున్నాయి. రెండు టెస్ట్ మ్యాచ్‌ల సిరీస్ కోసం ఇటీవలే భారత జట్టును ప్రకటించగా తాజాగా దక్షిణాఫ్రికా కూడా జట్టును ప్రకటించింది. ఈ సిరీస్‌లో సఫారీ జట్టుకు టెంబా బవుమా కెప్టెన్‌గా వ్యవహరిస్తాడు.

యువ బ్యాట్స్‌మన్ ట్రిస్టాన్ స్టబ్స్ తొలిసారి టెస్ట్ జట్టుకు ఎంపిక అయ్యాడు. బ్యాట్స్‌మన్ డేవిడ్ బెడింగ్‌హామ్, ఫాస్ట్ బౌలర్ నాంద్రే బర్గర్ కూడా ఈ సిరీస్ ద్వారా టెస్ట్ క్రికెట్ గడప తొక్కుతున్నారు. కాగా, టీమిండియాతో జరిగే టీ20, వన్డే సిరీస్‌లకు కూడా దక్షిణాఫ్రికా జట్లను ప్రకటించారు. టీమిండియాతో వైట్ బాల్ సిరీస్‌లకు టెంబా బవుమా, కగిసో రబాడాలకు విశ్రాంతి కల్పించారు. వారిద్దరూ టెస్ట్ సిరీస్‌కు అందుబాటులో ఉంటారు. టీ20, వన్డే సిరీస్‌లలో దక్షిణాఫ్రికా జట్లకు ఐడెన్ మార్‌క్రమ్ కెప్టెన్‌గా వ్యవహరిస్తాడు.

**దక్షిణాఫ్రికా టెస్ట్ జట్టు :** టెంబా బవుమా (కెప్టెన్), డీన్ ఎల్గార్, ఐడెన్ మార్ క్రమ్, డేవిడ్ బెడింగ్‌హామ్, టోనీ డి జోర్జి, కీగన్ పీటర్సన్, కైల్ వెర్రీన్, ట్రిస్టాన్ స్టబ్స్, వియాన్ ముల్దర్, గెరాల్డ్ కోట్జీ, మార్కో యన్సెన్, కేశవ్ మహరాజ్, లుంగి ఎంగిడి, కగిసో రబాడా, నాంద్రే బర్గర్.

# కింగ్ కోహ్లికి అరుదైన గౌరవం

- ‘చేంజ్ మేకర్స్ ఆఫ్ ఇండియా 2023’ జాబితాలో కోహ్లికి చోటు
- ఆ గౌరవం అందుకున్న ఏకైక క్రికెటర్‌గా కోహ్లి
- వైట్ బాల్ క్రికెట్ నుంచి విశ్రాంతి తీసుకుంటున్న కోహ్లి



లండన్ : చేజింగ్ కింగ్, రన్ మెషీన్ విరాట్ కోహ్లికి అరుదైన గౌరవం లభించింది. క్రికెట్‌లో తన ఆట తీరుతో అనేక రికార్డులు కొల్లగొట్టిన విరాట్ కోహ్లి ఇప్పుడు మరొక గౌరవం అందుకున్నాడు. ‘ఔట్‌లుక్ బిజినెస్’ మ్యాగజైన్ రూపొందించిన ‘చేంజ్ మేకర్స్ ఆఫ్ ఇండియా 2023’ జాబితాలో విరాట్ కోహ్లికి కూడా చోటు దక్కింది. ఆ జాబితాలో చోటు దక్కించుకున్న ఏకైక క్రికెటర్ విరాట్ కోహ్లి మాత్రమే కావడం విశేషం. ఇండియాలో మార్పు తీసుకురాగల అత్యంత ప్రభావవంతమైన వ్యక్తులతో ‘స్టోరీస్ ఆఫ్ ద మోస్ట్ ఇంపాక్ట్‌ఫుల్ చేంజ్ మేకర్స్ ఆఫ్ ఇండియా 2023’ పేరుతో ఆ జాబితాను ‘ఔట్‌లుక్ బిజినెస్’ రూపొందించింది.

ఆ జాబితాలో రాహుల్ గాంధీ, నితిన్ గడ్కరీ, నందన్ నీలేకని, షారుక్ ఖాన్, రాజమౌళి, నీరజ్ చోప్రా వంటి వ్యక్తులకు చోటు దక్కింది. ఆ జాబితాలో చోటు దక్కించుకున్న ఏకైక క్రికెటర్‌గా విరాట్ కోహ్లి నిలిచాడు. మరొక వైపు 2023 వన్డే ప్రపంచ కప్ టోర్నమెంట్‌లో విరాట్ కోహ్లి దుమ్ము దులిపాడు. అతను మూడు సెంచరీలు, ఆరు హాఫ్ సెంచరీలతో సత్తా చాటాడు. టోర్నీలో లీడింగ్ రన్ స్కోరర్‌గా నిలిచిన విరాట్ కోహ్లి ‘ప్లేయర్ ఆఫ్ ద సిరీస్’గాను నిలిచాడు. అయితే, ప్రపంచ కప్ టోర్నమెంట్ ముగిసిన తరువాత విరాట్ కోహ్లి విశ్రాంతి తీసుకుంటున్నాడు. వైట్ బాల్ క్రికెట్ నుంచి కాస్త విశ్రాంతి కావాలని బీసీసీఐకి విజ్ఞప్తి చేసిన విరాట్ కోహ్లి సౌతాఫ్రికాతో టీ20, వన్డే మ్యాచ్‌లు కూడా ఆడడం లేదు. దక్షిణాఫ్రికాతో జరిగే రెండు టెస్ట్ మ్యాచ్‌లకు మాత్రమే విరాట్ అందుబాటులో ఉంటాడు.

ఈ నేపథ్యంలో విరాట్ కోహ్లి 2024 టీ20 ప్రపంచ కప్ టోర్నమెంట్ ఆడతాడా లేదా అనే అనుమానాలు సైతం వ్యక్తం అవుతున్నాయి. కేవలం వన్డే మ్యాచ్‌లు, టెస్ట్ మ్యాచ్‌లకే పరిమితం అవుతాడా అనే వాదనలు తెరపైకి వస్తున్నాయి. ఈ క్రమంలోనే ఈ విషయమై బీసీసీఐ అధికారులు విరాట్ కోహ్లిని కలిసి చర్చిస్తారని ఇటీవల కథనాలు వెలువడ్డాయి. విరాట్ కోహ్లితో చర్చించిన తరువాతే ఏ నిర్ణయమైనా తీసుకుంటామని బీసీసీఐ వర్గాలు వెల్లడించినట్లు జాతీయ మీడియాలో కథనాలు వచ్చాయి.



# బౌలింగ్ చేస్తే వికెట్ పడాల్సిందే

## అశ్విన్ రికార్డ్‌ను సమం చేసిన రవి బిష్ణోయ్

బెంగళూరు : ఆస్ట్రేలియాతో జరిగిన ఐదు టీ20 మ్యాచ్‌ల సిరీస్‌ను భారత్ 4-1 తేడాతో కైవసం చేసుకుంది. యువ సేనను నిర్మించి కంగారూలపై రంగంలోకి దిగిన సూర్యకుమార్ యాదవ్ టీ20 సిరీస్‌ను భారత్ కైవసం చేసుకోవడంలో సఫలం అయ్యాడు. ఈ ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో అద్భుత ప్రదర్శన చేసిన యువ లెగ్ స్పిన్నర్ బిష్ణోయ్ తాను ఆడిన ఐదు మ్యాచ్‌లలో 9 వికెట్లు తీశాడు. దీనితో పాటు సిరీస్ బెస్ట్ అవార్డు కూడా గెలుచుకున్నాడు. ఇంతకు ముందు ఏ భారత స్పిన్ బౌలర్ చేయలేని ఫీట్ కూడా అతను చేశాడు. ఆస్ట్రేలియాతో టీ20 సిరీస్‌తో సహా ఇప్పటి వరకు రవి బిష్ణోయ్ భారత్ తరఫున 10 టీ20 మ్యాచ్‌లు ఆడాడు. ఈ పది మ్యాచ్‌ల్లోనూ భారత్ తరఫున అతను కనీసం ఒక్క వికెట్ అయినా సాధించగలిగాడు. దీనితో పాటు వరుసగా 10 టీ20 మ్యాచ్‌లలో కనీసం ఒక వికెట్ తీసిన తొలి భారత స్పిన్నర్‌గా కూడా రవి బిష్ణోయ్ నిలిచాడు. ఈ జాబితాలో మొదటి స్థానంలో ఉన్న భారత మాజీ ఫాస్ట్ బౌలర్ ఆశిష్ నెహ్రా వరుసగా 13 టీ20 మ్యాచ్‌లలో కనీసం ఒక వికెట్ సాధించాడు. దీనితో పాటు ద్వైపాక్షిక టీ20 సిరీస్‌లో భారత్ తరఫున అత్యధిక వికెట్లు తీసిన రికార్డును కూడా రవి బిష్ణోయ్ సమం చేశాడు. అంతకుముందు 2016లో శ్రీలంకతో జరిగిన సిరీస్‌లో రవిచంద్రన్ అశ్విన్ మొత్తం 9 వికెట్లు పడగొట్టాడు. ఈ జాబితాలో రెండవ స్థానంలో ఉన్న యుజువేంద్ర చాహల్ 2017లో ఇంగ్లండ్, శ్రీలంకతో జరిగిన టీ20 సిరీస్‌లో 8 వికెట్లు పడగొట్టాడు.

# క్లీన్ బౌలింగ్ యాక్షన్ ఉన్నా బౌలింగ్ చేయని అయ్యర్




- బౌలింగ్ చేయాలనే కోరికను బయట పెట్టిన శ్రేయేస్ అయ్యర్
- ఎందుకు బౌలింగ్ చేయడం లేదో కారణం చెప్పిన శ్రేయేస్
- ఐదో టీ20లో హాఫ్ సెంచరీతో రాణించిన అయ్యర్

బెంగళూరు : టీమిండియాలో ఇప్పుడు సెన్సేషన్‌గా మారాడు శ్రేయేస్ అయ్యర్. వన్డే ప్రపంచ కప్ 2023 టోర్నమెంట్‌లో అద్భుత ఆట తీరుతో మిడిలార్డర్‌లో కీలకంగా వ్యవహరించాడు శ్రేయేస్. అలాగే ఆస్ట్రేలియాతో బెంగళూరులో జరిగిన ఐదవ టీ20 మ్యాచ్‌లోనూ మిగతా బ్యాటర్లు అంతా వెనుదిరిగినా అతపే అద్భుతంగా బ్యాటింగ్ చేశాడు. హాఫ్ సెంచరీతో టీమిండియా గౌరవప్రదమైన స్కోరు సాధించేందుకు శ్రేయేస్ కారణమయ్యాడు. టీమిండియా తరఫున అద్భుతంగా ఆడుతున్న శ్రేయేస్ అయ్యర్ సౌతాఫ్రికా పర్యటనకు సైతం ఎంపిక అయ్యాడు. అతను మూడు ఫార్మాట్లలోనూ చోటు సంపాదించుకున్నాడు. ముఖేష్ కుమార్, శ్రేయేస్ అయ్యర్, రుతురాజ్ గైక్వాడ్ మాత్రమే మూడు ఫార్మాట్లలోనూ ఎంపిక అయ్యారు.

అయితే, టీమిండియాకు బౌలింగ్ చేయాలనే తన కోరికను ఆస్ట్రేలియాతో ఐదవ టీ20 మ్యాచ్ సందర్భంగా శ్రేయేస్ అయ్యర్ బయట పెట్టాడు. మ్యాచ్ అనంతరం జియో సినిమాతో మాట్లాడిన అయ్యర్ తనకు టీమిండియా తరఫున బౌలింగ్ చేయాలని ఉందని వెల్లడించాడు. అయితే, అందుకు కొన్ని పరిస్థితులు అడ్డు పడుతున్నాయని అతను వివరించాడు. ఆ కారణాలు ఏమిటో కూడా శ్రేయేస్ బయటపెట్టాడు. వెన్నునొప్పితో బాధ పడుతున్న శ్రేయేస్ అయ్యర్ ఈ ఏడాది ఆరంభంలో సర్జరీ చేయించుకున్నాడు. దీనితో అతను చాలా కాలం క్రికెట్‌కు దూరంగా ఉండవలసి వచ్చింది. ఆ తరువాత వన్డే ప్రపంచ కప్ టోర్నమెంట్ ద్వారానే అంతర్జాతీయ క్రికెట్‌లోకి రీ ఎంట్రీ ఇచ్చిన అయ్యర్ ఆ టోర్నీలో అదరగొట్టేశాడు. అయితే. గాయాల కారణంగా కొంత కాలం బౌలింగ్ చేయవద్దని కోచ్‌లు సలహా ఇచ్చినట్లు అతను వెల్లడించాడు. అందుకే బౌలింగ్ చేయలేకపోతున్నానని శ్రేయేస్ నిరాశ వ్యక్తం చేశాడు. మరొక వైపు అంతర్జాతీయ క్రికెట్లో శ్రేయేస్ అయ్యర్ ఇప్పటి వరకు 7.3 ఓవర్లు బౌలింగ్ చేశాడు. అతను 43 పరుగులు ఇచ్చాడు. కానీ, ఒక్క వికెట్ కూడా పడగొట్టలేకపోయాడు. ఫస్ట్ క్లాస్, లిస్ట్ ఏ, టీ20 క్రికెట్‌లో శ్రేయేస్ అయ్యర్ పది వికెట్లు పడగొట్టాడు. పార్ట్ టైమ్ స్పిన్నర్ అయిన శ్రేయేస్ అయ్యర్ ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో నాలుగు, లిస్ట్ ఏ క్రికెట్‌లో ఐదు, టీ20 మ్యాచ్‌లలో ఒక వికెట్ పడగొట్టాడు. సౌతాఫ్రికా పర్యటనకు ఎంపికైన శ్రేయేస్ అయ్యర్ టీమిండియాతో కలిసి త్వరలోనే దక్షిణాఫ్రికాకు వెళ్లనున్నాడు. ఈ పర్యటనలో టీమిండియా మూడు టీ20 మ్యాచ్‌లు, మూడు వన్డే మ్యాచ్‌లు, రెండు టెస్ట్ మ్యాచ్‌లు ఆడనున్నది. మరొక వైపు ఆస్ట్రేలియాతో జరిగిన ఆఖరి టీ20 మ్యాచ్‌లో శ్రేయేస్ అయ్యర్ అదరగొట్టాడు. అతను కేవలం 37 బంతుల్లోనే 53 పరుగులు సాధించాడు. దీనితో టీమిండియా ఎనిమిది వికెట్లు కోల్పోయి 160 పరుగులు స్కోర్ చేసింది. 161 పరుగుల లక్ష్య ఛేదనలో బరిలోకి దిగిన ఆసీస్ 20 ఓవర్లలో ఎనిమిది వికెట్ల నష్టానికి 154 పరుగుల స్కోర్‌కు పరిమితమైంది. ఆఖరి ఓవర్లలో భారత బౌలర్లు అద్భుతంగా బౌలింగ్ చేయడంతో విజయానికి ఆరు పరుగుల దూరంలో ఆసీస్ ఆగిపోయింది.

# డేవిడ్ వార్నర్‌కు అంత సీన్ లేదు

- అతను ఒక నేరస్థుడు
- సంచలన వ్యాఖ్యలు చేసిన ఆసీస్ మాజీ పేసర్
- పాకిస్తాన్‌తో టెస్ట్‌లకు వార్నర్
- వార్నర్‌పై మిచెల్ జాన్సన్ తీవ్ర వ్యాఖ్యలు
- అలాంటి వ్యక్తికి అంతటి గౌరవమా అని ప్రశ్న




అడిలైడ్ : వన్డే ప్రపంచ కప్ 2023 టోర్నమెంట్‌లో విజేతగా నిలిచిన ఆస్ట్రేలియా జట్టు పాకిస్తాన్‌తో టెస్ట్ మ్యాచ్ సిరీస్‌కు సిద్ధమైంది. ఈ నెల 14 నుంచి మూడు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్ ప్రారంభం కానున్నది. ఆస్ట్రేలియా వేదికగా ఆ సిరీస్ జరగనున్నది. ఆ సిరీస్ కోసం పాకిస్తాన్ జట్టు ఇప్పటికే జట్టును ప్రకటించింది. తాజాగా క్రికెట్ ఆస్ట్రేలియా కూడా ఆ సిరీస్ కోసం 14 మందితో కూడిన టీమ్‌ను ప్రకటించింది. ఈ జట్టులో డేవిడ్ వార్నర్‌కు కూడా చోటు దక్కింది. ఇది ఎవరికీ పెద్దగా ఆశ్చర్యం కలిగించలేదు. కానీ డేవిడ్ వార్నర్ ఎంపికపై ఆసీస్ మాజీ పేసర్ మిచెల్ జాన్సన్ అసహనం వ్యక్తం చేశాడు. ఆస్ట్రేలియా తరఫున డేవిడ్ వార్నర్ ఇప్పటి వరకు 109 టెస్ట్ మ్యాచ్‌లు ఆడాడు. అయితే, పాకిస్తాన్‌తో సిరీసే అతని టెస్ట్ కెరీర్‌లో చివరిది. ఈ మేరకు గతంలోనే ఈ విషయాన్ని వెల్లడించాడు వార్నర్. సొంత గడ్డపై చివరి టెస్ట్ మ్యాచ్ ఆడి సుదీర్ఘ ఫార్మాట్ నుంచి తప్పుకుంటానని వార్నర్ ప్రకటించాడు.

ఈ నేపథ్యంలో ఆస్ట్రేలియా జట్టు సైతం అతనిని జట్టులోకి ఎంపిక చేసింది. వార్నర్‌కు గ్రాండ్‌గా వీడ్కోలు పలకాలని చూస్తోంది. ఇదే మిచెల్ జాన్సన్‌కు నచ్చలేదు. వార్నర్ ఘనంగా వీడ్కోలు పలికేంత గొప్ప ప్లేయర్ కాదని, అందుకు అనర్హుడని సంచలన కామెంట్స్ చేశాడు. ‘డేవిడ్ వార్నర్‌కు వీడ్కోలు పలికేందుకు క్రికెట్ ఆస్ట్రేలియా ప్లాన్ చేస్తోంది. కొన్ని రోజులుగా టెస్ట్ క్రికెట్‌లో డేవిడ్ వార్నర్ ప్రదర్శన దారుణం. ఆస్ట్రేలియా క్రికెట్ చరిత్రలో స్పాట్ ఫిక్సింగ్ చేసి వార్నర్ అతిపెద్ద కుంభకోణంలో భాగమయ్యాడు. అటువంటి చర్యలకు పాల్పడిన ఆటగాడికి ఘనంగా వీడ్కోలు పలకవలసిన అవసరం లేదు. వార్నర్ వంటి ప్లేయర్‌కు క్రికెట్ ఆస్ట్రేలియా ఎందుకు ఘనంగా వీడ్కోలు పలకాలని సిద్ధమవుతోంది’ అంటూ మిచెల్ జాన్సన్ వ్యాఖ్యానించాడు. 2018లో ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా జట్ల మధ్య టెస్ట్ సిరీస్ జరిగింది. అయితే, ఆ సిరీస్‌లో ఒక మ్యాచ్‌లో అప్పటి కెప్టెన్ స్టీవ్ స్మిత్‌తో పాటుగా డేవిడ్ వార్నర్ బాల్ ట్యాంపరింగ్ వివాదంలో చిక్కుకున్న విషయం విదితమే.

అటు పిమ్మట నిషేధ కాలం ముగిసిన తరువాత వారిద్దరూ జట్టులోకి వచ్చారు. కానీ డేవిడ్ వార్నర్ ఆశించిన మేర రాణించడం లేదు. పరిమిత ఓవర్ల క్రికెట్‌పై దృష్టి సారించడంతో పాటు వర్క్ లోడ్‌ను తగ్గించుకునేందుకు పాకిస్తాన్‌తో జరిగే టెస్ట్ సిరీస్ తరువాత రిటైర్‌మెంట్ ప్రకటిస్తానని వార్నర్ వెల్లడించాడు.

# ఆ ఒక్క ప్లేయరే అందరి టార్గెట్

- రూ. 20 కోట్లైనా తగ్గేదేలే
- దెబ్బకు రికార్డులన్నీ బ్రేక్




ముంబయి: ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) ప్రతి కొత్త సీజన్‌లో, టోర్నమెంట్‌లో అత్యంత ఖరీదైన అమ్మకానికి రికార్డు సృష్టించే ఆటగాడిపై ఎన్నో ఆశలు వినిపిస్తుంటాయి. గత సీజన్ (ఐపీఎల్ 2023) కోసం నిర్వహించిన వేలంలో ఇంగ్లండ్ ఆల్ రౌండర్ సామ్ కరన్ టోర్నీ చరిత్రలో అత్యధికంగా అమ్ముడైన ఆటగాడిగా నిలిచిన సంగతి విదితమే. అతనిని పంజాబ్ కింగ్స్ రూ. 18.50 కోట్లకు కొనుగోలు చేసింది. అయితే, ఈసారి ఆస్ట్రేలియన్ ఓపెనర్ ట్రావిస్ హెడ్ రూ. 20 కోట్ల మొత్తంతో ఇంగ్లీష్ ఆల్ రౌండర్ రికార్డును బద్దలు కొట్టగలడని అంతా భావిస్తున్నారు. 2023 వన్డే ప్రపంచ కప్ టోర్నమెంట్ ఫైనల్‌లో టీమిండియాపై సెంచరీ చేసి కోట్లాది మంది భారతీయుల హృదయాలకు బాధ కలిగించిన ట్రావిస్ హెడ్ అద్భుత ఫామ్‌లో ఉన్నాడు. వరల్డ్ కప్ టోర్నమెంట్‌లోని కీలక మ్యాచ్‌లలో ఆస్ట్రేలియా తరఫున హెడ్ అద్భుత ప్రదర్శన చేశాడు. ఫైనల్‌లో భారత్‌పై 137 పరుగుల ఇన్నింగ్స్‌కు ముందు, దక్షిణాఫ్రికాతో జరిగిన సెమీ ఫైనల్‌లో హెడ్ 62 పరుగులు చేశాడు. ఆ తరువాత భారత్‌తో జరిగిన టీ20 సిరీస్‌లో కూడా హెడ్ తన తుఫాన్ శైలిని ప్రదర్శించాడు. హెడ్ అద్భుతమైన ఫామ్ చూస్తుంటే టీమ్‌లు అతనిపై రూ. 20 కోట్ల వరకు వెచ్చించవచ్చని తెలుస్తోంది.

వేలంలో గుజరాత్ టైటాన్స్ అత్యధికంగా రూ. 38.15 కోట్ల పర్స్ విలువ కలిగి ఉంది. ఇది కాకుండా హైదరాబాద్ పర్స్ విలువ రూ. 34 కోట్లు, కేకేఆర్ రూ. 32.7 కోట్లు, ఢిల్లీ క్యాపిటల్స్ రూ. 28.95 కోట్లు, పంజాబ్ రూ. 29.1 కోట్లు, రాయల్ చాలెంజర్స్ రూ. 23.25 కోట్లు ఉన్నాయి. ఆ బృందాలు ట్రావిస్ హెడ్‌ను రూ. 20 కోట్లకు కొనుగోలు చేయవచ్చని తెలుస్తోంది. మిగిలిన జట్ల పర్స్ విలువ రూ. 20 కోట్ల లోపే. ఇటువంటి పరిస్థితిలో, ఏ జట్టు ఏ ధరకు హెడ్‌ను దక్కించుకుంటుంది అనేది ఆసక్తికరంగా ఉంటుంది. ఆస్ట్రేలియా తరఫున మూడు ఫార్మాట్‌లు ట్రావిస్ హెడ్ ఆస్ట్రేలియా తరఫున మూడు ఫార్మాట్‌లు ఆడే ఆటగాడిగా పేరు గాంచాడు. ఇప్పటి వరకు 42 టెస్ట్ మ్యాచ్‌లు, 64 వన్డే మ్యాచ్‌లు, 23 టీ20 ఇంటర్నేషనల్ మ్యాచ్‌లు ఆడాడు.

టెస్ట్ మ్యాచ్‌లలో 2904 పరుగులు, వన్డే మ్యాచ్‌లలో 2393 పరుగులు చేశాడు. ఇది కాకుండా, ఐపీఎల్ కోణం నుంచి చూస్తే, హెడ్ 20 అంతర్జాతీయ రికార్డు కూడా బాగుంది. హెడ్ 22 20 ఇన్నింగ్స్‌లలో 29.15 సగటు, 146.17 స్ట్రైక్ రేట్‌తో 554 పరుగులు చేశాడు.

# ఫినిషర్ పాత్రలో ధోనికి ధీటుగా సిక్సర్ల రింకూ

## కానీ చివరి మ్యాచ్‌లో చెత్త రికార్డ్



బెంగళూరు : ఆస్ట్రేలియాతో జరిగిన 5 మ్యాచ్‌ల టీ20 సిరీస్‌ను 4-1 తేడాతో కైవసం చేసుకున్న టీమిండియా ప్రపంచ కప్ ఓటమితో నిరాశకు గురైన అభిమానులకు కాస్త ఊరట ఇచ్చింది. ఈ సిరీస్‌లో జట్టులోకి వచ్చిన రింకూ సింగ్ తన తుఫాన్ బ్యాటింగ్‌తో అందరి హృదయాలను గెలుచుకున్నాడు. సిరీస్‌లో ఫినిషర్‌గా ఆడిన రింకూ సింగ్ దాదాపు అన్ని మ్యాచ్‌లలోను అద్భుత ఇన్నింగ్స్‌లతో ఆకట్టుకున్నాడు. కానీ, సిరీస్‌లో చివరి మ్యాచ్‌లో అతను రాణించలేకపోయాడు. అలాగే, ఈ మ్యాచ్‌లో రింకూ సింగ్ తన అంతర్జాతీయ కెరీర్‌లో ఎన్నడూ లేని సంఘటనకు సాక్షిగా నిలిచాడు. బెంగుళూరులోని ఎం. చిన్నస్వామి స్టేడియంలో ఆదివారం జరిగిన ఈ సిరీస్‌లోని ఐదవ మ్యాచ్‌లో రింకూ సింగ్ కేవలం ఎనిమిది పరుగులకే ఔట్ అయ్యాడు. భారత్ ఇన్నింగ్స్ 10వ ఓవర్లో సంఘా వేసిన బంతికి తన్వీర్ భారీ షాట్ ఆడేందుకు ప్రయత్నిస్తుండగా బౌండరీ దగ్గర నిలబడిన టిమ్ డేవిడ్ చేతికి చిక్కాడు. దీనితో రింకూ సింగ్ అంతర్జాతీయ కెరీర్‌లో తొలిసారి ఔటయ్యాడు. ఇంతకు ముందు రింకూ ఆడిన అన్ని మ్యాచ్‌లలోను రెండు అంకెల ఇన్నింగ్స్‌లు ఆడాడు. ఆస్ట్రేలియాతో జరిగిన ఈ సిరీస్‌లో రింకూ సింగ్ 52.50 సగటుతో 105 పరుగులు చేశాడు. ముఖ్యంగా తిరువనంతపురంలో జరిగిన రెండవ టీ20 మ్యాచ్‌లో రింకూ తొమ్మిది బంతుల్లో అజేయంగా 31 పరుగులు చేసి భారత్ 44 పరుగుల విజయ లక్ష్యంలో కీలక పాత్ర పోషించాడు. అదే సమయంలో, రింకు నాలుగవ మ్యాచ్‌లోను 29 బంతుల్లో 46 పరుగుల ఇన్నింగ్స్ ఆడాడు. ఇది భారత్ 20 పరుగుల తేడాతో విజయానికి దోహదం చేయడమే కాకుండా, జట్టు టీ20 సిరీస్ విజయంలో కీలక పాత్ర పోషించాడు. ఆసీస్‌పై అద్భుత ప్రదర్శన చేసిన రింకూ దక్షిణాఫ్రికా పర్యటనకు వెళ్లే టీ20, వన్డే జట్టులో చోటు దక్కించుకున్నాడు.


భారత జట్టు వన్డే జట్టులో రింకూ సింగ్‌కు చోటు దక్కడం ఇదే తొలిసారి. వచ్చే ఏడాది టీ20 ప్రపంచ కప్ టోర్నమెంట్ కూడా ఆడవలసి ఉంది. ఇటువంటి పరిస్థితుల్లో రింకూ సింగ్‌కి ఈ పర్యటన చాలా కీలకం కానున్నది.

# నేడు డంకీ డ్రాప్ 4గా ట్రైలర్



షారూక్ ఖాన్, రాజ్కుమార్ హిరాని కాంబినేషన్లో రూపొందిన చిత్రం డంకీ. భారీ అంచనాలతో ఈ సినిమా ప్రపంచ వ్యాప్తంగా డిసెంబర్ 21న గ్రాండ్ రిలీజ్ అవుతుంది. ఈ నేపథ్యంలో సినిమా ట్రైలర్ ఎలా ఉంటుందోనిన అందరూ ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ప్రేమ, స్నేహం వంటి భావోద్వేగ అంశాలతో రూపొందుతోన్న ఈ సినిమా ట్రైలర్ క్యూరియాసిటీని పెంచుతోంది. డంకీ డ్రాప్ 1గా విడుదల చేసిన వీడియో, డంకీ డ్రాప్ 2గా విడుదల చేసిన లుట్ పుట్ గయా.., డంకీ డ్రాప్ 3గా రిలీజైన నికలే ది కబీ హమ్ ఘర్ సే పాటలు ప్రేక్షకుల నుంచి అమేజింగ్ రెస్పాన్స్‌ను రాబట్టుకున్నాయి. ఈ క్రమంలో డంకీ డ్రాప్ 4గా రాబోతున్న ట్రైలర్‌పై ఎక్స్‌పెక్టేషన్స్ నెక్స్ట్ రేంజ్‌కు చేరుకున్నాయి. ఈ ట్రైలర్‌ను మేకర్స్ డిసెంబర్ 5న రిలీజ్ చేయబోతున్నారు. అందరూ చర్చించుకునే పాయింట్‌తో డంకీ సినిమాను రూపొందించారనే విషయాన్ని ట్రైలర్ తెలియజేస్తుంది. అందరి హృదయాలను ఈ కథ కదిలిస్తుంది. దీంతో పాటు ప్రేక్షకులను ఆకట్టుకునే మరెన్నో అంశాలతో సినిమా మెప్పించనుంది. ప్రేక్షకులను ఆకట్టుకునే మంచి ట్రీట్లా సినిమా ఉండనుంది. కుటుంబమంతా కలిసి చూసే ఎంజాయ్ చేసేలా ఉండే డంకీ సినిమాతో ప్రేక్షకులు ఈ ఏడాదిని పూర్తి చేస్తారు అని చిత్ర యూనిట్ సన్నిహిత వర్గాలు పేర్కొంటున్నాయి. డంకీ డ్రాప్ 4గా విడుదల కాబోతున్న ట్రైలర్‌కి సంబంధించిన కౌంట్ డౌన్ మొదలైంది. హృదయాన్ని హత్తుకుంటూనే నవ్వించే కథలతో సక్సెస్‌ఫుల్ సినిమాలను రూపొందించిన రాజ్‌కుమార్ హిరాని మరోసారి తన మ్యాజిక్‌ను క్రియేట్ చేయనున్నారు. మీకెంతో ఇష్టమైన కుటుంబ సభ్యులతో కలిసి గడిపే సంతోషకరమైన క్షణాలను అందించే డంకీ సినిమాను చూసేలా డంకీ డ్రాప్ 4 ఓ ఆసక్తిని రేకెత్తించనుంది. డంకీ చిత్రంలో టాలెంటెడ్ ఆర్టిస్టులు ప్రేక్షకులను మెప్పించటానికి సిద్ధమవుతున్నారు. బోమన్ ఇరాని, తాప్సీ పన్ను, విక్కీ కౌశల్, విక్రమ్ కొచ్చర్, అనీల్ గ్రోవర్ సహా బాలీవుడ్ బాద్ షా షారూక్ ఖాన్ ప్రేక్షకుల హృాదయాలను దోచుకోనున్నారు. ఏ జియో స్టూడియోస్, రెడ్ చిల్లీస్ ఎంటర్‌టైన్మెంట్, రాజ్కుమార్ హిరాణి ఫిల్మ్స్ బ్యానర్స్ సమర్పణలో రాజ్ కుమార్ హిరాణి, గౌరి ఖాన్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. అభిజీత్ జోషి, రాజ్ కుమార్ హిరాణి, కణిక థిల్లాన్ ఈ చిత్రానికి రచయితలు. ఈ చిత్రం క్రిస్మస్ సందర్భంగా ప్రపంచ వ్యాప్తంగా భారీ ఎత్తున డిసెంబర్ 21న రిలీజ్ అవుతుంది.

# యష్ 19కి రంగం సిద్ధం



కె.జి.యఫ్ 1, కె.జి.యఫ్ 2 చిత్రాలతో బాక్సాఫీస్ దగ్గర సెన్సేషన్ క్రియేట్ చేసిన రాకింగ్ స్టార్ యష్.. పాన్ ఇండియా స్టార్‌గా అవతరించారు. సినిమా సక్సెస్‌లో నటనకే పరిమితం కాకుండా గొప్ప చిత్రాన్ని రూపొందించటంలో, బహుముఖ ప్రతిభతో సినిమాను సక్సెస్ చేయించటం యష్ ఇన్వాల్వమెంట్ గురించి అందరికీ తెలిసిందే. కె.జి.యఫ్ చాప్టర్ 2 బ్లాక్ బస్టర్ హిట్ తర్వాత యష్ నెక్స్‌ట్ సినిమా కోసం ఏడాదిపాటు సైలెంట్‌గా వెయిట్ చేశారు. యష్ నెక్స్‌ట్ మూవీ ఎలా ఉంటుందోనని అందరిలోనూ ఆసక్తి పెరిగిన నేపథ్యంలో తనపై నమ్మకంతో ఎదురు చూస్తోన్న కోట్లాది మంది అభిమానుల కోసం బెస్ట్ ఔట్ పుట్ ఇవ్వాలని డిసైడ్ అయ్యారు. ఎట్టకేలకు సైలెన్స్ని బ్రేక్ ఇస్తూ యష్ తన నెక్ట్స ప్రాజెక్ట్‌కి సంబంధించిన బిగ్ అనౌన్స్‌మెంట్ ఇవ్వటానికి సిద్ధమవుతున్నారు. ఈ విషయం తెలియగానే ఆయన అభిమానుల్లో ఇండస్ట్రీ వర్గాలు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నాయి. యష్ 19 అనే వర్కింగ్ టైటిల్తో ..యష్ తన తదుపరి సినిమాకు సంబంధించిన అధికారిక ప్రకటనకు ముహూర్తాన్ని ఖరారు చేశారు. యష్, నిర్మాణ సంస్థ కెవిఎన్ ప్రొడక్షన్స్‌తో కలిసి సోషల్ మీడియా వేదికగా యష్ 19 టైటిల్‌ను డిసెంబర్ 8, 2023 ఉదయం 9 గంటల 55 నిమిషాలకు ప్రకటించనున్నట్లు తెలిపారు. భారీ యాక్షన్ థ్రిల్లర్తో సెన్సేషన్ క్రియేట్ చేసిన యష్ తదుపరి సినిమాను ఎలా చేయాలనే దానిపై చాలా ఆలోచించి అందరికీ నచ్చేలా అన్ని ఎలిమెంట్స్ ఉన్న కథాంశంతో ముందుకు రావటానికి సిద్ధమయ్యారు.




# చిలకా ప్రొడక్షన్స్ బ్యానర్ లోగోను ఆవిష్కరించిన అల్లు అరవింద్, శరత్ మరార్

వరల్డ్ యానిమేషన్ రంగంలో తనదైన గుర్తింపు సంపాదించుకున్న ప్రముఖ సంస్థ గ్రీన్ గోల్డ్ గ్రూప్ ఇప్పుడు మరో కొత్త అడుగు వేసింది. చిలకా ప్రొడక్షన్స్ బ్యానర్ పేరుతో ఈ సంస్థ చిత్ర నిర్మాణ రంగంలోకి ఎంట్రీ ఇచ్చింది. ఈ బ్యానర్ లోగోను ఏస్ ప్రొడ్యూసర్ అల్లు అరవింద్, శరత్ మరార్ విడుదల చేశారు. యానిమేషన్ రంగంలో రెండు దశాబ్దాలకు పైగా రాణిస్తూ ప్రత్యేకమైన గుర్తింపు సంపాదించుకున్న గ్రీన్ గోల్డ్ గ్రూప్.. కార్టూన్ నెట్ వర్క్, పోగో, డిస్నీ ఎక్స్‌లో బ్యాంగ్ విక్రమ్ బేతాల్, ది కృష్ణ, చోటా భీమ్ వంటి పలు ప్రోగ్రామ్స్తో మెప్పించింది. ఈ సంస్థ 2010 నుంచి వారి వ్యాపార రంగాన్ని మరింతగా విస్తరించారు. అందులో భాగంగా లైసెన్స్, మర్చెండైజింగ్లోకి రంగ ప్రవేశం చేశారు. తర్వాత చోటా భీమ్, ది కర్స్ ఆఫ్ దమ్యాన్లతో టీవీ, థియేట్రికల్ మార్కెట్లోకి కూడా అడుగు పెట్టారు. అమెజాన్ ప్రైమ్, నెట్ ఫ్లిక్స్ వంటి డిజిటల్ మాధ్యమాలకు వెబ్ సిరీస్లను రూపొందించారు. 2021లో గ్రీన్ గోల్డ్ విఎఫ్ఎక్స్ సంస్థను స్థాపించి గాడ్ ఫాదర్, దసరా, బంగార్రాజు, చార్లి వంటి చిత్రాలకు వర్క్ చేసి ప్రశంసలు అందుకున్నారు. దీనికి కొనసాగింపుగా 2022లో గ్రీన్ గోల్డ్ స్టూడియోస్ సంస్థను స్థాపించారు. తాజాగా సినీ రంగంలోకి అడుగు పెట్టారు. అందులో భాగంగా చిలకా ప్రొడక్షన్స్ బ్యానర్ను స్థాపించారు. చిలకా ప్రొడక్షన్స్ బ్యానర్ లోగో లాంచింగ్ సందర్భంగా జరిగిన పాత్రికేయుల సమావేశంలో.. నిర్మాత రాజీవ్ చిలక, ఏస్ ప్రొడ్యూసర్ అల్లు అరవింద్, నిర్మాత శరత్ మరార్, శ్రీనివాస చిలక తదితరులు పాల్గొన్నారు. నిర్మాత రాజీవ్ చిలక మాట్లాడుతూ లయన్ కింగ్ సినిమా చూసి ఇలాంటి సినిమాను ఇండియాలో ఎందుకు తీయకూడదు అనిపించింది. వరల్డ్ డిస్నీ నాకు ఎప్పుడూ ఓ ఇన్స్‌పిరేషన్. నేను యానిమేషన్ రంగంలోకి అడుగు పెట్టినప్పుడు చాలా ఇబ్బందులుండేవి. వాటన్నింటినీ అధిగమిస్తూ సిన్సియర్‌గా కష్టపడుతూ వచ్చాం. లయన్ కింగ్ లాంటి సినిమా చేయాలనే గోల్ తోనే గ్రీన్ గోల్డ్ సంస్థ స్టార్ట్ అయ్యింది. నాకంటే ముందు నాకు తెలిసిన స్నేహితులు చాలా మంది సినీ ఇండస్ట్రీకి వచ్చి సక్సెస్ కాలేక ఇంటికెళ్లిపోయారు. వీటన్నింటినీ గమనిస్తూ వచ్చాను. నాకు ఇరవై ఏళ్లు పట్టింది. ప్రస్తుతానికి రెండు తెలుగు సినిమాలు, హిందీలో ఓ చిన్న పిల్లల చిత్రాన్ని ప్రొడ్యూస్ చేస్తున్నాం. ఇవీ కాకుండా ఇంకా చాలా ప్లాన్స్ ఉన్నాయి. ఇండస్ట్రీలో అరవింద్ గారిలా కావాలని అనుకుంటున్నాను. అందరూ మా బ్యానర్కి సపోర్ట్ చేయాలని కోరుకుంటున్నాను అన్నారు.



# నా కెరీర్‌లో గేమ్ ఛేంజర్ అవుతుంది : సుధీర్ బాబు

హీరో సుధీర్ బాబు పాన్ ఇండియా చిత్రం హరోం హర. సెహరి ఫేమ్ జ్ఞానసాగర్ ద్వారక దర్శకత్వంలో ఎస్ఎస్ సి బ్యానర్పై సుమంత్ జి నాయుడు ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. ఈ చిత్రంలో మాళవిక శర్మ హీరోయిన్ గా నటిస్తోంది. ఇటీవలే ఐదు భాషల్లో విడుదలైన హరోం హర టీజర్ కు ట్రెమండస్ రెస్పాన్స్ వస్తోంది. నేషనల్ వైడ్ గా టీజర్ వైరల్ అవుతూ టాప్ ట్రెండింగ్ లో వుంది. ఈ నేపథ్యంలో చిత్ర యూనిట్ టీజర్ సక్సెస్ సెలబ్రేషన్స్ ప్రెస్ మీట్‌ని గ్రాండ్‌గా నిర్వహించింది. హీరో సుధీర్ బాబు మాట్లాడుతూ.. నా జీవితంలో నేను ఏం సాధించినా అది సూపర్ స్టార్ కృష్ణ గారి గిఫ్ట్. ఆయన ఆశీస్సులు నాకు ఎప్పుడూ వుంటాయని నమ్ముతున్నాను. మా ట్రైలర్ లాంచ్ చేసిన ప్రభాస్, మమ్ముట్టి, టైగర్ ష్రాఫ్,విజయ్ సేతుపతి, కిచ్చా సుదీప్లకు ధన్యవాదాలు. ట్రైలర్ కి మంచి రీచ్, రివ్యూలు వచ్చాయి. ముందుగా నిర్మాత సుమంత్ గారికి థాంక్స్ చెప్పాలి. సాగర్ ఈ కథ చెప్పినప్పుడు చాలా నచ్చింది. కానీ చేయాలా వద్దా అనే ఆలోచనలో వున్నాను. ఎందుకంటే ఈ కథకు న్యాయం చేయాలంటే చాలా బడ్జెట్ అవుతుంది. ఐతే నిర్మాత సుమంత్ గారు.. 'లెక్కలు వేసుకొని చేస్తే కేజీఎఫ్ లాంటి సినిమా వస్తుందా' అని చాలా ధైర్యంగా ముందుకొచ్చారు. పరిశ్రమకు ఇలాంటి నిర్మాతలు కావాలి. మీ అందరి సపోర్ట్ వుండాలి. ఈ సినిమా విజయం తర్వాత మైత్రీ, సితార, వైజయంతి లాంటి బ్యానర్స్ లానే కథని నమ్మి ఎంతైన పెట్టె నిర్మాణ సంస్థగా శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర సినిమాస్ కూడా పరిశ్రమలోకి వచ్చినట్లేనని నమ్ముతున్నాను. ఇందులో చాలా బలమైన పాత్రని పోషించాను. హరోం హర బాక్సాఫీసు వద్ద పెద్ద విజయాన్ని సాధిస్తుంది. నా కెరీర్‌లో గేమ్ చెంజర్ అవుతుందనే నమ్మకం వుంది. అందరికీ థాంక్స్" అన్నారు. దర్శకుడు జ్ఞానసాగర్ ద్వారక మాట్లాడుతూ.. టీజర్ కి చాలా మంచి స్పందన వచ్చింది. అందరూ ఎంతో ప్రేమ చూపిస్తున్నారు. అందరికీ థాంక్స్. ఇది టీం ఎఫర్ట్. ఇది చాలా పెద్ద సినిమా. నా రెండో సినిమాకి ఇంత హై బడ్జెట్ ఇస్తారని ఊహించలేదు. నిర్మాత సుమంత్ కి థాంక్స్. చేతన్ భరద్వాజ్ మ్యూజిక్ ఈ చిత్రానికి ఒక మెయిన్ పిల్లర్. ఆయన మ్యూజిక్ మరో లెవల్ కి తీసుకెళ్ళింది. సుధీర్ బాబు గారు ఎంత హార్డ్ వర్క్ చేస్తారో అందరికీ తెలుసు. ఈ అవకాశం ఇచ్చిన ఆయన థాంక్స్ చెబుతున్నాను. మంచి సినిమా చేశాం. ఖచ్చితంగా మీ అందరికీ నచ్చుతుంది" అన్నారు. నిర్మాత సుమంత్ జి నాయుడు మాట్లాడుతూ.. నిర్మాతగా ఇది నా మొదటి చిత్రం. ఒక మంచి సినిమా చేయాలని వుండేది. ఈ టీజర్ మా ఫ్రెండ్స్‌కి చూపించినవుడు అందరూ బావుందని చెప్పారు. ఇప్పుడు టీజర్ రిలీజ్ అయిన తర్వాత ఆడియన్స్ నుంచి వస్తున్న అద్భుతమైన రెస్పాన్స్ చూస్తుంటే మంచి సినిమా చేశాననే నమ్మకాన్ని ఇచ్చింది. ముందుగా ఆడియన్స్ అందరికీ థాంక్స్. సాగర్ నా ఫ్రెండ్. ఈ సినిమా మొదలుపెట్టిన తర్వాత బ్రదర్స్‌గా మారిపోయాం. చాలా మంచి సినిమా ఇచ్చాడు. సుధీర్‌బాబుగారు ఈ సినిమా కోసం చాలా హార్డ్ వర్క్ చేశారు. మాకు ఎంతో స్ఫూర్తిని ఇచ్చారు. ఆయనకి ధన్యవాదాలు. టీం అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు' తెలిపారు. ఈ వేడుకలో డీవోపీ అరవింద్ తో పాటు మిగతా చిత్ర యూనిట్ సభ్యులు పాల్గొన్నారు.



# నా సామి రంగ

## వరలక్ష్మిగా ఆషికా రంగనాథ్

తన దశాబ్దాల కెరీర్‌లో ఎందరో ప్రతిభావంతులైన దర్శకులను పరిచయం చేసిన కింగ్ నాగార్జున అక్కినేని తన తాజా చిత్రం 'నా సామి రంగ'తో మరో నూతన దర్శకుడు విజయ్ బిన్నీకి అవకాశం ఇచ్చారు. ఈ సినిమాలో ఆషికా రంగనాథ్ కథానాయికగా నటిస్తుండగా, మేకర్స్ ఆమె ఫస్ట్ లుక్‌ని విడుదల చేశారు. పోస్టర్ ద్వారా 'వరలక్ష్మి'గా పరిచయమైన ఆషికా రంగనాథ్ సాంప్రదాయ దుస్తులలో ఆభరణాలతో ఆకర్షణీయంగాఉంది. ఆషికా అద్దం ముందు నిల్చుని, బీడీ తాగుతూ బయటి నుంచి తనను గమనిస్తున్న నాగార్జునను అనుకరిస్తున్నట్లు మేకర్స్ ఒక గ్లింప్స్‌ని కూడా విడుదల చేశారు. ఇందులో దూరం నుండి ఒకరినొకరు మెచ్చుకుంటూ కనిపించడం చాలా డిలైట్ ఫుల్‌గా వుంది. ఆస్కార్ అవార్డ్ విన్నింగ్ కంపోజర్ ఎంఎం కీరవాణి తన స్పెల్‌బైండింగ్ బ్యాక్‌గ్రౌండ్ స్కోర్‌తో మెస్మరైజ్ చేశారు. నాగార్జున మ్యాసీగా కనిపించగా, ఆషికా రంగనాథ్ హాఫ్ శారీలో అచ్చ తెలుగు అమ్మాయి లుక్‌లో ఆకట్టుకున్నారు. కొరియోగ్రాఫర్‌గా ఉన్న విజయ్ బిన్నీ ఆషికను చాలా చక్కని హావభావాలతో ప్రజెంట్ చేశారు. ఈ సినిమా ఫస్ట్ సింగిల్‌ని త్వరలో విడుదల చేస్తామని మేకర్స్ అనౌన్స్ చేశారు. చంద్రబోస్ లిరిక్స్ అందిస్తున్నారు. నాగార్జున, కీరవాణి, చంద్రబోస్ ఈ చార్ట్‌బస్టర్ కాంబినేషన్‌లోని ఆల్బమ్ కోసం ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతున్న ఈ చిత్రాన్ని టాలీవుడ్ ప్రముఖ నిర్మాణ సంస్థ శ్రీనివాసా సిల్వర్ స్క్రీన్ పై నిర్మాత శ్రీనివాస చిట్టూరి మ్యాసివ్ బడ్జెట్‌తో భారీ స్థాయిలో నిర్మిస్తున్నారు. పవన్ కుమార్ ఈ చిత్రాన్ని సమర్పిస్తున్నారు. ఈ సినిమా షూటింగ్ ప్రస్తుతం హైదరాబాద్‌లో జరుగుతోంది. ప్రొడక్షన్ పనులు చివరి దశకు చేరుకున్నాయి.



# హాయ్‌నాన్న

## ఎమోషనల్ విజువల్ ట్రీట్

నేచురల్ స్టార్ నాని హోల్సమ్ ఫీల్ గుడ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'హాయ్ నాన్న'. వైర ఎంటర్‌టైన్మెంట్ మొదటి ప్రొడక్షన్ వెంచర్‌గా రూపొందిన ఈ చిత్రంతో శౌర్యువ్ దర్శకునిగా పరిచయం అవుతున్నారు. ఇందులో మృణాల్ ఠాకూర్ హీరోయిన్‌గా నటిస్తుండగా, శ్రుతి హాసన్ కీలక పాత్ర పోషిస్తున్నారు. బేబీ కియారా ఖన్నా మరో కీలక పాత్రలో కనిపించనుంది. ఈ చిత్రాన్ని మోహన్ చెరుకూరి , డాక్టర్ విజయేందర్ రెడ్డి తీగల నిర్మించారు. ఇప్పటికే విడుదలైన టీజర్, ట్రైలర్, పాటలు ట్రెమండస్ రెస్పాన్స్‌తో సినిమాపై భారీ అంచనాలని పెంచాయి. ప్రేక్షకులు ఎంతగానో ఎదురుచూస్తున్న హాయ్ నాన్న డిసెంబర్ 7న గ్రాండ్ గా విడుదలౌతుంది. ఈ నేపథ్యంలో హీరోయిన్ మృణాల్ ఠాకూర్ చిత్ర విశేషాలని పంచుకున్నారు. సీతారామం తరువాత ప్రేక్షకులు ఇంకా వైవిధ్యమైన పాత్రల్లో చూడాలనుకుంటున్నారు. ఖచ్చితంగా వారందరినీ అలరించాలి. అందుకే నా మనసుకు దగ్గరైన పాత్రలు, సినిమాలు చేయడంపై దృష్టి పెట్టాను. సీతారామం తర్వాత ప్రేక్షకుల్లో ఖచ్చితంగా అంచనాలు వుంటాయి. హాయ్ నాన్న చేయడనికి ప్రధాన కారణం కథ. హాయ్ నాన్న చాలా అద్భుతమైన కథ. తెరపై విరాజ్, యష్ణ ప్రయాణాన్ని చూసిన ప్రేక్షకులు ఖచ్చితంగా వారితో ప్రేమలో పడిపోతారు. సీతారామం, హాయ్ నాన్న.. దేనికవే ప్రత్యేకమైన చిత్రాలు. సీతారామం 60, 70దశకంలో జరిగే కథ. హాయ్ నాన్న నేటితరాన్ని ప్రతిభింబించే కథ. ఇందులో నా పాత్ర కూడా న్యూ ఏజ్ అమ్మాయిగా వుంటుంది. నా పాత్రలో అన్ని ఎమోషన్ వున్నాయి. యష్ణ పాత్రలో చాలా లేయర్స్ వుంటాయి. హాయ్ నాన్న హ్యూమన్ రిలేషన్స్, ఎమోషన్‌ని అద్భుతంగా ప్రజంట్ చేస్తోంది. హాయ్ నాన్న అద్భుతమైన కథ. ఒక్కమాటలో చెప్పాలంటే.. డివైన్. షూటింగ్ చేస్తున్నప్పుడు అదే భావనతో నటించాను. నాని చాలా సపోర్టివ్. నటించేటప్పుడు చాలా విలువైన సలహాలు సూచనలు ఇచ్చారు. ఆయన వండర్‌ఫుల్ కో స్టార్. ఆయనతో నటిస్తుంటే పెర్ఫా ర్మెన్స్ మరింత ఎలివేట్ అవుతుంది. నాని గారితో వర్క్ చేయడం చాలా మంచి అనుభూతి. ఇందులో చాలా అద్భుతమైన పెర్ఫార్మెన్స్ వుంటుంది. మీరంతా తెరపై చూసి ఎంజాయ్ చేయాలని ఎదురుచూస్తున్నాను. హాయ్ నాన్న లో పాట పాడటం కాస్త ఛాలెంజ్ గా అనిపించింది. ఇందులో అమ్మాడి పాటలో పెర్ఫెక్ట్‌గా లిప్ సింక్ చేయాలి. నేను ప్రొఫెషనల్ సింగర్‌ని కాదు. ప్రతి పదాన్ని ట్యూన్ కి తగ్గట్టు లిప్ సింక్ చేయాలి. అది కాస్త సవాల్‌గా అనిపించింది. కియారా చాలా క్రమశిక్షణ గల పాప. చాలా క్యూట్. తనతో వర్క్ చేయడం చాలా మంచి అనుభూతి. సన్నివేశం, అందులో వున్న ఎమోషన్, డైరెక్షన్ చాలా బాగా అర్థం చేసుకుంటుంది. ఇందులో రాక్ స్టార్ తనే. తన పాత్ర చాలా కీలకంగా వుంటుంది. ప్రేక్షకులని హత్తుకుంటుంది. హాయ్ నాన్నలో మ్యూజిక్ చాలా కీలకం. హేషం అద్భుతమైన మ్యూజిక్ ఇచ్చారు. సమయమా, అమ్మాడి, గాజు బొమ్మ, ఓడియమ్మ .. ఇలా పాటలన్నీ సూపర్ హిట్ అయ్యాయి. ప్రేక్షకుల నుంచి అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. ఇందులో పాటలన్నీ దేనికవే ప్రత్యేకం.

# తికమకతాండ ట్రైలర్ లాంచ్ చేసిన విక్రమ్ కె కుమార్



దర్శకుడు విక్రమ్ కె కుమార్ గారి చేతుల మీదగా తికమకతాండ సినిమా ట్రైలర్ లాంచ్ అయ్యింది. తికమక తండా దర్శకుడు వెంకట్ హీరోలు హరికృష్ణ, రామకృష్ణ హీరోయిన్లు యాని, రేఖ నిరోష విక్రమ్ కె కుమార్ గారిని కలిసి ట్రైలర్ చూపించి ట్రైలర్ లాంచ్ చేయించారు. ట్రైలర్ చూసిన విక్రమ్ కె కుమార్ గారు మూవీ టీం ని అభినందించారు. ఈ మూవీ నుంచి ఇప్పటివరకు విడుదలైన సాంగ్స్ మరియు టీజర్ కి మంచి రెస్పాన్స్ వచ్చింది. అతి త్వరలో ఈ మూవీ ప్రీ రిలీజ్ ఈవెంట్ ని గ్రాండ్ గా నిర్వహించడానికి మూవీ టీం సిద్ధమయ్యారు. తికమకతాండ సినిమా ను డిసెంబర్ 15న ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నారు. విక్రమ్ కె కుమార్ గారు మాట్లాడుతూ ట్రైలర్ చాలా ఇంట్రెస్టింగ్‌గా ఉంది. వెంకట్ ఎంచుకున్న కాన్సెప్ట్ చాలా కొత్తగా అనిపించింది. హరికృష్ణ, రామకృష్ణ, యాని మరియు రేఖ నిరోష లకు ఈ సినిమా మంచి సక్సెస్ ఇవ్వాలి. అలాగే వెంకట్ కి సినిమా పెద్ద సక్సెస్ అవ్వాలని కోరుకుంటున్నాను అన్నారు.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044.